

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు f : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 289, పేజీలు : 12 వెల : 8.00


గాజాలో 12వేలు దాటిన మృతులు 9లో

ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!

# ఆలయాల్లో అవినీతికి చెక్



● ప్రత్యేక చర్యలు చేపట్టిన ప్రభుత్వం ● కనకదుర్గమ్మ ఆలయానికి రూ. 225 కోట్లు ● అర్చకులకు కనీస వేతనాలు ● ప్రతి గుడిలో సిసి కెమెరాలు: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలను చేపట్టింది.ఇప్పటికే టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ వ్యవస్థను పకడ్బం దిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. సిస్టమ్ అమలు పూర్తి పర్యవేక్షణను ఏర్పాటు చేసింది.దేవాదాయ శాఖాధికారులతో సిఎం జగన్ తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు.ఈ సందర్భంగా జగన్ అధికారులతో మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదలన్నారు.వీటి విశిష్టతను కాపాడుకోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.

ఆధ్యాతికత చింతనకు, అలౌకిక భావనానంద చింత నకు ఇవినిలయాలన్నారు. వీటిఅభివృద్ధితో పాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాల యాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శ కత ఉండాలన్నారు.ఎక్కడా అవినీతికి అవకతవక లకు అవకాశం ఉండకూడదన్నారు.ఆలయాలకు వచ్చే ఆదాయం, అక్కడ దైవపరమైన అన్ని సేవలు, దేవాయాల సమాచారం,ఆన్‌లైన్ సర్వీసులు, యాత్రికులకు అవసరమైన సేవలు, దేవాల యాల ప్రోఫైల్స్, ఆస్తుల నిర్వహణ, క్యాలెండరు, అర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు,డాష్‌బోర్డు,సిబ్బంది వివరాలు అన్నికుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు. సిఎం జగన్ ఆదేశాలతో దేవాలయాల్లో అన్ని వసతుల కల్పనతో పాటుగా భద్రత కోసం సిసి కెమెరాల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు సిఎం జగన్ సూచనలను అనుసరించి ఏర్పాట్లు చేసారు.ముఖ్యంగా ఆలయాలపై భద్రతా వర్గాలు నిరంతర నిఘా ఉండాలన్నారు.ప్రతి దేవాలయంలోను విద్యుత్తు, మంచినీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఆలయాల పవిత్రను కాపాడే దిశలో చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేసారు.ఫలానా దేవాలయంలో సదుపాయాల కొరత వుందనే విమర్శలు పదే.పదే తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

దేవాలయాలకు సంబంధించి కార్యనిర్వాహణపై ఎటువంటి విమర్శలకు, అభియోగాలకు తావుండ కూడదన్నారు.ఇందులో భాగంగానే ఏ ఆలయంపై అభియోగాలు వచ్చిన ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.నిష్పాక్షికంగా విచారణను నిర్వహిస్తోందన్నారు. ఈ విషయంలో ఉపేక్షకు తావులేదన్నారు.ఆలయాల పవిత్రతకు ఇబ్బంది కలిగించినప్పటికి సహించేది లేదన్నారు.రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన, ప్రాచీనమైన ఆలయాలకు పూర్వ ≫2



# నువ్వా..నేనా!

## నేడే వరల్డ్ కప్ మహా సంగ్రామం

ఉత్కంఠ భరితంగా మ్యాచ్

భారత్, ఆస్ట్రేలియా మధ్య హోరాహోరీ

ఆసిస్‌ను చావు దెబ్బ కొట్టేందుకు రోహిత్ సేన సిద్ధం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఎప్పుడా ఎప్పుడా అని క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్న వరల్డ్ కప్ మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రతిష్టాత్మకంగా హోరా హోరీగా పోరు జరుగనుండడంతో ఈ పోరులో విశ్వకప్ విజేత ఎవరనేది తీవ్ర ఉత్కంఠగా మారింది. ఈ తుది పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు రెండు జట్లు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాయి. దీంతో యావత్ భారత్‌తో పాటు, ప్రపంచ దేశాల కళ్లన్నీ అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతున్న 2023 వరల్డ్‌కప్ టైటిల్ పోరు మీదే ఉన్నాయి. భారత్ విజయం కోసం 130 కోట్ల మంది ప్రజలు, పలు ప్రపంచ దేశాలు టెన్షగా ఎదురు చూస్తున్నాయి. వరల్డ్ కప్ ట్రోఫీని దక్కించుకునేందుకు ఇరు జట్లు ఢీ అంటే ఢీ అనేలా తలపడను న్నాయి. ఏమాత్రం ఏమరు పాటు లేకుండా ముచ్చటగా మూడోసారి ప్రపంచ కప్‌ను గెలిచేందుకు రోహిత్ సేన వ్యూహాలకు పదును పెడుతోంది. రోహిత్ జట్టు వరల్డ్ కప్‌ను సాధించాలని యావత్ భారత్ మొత్తం ఆకాంక్షిస్తూ ఆ క్షణాల కోసం నిరీక్షిస్తోంది. ఇప్పటికే 1983, 2011 ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ట్రోఫీని కైవసం చేసుకున్న భారత్ ఇప్పుడు మూడోసారి విశ్వకప్ విజేతగా నిలపాలని కెప్టెన్ రోహిత్ శర్మ నేతృత్వంలోని జట్టు పట్టుదలతో ఉంది. ఇందుకు తన చిరకాల శత్రువు ఆస్ట్రేలియాపై కసి తీర్చుకుని విశ్వకప్ విజేతగా నిలవాలనే పట్టుదలతో ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. గతంలో వివిధ సందర్భాలో ఆసిస్ చేతిలో ఓటమిని చవి చూసిన భారత్ జట్టు ఈ సారి దాన్ని దెబ్బకు దెబ్బ తీయాలని కంకణం కట్టుకుంది.





శనివారం విశాఖలోని ఎఎస్ రాజా గ్రౌండ్స్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి సిదిరి అప్పలరాజు, విశ్వరూప్ తదితరులు. అసంఖ్యాకంగా తరలివచ్చిన జనం

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

జగన్ హయాంకు, చంద్రబాబు హయాంకు తేడా చూడండి: మంత్రి విశ్వరూప్

జగన్ హయాంలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు: మంత్రి అప్పలరాజు

తూర్పులో విజయవంతంగా సామాజిక, సాధికార బస్సుయాత్ర, సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

**విశాఖజిల్లా (ఆరిలోవ) నవంబరు 18, ప్రభాతవార్త :** ఎటు చూసినా జనమే.. అందరి ముఖాల్లో ఆనందమే, ఆటోలు, టాటా మ్యాజిక్ వ్యాన్‌లు, ట్రాక్టర్లు, కార్లు, బైకులు ఇలా అందుబాటులో ఉన్న వాహనాలపై కొందరు ... నడకదారిలో మరికొందరు.. ఆరిలోవ చివరి బస్టాండ్ నుంచి మొదలుకొని వేల సంఖ్యలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక వర్గానికి చెందిన ప్రజలు వైఎస్సార్ అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో బహిరంగ సభకు చేరుకున్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక సాధికరయాత్ర భారీ ర్యాలీ నడుమ విజయవంతంగా జరిగింది. ఆరిలోవ లాస్ట్ బస్టాప్ నుంచి ఎంపిపి ఏఎస్ రాజా గ్రౌండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తోటగరువు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనులను రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మంత్రి గుడివాడ అమర్నాథ్, వరదు కళ్యాణి, ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ గొలగాని హరివెంకట కుమారి పరిశీలించారు. అనంతరం పెదగదిలి జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడనుండిప్రారంభమైన బస్సు యాత్ర హనుమంతవాక జాతీయ రహదారి ≫2

# 'సెర్ప్' కార్యక్రమాలకు 3 స్కోచ్ అవార్డులు

## వైఎస్ఆర్ పెన్షన్ కానుకకు ప్లాటినం అవార్డు

**విజయవాడ(గన్నవరం), నవంబరు 18, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధిశాఖ, గ్రామీణపేదరికి నిర్మూలనా సంస్థ(సెర్ప్) చేస్తున్న కార్యక్రమాలకు మూడు స్కోచ్ అవార్డులు దక్కాయి. డిల్లీలో స్కోచ్‌గ్రూప్ నిర్వహించిన జాతీయస్థాయి సమావేశంలో దేశంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన ప్రాజెక్టులకు అవార్డులు అందచేసారు. మన రాష్ట్రం నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుక ప్లాటినం అవార్డు దక్కింది. వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్‌లకు బంగారు పతకం, సెర్ప్ సంస్థాగత నిర్మాణం- సామర్ధ్యాల పెంపు కార్యక్రమానికి వెండి పతకం లభించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగినకార్యక్రమంలో సెర్ప్ సిఇఒ యండి.ఇంతియాజ్ ఈఅవార్డులను అందుకున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వ ≫2



స్కోచ్ అవార్డు అందుకుంటున్న సెర్ప్ సిఇఒ ఇంతియాజ్

# 'ఫైబర్' నిందితుల ఆస్తుల జప్తుపై తీర్పు రేపటికి వాయిదా

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబునాయుడు కీలక నిందితునిగా ఉన్న ఫైబర్‌నెట్ కేసులో నిందితుల ఆస్తులను జప్తు చేయాలని సిఐడి అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఎసిబి కోర్టు తన తీర్పును ఈ నెల20వ తేదికి వాయిదా వేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ-7 తుమ్మలప్రమీల, ఏ-9గా తుమ్మల గోపిచంద్, ఏ-11 టెరాస్టాప్ కంపెనీ, ఏ-23 నెట్‌టాప్ కంపెనీఎండి కనుమూరి కోటేశ్వర రావులకు చెందిన ఆస్తులను జప్తు చేయాలని కొద్ది రోజుల కితం సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్రంలో గుంటూరు,విశాఖపట్టణం, తెలంగాణలో హైదారాబాద్‌లో ఉన్న రూ.114 కకోట్ల ఆస్తులను జప్తు చేయాలని కోరింది.సీఐడీ తరపున్యాయవాది చైతన్య ఎసిబి కోర్టులో వాదనలు వినిపించారు. ఏయే ఆస్తులను జప్తు చేయదలిచింది తెలిపారు. నిధుల దుర్వినియోగం 2014లో జరిగితే అంతకు ముందు ఉన్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ఈ సందర్భంగా సిఐడి న్యాయవాదిని ప్రశ్నించారు. దుర్వినియోగమైన నిధుల మొత్తానికి సంబంధించిన ఆస్తులను జప్తు చేసే అధికారం కోర్టు ఉందని చైతన్య బదులిచ్చారు. సిఐడి వాదనలు ముగియడంతో ఈ కేసులో తీర్పును ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి హిమబిందు తెలిపారు.

ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల 2లో



శనివారం గుంటూరు జిల్లాలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# గుంతల ఏపికి దారేది?

## టిడిపి-జనసేన ఉమ్మడి ఆందోళన

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితిపై నిరసనలు

**అమరావతి, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రోడ్ల దుస్థితికి నిరసనగా టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రెండు రోజులపాటు 'గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది' కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కాగా మొదటి రోజులో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా ఆందోళనలు చేశారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారోకళ్లకు కట్టినట్టు వైఎస్సార్సీ ప్రభుత్వానికి చూపెట్టారు.. పలు చోట్ల ధర్నాలు, పాదయాత్రలు, ర్యాలీలు నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారై గుంతలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నారని, అయినా పాలకులు ఇవేమీ పట్టించకుకోకుండా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నాయకులు ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల వారు ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటేనే భయపడుతున్నారని పేర్కొన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను సమస్యల ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డి మార్చారని ఆందోళన చేట్టారు.

**రాష్ట్ర వ్యాప్తంగా సాగిన నిరసన కార్యక్రమాలు:** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులో మాజీ మంత్రి దేవినేని ఉమ, రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో టిడిపి- జనసేన నాయకులు రహదారిపై పాదయాత్ర చేసి నిరసన తెలిపారు. నందిగామ నియోజకవరనగం కంచికచర్లలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి ఆధ్వర్యంలో రహదారిపై గుంతలను పరిశీలించి జిఎస్పి డస్ట్‌తో పూడ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. విజయవాడ 'తూర్పు'లో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జనసేన నేత అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో టిడిపి-జనసేన నేతలు, కార్యకర్తలో ఆందోళనలోపాల్గొన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా అత్తిలి మండలం కేసముద్ర పుగట్టులో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, రామచంద్రరావు ఆధ్వర్యంలోమూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి రహదారి గుంతల ధర్నా చేపట్టార. అనపర్తిలో నల్లిమల్లి, మర్రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి-జనసేన సంయుక్తంగా సైకిల్ ర్యాలీనిర్వహించారు. అచ్చంపేటలో ≫2

# బడుగుల జీవితాలకు వెలుగు



శనివారం పత్తికొండ సావజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

అణగారిన వర్గాలకు అన్నీ తానైన సిఎం జగన్: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

సామాజిక, మహిళా సాధికారతలకే పెద్దపీట : మంత్రి ఉషాశ్రీ చరణ్

బిసిలను బ్యాక్‌బోన్‌గా మార్చిన సిఎం జగన్ : మంత్రి గుమ్మనూరు జయరాం

కులవివక్షను రూపు మాపిన ఘనత జగనన్నదే : ఎంపి సంజీవ్‌కుమార్

**పత్తికొండ,నవంబరు 18,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో సామాజిక సాధికారయాత్ర విజయవంతమైంది. వేలాదిగా జనం తరలి వచ్చారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగింది. పత్తికొండ బహిరంగసభలో డిప్యూటీ సిఎం అంజాద్ భాషా,మంత్రులు గుమ్మనూరు జయరాం,ఉషశ్రీ చరణ్,ఆది మూలపు సురేష్,ఎంపి సంజీవ్‌కుమార్,మాజీ ఎంపి బుట్టారేణుక,ఎమ్మెల్సీలు మధుసూదన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం అంజాద్ భాషా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటిపోయాయి. సామాజికన్యాయం మాత్రం నినాదంగానే మిగిలిపోయింది. మనరాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రికాగానే పరిస్థితి మారిపోయింది. సామాజిక సాధికారత అన్నది ఒక విధానం అయింది. తన మంత్రి వర్గంలో 17మందిని అంటే 70శాతం మందికి పైగా ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాలకు చోటిచ్చిన జగనన్న. ఐదుమందికి డిప్యూటీ సిఎం పదవుల్లో.. నాలుగింటిని బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీలకు కేటాయించారు. అణగారిన వర్గాలను చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న జగనన్న,నేనున్నానంటూ అండగా నిలుస్తున్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు ఏనాడు బిసిలు ఎస్‌సి, ఎస్‌టిలు గుర్తుకు రాలేదు. అలాంటిది ఇప్పుడు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే నమ్మేదెవరు..?హామీలిచ్చి ఎగ్గొట్టే నైజం చంద్రబాబుదన్నారు.

మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సామాజిక సాధికారతకు ఎంతోప్రాధాన్యత ఇస్తున్నారు.బిసిల కులగణనకు అంగీకరించిన జగనన్న.. బిసిలందరికి న్యాయం చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు హయాంలో మన ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ వర్గాల వారిని చులకన గాచూశారు. నేడు జగనన్న పాలన మంచికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.

మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. జగనన్న పాలనలో అవినీతి రహిత సమాజాన్ని చూస్తున్నాం. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో మన తలరాతలు మారాయి. చట్టసభల్లో ఎప్పుడూ అడుగుపెట్టని కొన్ని కులాలను పార్లమెంటు వరకు తీసుకెళ్లిన ఘనత జగనన్నది. అంబేద్కర్,పూలే ఆదర్శాలతో మన చేతులు పట్టుకుని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న మనసున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు పేద,బడుగు,బలమీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతు ≫2

ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్ -'ఆట'లో



శనివారం సింగపూర్‌లోని శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# ఆలయాల్లో అవినీతికి చెక్

≫ వైభవం తీసుకుని వస్తామన్నారు.దేవాలయాల అభివృద్ధితో పాటు సిబ్బంది సమస్యలపైన దృష్టి పెట్టామన్నారు.అర్చకుల ఇబ్బందులను గుర్తించి కనీస వేతన మొత్తాలను పెంచామన్నారు. ఇందుకు సంబంధించి కార్యచరణను అమలు చేస్తున్నామన్నారు. దేవాదాయ,ధర్మాదాయ పనుల టెండర్లల్లో .పారదర్శకతకు పెద్దపీటవేసే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు.రాష్ట్రంలోని పలు దేవాలయా అభివృద్ధికి రూ.వందల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.225 కోట్లుతో విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని, రూ.150కోట్లు శ్రీశైలం భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వారి ఆలయం అభివృద్ధి చేస్తున్నా మన్నారు,శ్రీకాళహస్తి,కాణిపాకం,అన్నవరం దేవాలయాలను అభివృద్ది చేస్తున్నామన్నానరు. రాష్టంలో 3వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్టంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించా మన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రా ష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్ధం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. రాష్టంలో జీర్ణోద్దరణ స్దితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# ఆరోగ్యశ్రీ బిల్లులు రూ..300కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** పెండింగులో ఉన్న ఆరోగ్యశ్రీ బిల్లుల మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసింది.రూ.300కోట్లుకుపైగా నిధులను విడుదల చేసింది. ఎపి ప్రభుత్వం ప్రతి త్రైమాసికం లోపుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు బిల్లులు విడుదల చేస్తూ వస్తోంది.పిన్‌టుపిన్ వేసే ఆరోగ్యశ్రీ నెట్ వర్కు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదనే ప్రభుత్వం నిర్ణయం.క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు అపరిమిత సేవలను అందిస్తోంది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ పరిధిలోకి సిఎం జగన్ 3600వరకు ప్రొసిజర్లు అమలులోకి తీసుకుని వచ్చారు.వీటిని తగిన రీతిలో ప్యాకేజీతో కూడిన బిల్లులు చెల్లించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్కుల ఆస్పత్రుల అసోషియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.ఈ క్రమంలో ఆరోగ్యశ్రీ బిల్లులు రూ.1100కోట్లు చెల్లించాల్సివుందని,ఈ నెల 27వ తేదిలోపు వాటిని చెల్లించకపోతే,ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని అసోషియేషన్ హెచ్చరించినట్లు కథనాలు అందుబాటులోకి వచ్చాయి.ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా ఖండించింది.బిల్లుల చెల్లింపులు,అంత భారీ మొత్తాల్లో బకాయిలు లేవనే విషయం తెలిపింది.తమకు బిల్లుల చెల్లింపు అంశానికి ప్రభుత్వానికి ఎటువంటి హెచ్చరిక చేయలేదని కొన్ని నెట్‌వర్కు ఆస్పత్రులు నేరుగా ప్రకటించాయి.డెడ్‌లైన్లు ఇచ్చామనడం నిజం కాదని స్పష్టం చేసాయి.

# నాలుగున్నరేళ్లలో మెరుగైన పాలన

≫ మీదుగా ఎంవిపి కాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు విచ్చేశారు. అనంతరం పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలే చిత్రపటానికి నివాళులర్పించి అంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మంత్రులు సిదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాధ్, విశ్వరూప్, మూడు జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ప్రభుత్వవిప్ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, విఫ్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ తదితర ముఖ్యులు ఈ సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ 14 యేళ్ల ఎంగా పని చేసిన చంద్రబాబు పాలనకు ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి పాలనలో నాలుగున్నర యేళ్ల పాలనకు తేడా చూడండన్నారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ సిఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రైతు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసం చేశారన్నారు. రైతు రుణ మాఫీకి చంద్రబాబు తూట్లు పొడిచారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ జగన్ చేశారన్నారు.

మంత్రి సిదీరి అప్పలరాజు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బడుగు బలహీనవర్గాల వారు సంక్షేమ అభివృద్ధికి దూరంగా ఉన్నారని, బిసి, ఎస్సీ ఎస్టీలు మైనార్టీలను కూరలో కరివేపాకులా చూసేవారన్నారు. మత్స్యకారులకు చంద్రబాబు బెదిరించారన్నారు. 150 కోట్లతో హార్బర్‌ను ఆదునికరిస్తున్నారని, జగన్ పాలనలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారని తెలిపారు. మత్స్యకారులకు రాజ్యసభకు పంపిన ఘనత జగన్‌దేనని, అణగారిన వర్గాల ఆత్మ గౌరవంను జగన్ కాపాడారని తెలిపారు. జగన్ పాలనలో కులాలు, మతాలు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, విశాఖ పరిపాలన రాజధానిగా జగన్ చేస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని విశాఖను రాజధాని చేశారన్నారు. ఈ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చంద్రబాబు పాలన చేసిన పాలనకు, సిఎం జగన్ నాలుగున్నరేళ్ల పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లు పాటు చంద్రబాబు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చేశారన్నారు. జగన్ మరోసారి సీఎం కాకపోతే బీసీలు, ఎస్సీ, ఎస్టీలు , మైనార్టీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రాలో 14 లక్షల పెన్షన్లను స్వర్గీయ వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, జగన్ సిఎం అయ్యాక వారందరికీ ఫించన్ మొత్తాన్ని 2750కి పెంచి, త్వరలో 3వేల రూపాయలు అందించనున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో సంక్షేమానికి దిశ, దశను నిర్దేశం చేశారన్నారు. ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసిన నిజాయితీ గత నేత జగన్ అని ఆయన కొనియాడారు.

**టిడిపిది బ్రాందీ పరిపాలన, మాది గాంధీ పరిపాలన : కరణం ధర్మశ్రీ**

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలోమళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలస పోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్‌ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు, సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# 3 స్కోచ్ అవార్డులు

≫ర్యంలో 2000 సంవత్సరంలో మన రాష్ట్రంలో మహిళలు వారి కాళ్ళపై వాళ్ళు నిలబడి స్వయం సంవృద్ధి సాధించాలనే లక్ష్యంతో మహిళాసంఘాలు ఏర్పాటు చేసారు. అప్పటి నుండి మహిళా సంఘాలు బలోపేతం అవుతూ సామాజికంగా, ఆర్ధికంగా అభివృద్ది సాధించారు. 23 సంవత్సరాలుగా విజయపధంలో పయనిస్తూ ఎన్నో విజయాలను నమోదు చేసారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 8.49లక్షల స్వయం సహాయక సంఘాల్లో 90లక్షల మంది సభ్యులు ఉండగా, గ్రామస్థాయిలో 27,420 గ్రామసమాఖ్యలు ఏర్పాటు చేయగా, 660 మండలసమాఖ్యలు, 26జిల్లా సమాఖ్యలు ఏర్పాటు అయ్యాయి. ఈమొత్తం నెట్‌వర్క్ దేశంలోనే అతిపెద్దనెట్‌వర్క్‌గా గుర్తింపు పొందటమే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి అదర్శంగా నిలిచింది. అవార్డులు రావటం పట్ల మహిళలు అనందం వ్యక్తం చేస్తున్నారు.

# గుంతల ఎపికి దారేది?

≫ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి-జనసేన నాయకులు కలిసి రోడ్ల దుస్థితికి నిరసనగా ఆందోళన చేపట్టారు.. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ రోడ్ల దుస్థితిపై పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రులో ఏలూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి మందలపర్రు కాలువ వరకు గుంతలు పడ్డ రోడ్ల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. రామచంద్రాపురం నియోజకవర్గంలో స్థానిక టిడిపి ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్ల వంతెన నుంచి ద్రాక్షారామ వెళ్లే రోడ్డు వరకు మరియు, తాళ్లపాలెం నుంచి దాక్షారామ వరకు పాదయాత్రచేశారు. రాజాంనియోజకవర్గం మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో రాజాం టిడిపి కార్యాలయం నుంచి డోలపేట జంక్షన్ వరకు టిడిపి-జనసేననాయకులు,కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీచేపట్టారు.. నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట ఆంథోనీ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల వెళ్లే రహదారిపై ఉన్నగుంతలను కంకర వేసి పూడ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జి మాదినేని ఉమామహశ్వర నాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మ సముద్రం మండలం ముప్పలకుంట గ్రామంలో టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దర్యాలీ చేశారు.



పత్తికొండ బహిరంగసభకు హాజరైన అశేష జనసందోహం

## వారం - వర్జ్యం

తేది : 19-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.7.23, సప్తమి తె.5.21,
శ్రవణం రా.10.48,
వ.రా.2.34-4.05,
దు.సా.4.01-4.46, విశాఖ కార్తె
శుభసమయం ఉ.6.00-6.40
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక వర్గాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** ఒకటికి రెండుసార్లు ఆలోచించి జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం :** ఆర్థిక పరమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** గృహంలేక వాహనం మరమ్మత్తులను జరుపుతారు. నడవడిక వలన లబ్దిని పొందుతారు.

**సింహం :** కుటుంబంలోని పెద్దల, వృద్ధుల విషయమై అధికశ్రద్ధను కనబరుస్తారు.

**కన్య :** అప్రయత్నంగా ఓకార్యంలో సఫలత లభిస్తుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు.

**తుల :** స్వల్పమైన విషయాలకు కూడా ఎక్కుగా ఆందోళనపడతారు. విహారయాత్రలు చేస్తారు.

**వృశ్చికం :** గృహోపకర వస్తువులను కొనుగోలు చేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు.

**ధనుస్సు :** బంధుమిత్రుల సమాగమనం సంతోషం కలిగిస్తుంది. దైవ దర్శనం చేసుకుంటారు.

**మకరం :** విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి.

**కుంభం :** మధ్యవర్తి వ్యవహారాలు, రాయబారాలు, చర్చాగోష్టులను సాగిస్తారు.రాజకీయాలు ఆకర్షిస్తాయి.

**మీనం :** ఋణాల మీద వడ్డీని తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 135153
2nd Prize Rs.7000/- 77966
3rd Prize Rs.3500/-
05240 12414 19981 21923 54937
59199 61856 65491 67893 97034
4th Prize Rs.200/-
0268 0881 1137 1744 2708 3670 4290
5330 7067 8541
5th Prize Rs.100/-
0267 1667 2140 3603 4591 5916 6540
6694 8177 8397
6th Prize Rs.50/-
0002 1132 2141 4054 5724 7642 9220
0039 1139 2295 4089 5893 7842 9284
0057 1223 2439 4127 5969 7907 9298
0134 1226 2701 4131 6149 8006 9311
0221 1260 2935 4389 6322 8164 9317
0240 1367 3041 4482 6444 8274 9491
0354 1401 3047 4826 6604 8366 9533
0388 1515 3146 4952 6842 8384 9687
0583 1516 3158 5186 6934 8568 9766
0679 1534 3165 5304 7153 8573 9841
0817 1651 3205 5452 7187 8758
0820 1719 3360 5514 7415 8909
0822 1762 3430 5573 7461 9009
0907 2072 3639 5582 7507 9152
0934 2138 3786 5593 7590 9180

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 573879
2nd Prize Rs.7000/- 74707
3rd Prize Rs.3500/-
19909 31439 32439 35104 53574
56196 58814 74892 97436 97950
4th Prize Rs.200/-
1865 1923 2235 2790 3382 6123 6160
6297 8617 9031
5th Prize Rs.100/-
0135 1215 1408 3578 4560 4585 5929
6717 7142 8154
6th Prize Rs.50/-
0286 1293 2915 4281 5551 7266 8426
0324 1714 3131 4450 5641 7415 8462
0379 1820 3414 4547 5838 7440 8626
0591 2029 3435 4676 5848 7464 8779
0684 2078 3453 4717 5874 7490 8885
0700 2087 3471 4950 5947 7524 9034
0704 2165 3599 4975 6130 7542 9094
0803 2263 3759 5012 6370 7609 9622
0866 2392 3792 5055 6375 7839 9693
0905 2431 3812 5057 6583 7934 9928
0970 2507 4105 5122 6719 7977
1023 2539 4159 5139 6751 7999
1099 2618 4210 5270 6776 8010
1115 2735 4234 5486 7171 8169
1213 2909 4259 5527 7192 8218

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 186316
2nd Prize Rs.7000/- 50580
3rd Prize Rs.3500/-
01291 05984 07530 08061 11611
36597 58096 65855 74316 77849
4th Prize Rs.200/-
0101 1625 3646 3731 3910 5170 5996
7300 7939 8641
5th Prize Rs.100/-
0835 1041 2471 2540 2732 3156 5078
6776 9683 9941
6th Prize Rs.50/-
0179 1439 2706 4335 5669 7652 9133
0328 1481 2868 4572 5709 7710 9157
0336 1490 3067 4605 6428 7722 9164
0384 1508 3110 4697 6750 7860 9232
0444 1610 3195 4751 6786 7935 9370
0450 1652 3312 4764 6791 8216 9754
0529 1756 3457 4772 6908 8350 9805
0570 2237 3630 4848 6918 8567 9920
0622 2393 3695 4997 6919 8595 9974
0959 2423 3760 5105 7164 8605 9998
1063 2438 3829 5128 7209 8663
1204 2505 3840 5139 7252 8823
1216 2547 3889 5457 7461 8848
1235 2666 4108 5584 7642 8917
1349 2684 4111 5648 7647 9124

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 176238
2nd Prize Rs.7000/- 32612
3rd Prize Rs.3500/-
00089 04798 04852 40896 61162
66368 67120 76222 81655 82145
4th Prize Rs.200/-
0260 0320 1431 1723 1933 2086 2839
3726 7034 7743
5th Prize Rs.100/-
1200 1564 2832 3566 3900 4672 4961
5841 7833 9656
6th Prize Rs.50/-
0010 0718 1596 3347 5036 6824 8751
0094 0799 1600 3475 5101 7033 8910
0126 1015 1643 3503 5120 7069 9133
0143 1020 1751 3824 5157 7077 9214
0227 1044 1861 3968 5167 7145 9215
0243 1067 1888 4071 5273 7422 9271
0244 1155 1958 4211 5673 7622 9392
0250 1179 1971 4303 5682 7649 9613
0292 1300 2375 4315 5923 7817 9837
0301 1359 2662 4328 5985 8388 9904
0336 1377 2697 4416 6196 8389
0468 1387 2698 4501 6235 8405
0522 1443 2705 4855 6611 8439
0573 1529 2745 4858 6627 8533
0654 1546 3018 4863 6721 8564

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 599595
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
08211 12540 25022 44083 53021
55288 62574 67315 74039 99573
4th Prize Rs.200/-
1438 2790 3544 4870 5203 5631 6880
7670 7746 9769
5th Prize Rs.100/-
1601 2467 2995 3139 4119 4702 7677
7714 8256 8479
6th Prize Rs.50/-
0029 1373 2991 5219 6028 7526 8282
0043 1684 3104 5333 6205 7544 8351
0093 1841 3257 5354 6300 7581 8637
0117 1985 3383 5380 6363 7582 8654
0254 2085 3432 5388 6451 7652 8745
0295 2087 4011 5592 6466 7733 9292
0298 2473 4249 5706 6556 7750 9360
0380 2474 4356 5729 6602 7784 9575
0393 2511 4524 5801 6716 7827 9578
0509 2694 4569 5804 6980 7871 9989
0559 2752 4692 5821 7027 8000
0585 2773 4718 5869 7095 8164
1166 2804 4880 5878 7132 8180
1211 2811 4967 5931 7472 8199
1299 2820 5062 5988 7480 8242

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 214456
2nd Prize Rs.7000/- 91254
3rd Prize Rs.3500/-
04269 11625 21568 22803 25129
30212 31637 33414 44776 69199
4th Prize Rs.200/-
1096 1595 3888 4444 6362 6903 7151
8744 8954 9608
5th Prize Rs.100/-
0095 0707 0860 1072 1892 3265 4064
4574 4920 9411
6th Prize Rs.50/-
0053 1487 3165 4988 6388 7815 9617
0055 1547 3256 5163 6513 8077 9673
0088 1555 3280 5173 6614 8093 9711
0117 1661 3307 5340 6617 8171 9761
0313 1662 3527 5352 6653 8434 9799
0417 2078 3557 5368 6811 8446 9852
0559 2097 3604 5421 6825 8470 9862
0582 2186 3653 5443 6970 8641 9886
0728 2205 4131 5634 6992 8736 9926
0729 2512 4192 5706 7155 8926 9963
0778 2620 4393 5735 7191 9041
0799 2672 4419 6018 7248 9256
1203 2723 4745 6021 7503 9407
1222 2905 4932 6174 7627 9559
1307 3118 4951 6329 7637 9585

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 255811
2nd Prize Rs.7000/- 64098
3rd Prize Rs.3500/-
02522 19320 28022 34732 46188
73842 83105 90966 93574 98940
4th Prize Rs.200/-
1377 2104 2223 3994 4952 6571 7257
7903 9313 9845
5th Prize Rs.100/-
0266 1348 3664 4435 4577 6744 7143
8332 9087 9204
6th Prize Rs.50/-
0236 1807 2453 4365 5223 7016 8888
0445 1843 2498 4387 5246 7196 8906
0527 1913 2583 4507 5291 7392 9110
0615 1976 2618 4570 5488 7870 9285
0618 2008 2771 4635 5508 7889 9396
0944 2059 3068 4670 5644 7953 9472
1059 2110 3160 4694 5694 7973 9486
1110 2176 3221 4848 5744 8089 9532
1139 2301 3423 4871 5851 8238 9598
1238 2303 3468 4877 5905 8280 9720
1242 2305 3514 4948 5922 8330
1260 2341 3543 5095 6279 8353
1308 2359 3582 5123 6288 8422
1441 2363 3829 5139 6517 8781
1683 2400 4309 5194 6997 8879

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 514678
2nd Prize Rs.7000/- 69972
3rd Prize Rs.3500/-
13629 25216 25958 26680 34194
37760 60912 67668 84416 84517
4th Prize Rs.200/-
1398 2031 3575 6066 6449 8022 8614
9039 9624 9910
5th Prize Rs.100/-
1029 2215 3106 3615 3795 5831 6269
7683 9503 9847
6th Prize Rs.50/-
0016 1190 2715 4563 5925 6895 8183
0060 1206 2812 4613 5977 6994 8294
0114 1415 2858 4908 5993 7023 8715
0122 1420 2898 4929 6021 7052 8916
0189 1516 3353 4930 6203 7097 9356
0507 1623 3393 5002 6327 7146 9375
0571 1665 3434 5021 6330 7274 9399
0606 1765 3583 5083 6377 7279 9426
0744 1772 3609 5092 6466 7312 9656
0812 1919 3749 5149 6479 7556 9984
0830 2122 3993 5492 6589 7762
0896 2160 4038 5571 6638 7896
0961 2316 4088 5667 6648 8034
1113 2411 4162 5705 6671 8116
1178 2413 4410 5812 6718 8148

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 158427
2nd Prize Rs.7000/- 36498
3rd Prize Rs.3500/-
11558 33354 36199 55737 63398
66875 77254 79124 84339 94264
4th Prize Rs.200/-
0397 1153 2133 3724 4205 5213 5867
7323 7927 8405
5th Prize Rs.100/-
2102 3059 3308 3338 4720 5359 6852
6970 9320 9918
6th Prize Rs.50/-
0140 1046 2659 4073 5686 7481 9110
0143 1069 2775 4442 5758 7654 9138
0180 1243 2823 4455 5776 7670 9154
0210 1388 2848 4474 6302 7672 9209
0513 1434 2985 4525 6383 7709 9306
0589 1629 3058 4666 6483 7781 9325
0598 1698 3224 4762 6502 7858 9608
0693 1776 3312 4900 6708 7868 9653
0814 1786 3352 5100 6915 7911 9856
0845 1868 3404 5195 7048 8122 9947
0851 2001 3504 5255 7064 8321
0939 2032 3534 5350 7076 8334
0953 2213 3557 5459 7226 8632
1013 2382 3613 5578 7384 8717
1042 2385 3645 5645 7414 8894

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 335892
2nd Prize Rs.7000/- 43167
3rd Prize Rs.3500/-
01220 05127 06640 09329 23257
39921 62445 65608 68562 73396
4th Prize Rs.200/-
0588 0909 1939 2618 4206 5737 7071
7639 8903 9358
5th Prize Rs.100/-
0558 1445 1738 2326 2775 3268 6643
6834 8773 9566
6th Prize Rs.50/-
0148 0954 2765 3436 4926 7408 9029
0191 0982 2835 3611 4943 7457 9048
0254 1025 2849 3710 5122 7681 9174
0259 1056 2872 3748 5271 7870 9188
0342 1114 2940 3789 5695 8025 9300
0393 1217 3032 3958 5725 8036 9454
0446 1269 3042 4269 5800 8157 9489
0447 1389 3057 4392 6167 8421 9584
0459 1550 3105 4469 6257 8422 9725
0503 2274 3143 4481 6274 8486 9747
0531 2344 3185 4491 6445 8603
0700 2524 3198 4600 6454 8751
0768 2575 3239 4809 6526 8789
0878 2652 3292 4858 7288 8872
0902 2729 3358 4916 7405 8920

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 672430
2nd Prize Rs.7000/- 94620
3rd Prize Rs.3500/-
11567 14769 23378 34738 38758
66478 69425 74939 96502 97974
4th Prize Rs.200/-
0325 3140 3653 4247 4810 5117 5238
7794 8881 9594
5th Prize Rs.100/-
1231 2664 3264 4629 5641 7660 8582
8925 9040 9457
6th Prize Rs.50/-
0016 1131 2914 4795 5566 7455 8661
0020 1182 2923 4874 5570 7461 8777
0171 1281 3013 4901 5676 7663 8924
0301 1312 3265 4902 5734 7685 8997
0474 1315 3528 4993 5826 7743 9277
0494 1342 3667 4997 5844 7835 9294
0496 1614 3876 5002 5905 7889 9371
0533 1775 3944 5010 6015 7911 9501
0575 1958 4126 5072 6056 7944 9532
0681 2012 4209 5199 6246 7950 9993
0882 2165 4252 5241 6329 7954
0892 2189 4421 5300 6639 8086
0982 2196 4489 5350 6889 8597
0984 2460 4514 5478 6912 8619
1099 2568 4765 5483 7086 8635

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 469574
2nd Prize Rs.7000/- 71245
3rd Prize Rs.3500/-
13542 24894 31789 33245 42734
54839 56803 69710 84661 94638
4th Prize Rs.200/-
1124 1527 1664 4160 6465 6734 7698
8058 8141 9396
5th Prize Rs.100/-
0048 0796 1388 2624 2983 3048 3383
3604 3736 5187
6th Prize Rs.50/-
0173 1400 2589 4134 5668 6992 9017
0235 1541 3034 4268 5671 7285 9046
0242 1592 3167 4337 5705 7355 9289
0294 1623 3170 4374 5726 7376 9334
0718 1845 3221 4468 5823 7397 9546
0724 2035 3389 4621 5825 7441 9632
0765 2145 3472 4630 5864 7460 9698
0772 2189 3526 4782 6165 7577 9746
0949 2295 3660 5281 6294 8170 9828
0976 2296 3668 5285 6378 8264 9996
1149 2349 3814 5352 6627 8309
1180 2400 3945 5401 6736 8690
1217 2406 4028 5444 6819 8942
1238 2509 4036 5540 6886 8957
1315 2554 4091 5615 6914 8970

## జీవితాలకు వెలుగు

≫ న్నాయి. జగనన్న లాంటి నాయకుడు మరొకరు లేరు. మళ్లీ రారు. జగనన్నను నమ్మాం. నమ్మినందుకు ఆయన మనకు ఎంతో మేలు చేసి చూపారు. గతంలో చంద్రబాబును నమ్మినందుకు..ప్రజలకు ఎంత మోసం చేశారో అందరికి తెలుసు అన్నారు.

మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లా డుతూ.. నేడు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు పెద్ద పీఠ వేసింది జగనన్నే. మన తల రాతలు మారుస్తోంది జగనన్నే. అట్టడుగు వర్గాలకు చెందిన మనకు నాయకులయ్యే అవకాశం జగనన్న వచ్చాకే వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రాలేదు. మన రాష్ట్రంలో బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీలకు మాత్రం జగనన్న వచ్చాకే స్వాతంత్ర్యం వచ్చింద న్నారు.

ఎంపి సంజీవ్‌కుమార్ మాట్లా డుతూ.. ఇది పేదల రాజ్యం. బిసిల రాజ్యం, ఎస్సి, ఎస్టి, మైనార్టీల రాజ్యం. ఇప్పుడు మన తలరాతలు మారుతు న్నాయి. మన పెద్దలు కులవివక్షతో ఎన్ని బాధలు పడ్డారో మనకు తెలుసు. పనుల కోసం మనల్ని అగ్రవర్గాల వారు వాడుకున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. మనకు జగనన్న ఉన్నారు. బిసి,ఎస్సి,ఎస్టి, మైనార్టీలకు కథలు చెప్పి మోసం చెయ్యడానికి చంద్రబాబు మళ్లీ వస్తున్నాడు. వారిని తరిమేద్దాం. అణగారిన వర్గాల ప్రభుత్వాన్ని నిలుపు కొందామన్నారు.ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ.. సామాజిక సాధికారత జగనన్న వల్లే సాధ్యమైంది. బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ వర్గాలకు అండగా నిలిచి, అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఏకైక సిఎం జగన్ మోహన్‌రెడ్డి. సంక్షేమ పథకాల వెల్లువతో బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు.

Ref.C1/166/2023, dt. 16-11-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, చింతలపాడు గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా : ఏలూరు మండలం : వేలేరుపాడు గ్రామం : చింతలపాడు

| వరుస సంఖ్య | రి.సర్వే నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | --- | 9-51 | సోడే వెంకయ్య తండ్రి రాముడు | పుంజ | ఖాళీ స్థలం | సోడే బుల్లెమ్మ | దారి | ఖాళీ స్థలం | తాటాకుల ఇల్లు, వెదురు మట్టి గోడలతో, పశువుల పాక | అరటి-1, చింత-5, కొబ్బరి-1, సీతాఫలం -1, మామిడి-1 |
| 2 | గ్రామ కంఠం | --- | 9-63 | సోడే బుల్లెమ్మ భర్త జోగయ్య | పుంజ | సోడే వెంకయ్య | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | పెంకుటిల్లు వెదురు మట్టి గోడలతో, వంటపాక, కోళ్ళపాక, పశువుల పాక | మామిడి-3, సీతాఫలం-2, జామ -2, నిమ్మ1, చింత-5 |
| 3 | గ్రామ కంఠం | --- | 5-9 | సోడే కన్నా రాజు తండ్రి జోగయ్య | పుంజ | సోడే తమయ్య | ఖాళీ స్థలం | దారి | సోడే బాబు రావు | తాటాకుల ఇల్లు వెదురు మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, కోళ్ళపాక, మేకల పాక, పశువుల పాక | మామిడి -2 |
| 4 | గ్రామ కంఠం | --- | 9-55 | సోడే బొజ్జి తండ్రి ముత్యాలు | పుంజ | సోడే బుల్లెమ్మ | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | పెంకుటిల్లు వెదురు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక, కోళ్ళపాక, పశువుల పాక | మామిడి-2, నిమ్మ1, జామ-1 |
| 5 | గ్రామ కంఠం | --- | 5-2 | సోడే ముత్యాలు తండ్రి మారయ్య | పుంజ | సోడే బొజ్జి | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | తాటాకుల ఇల్లు వెదురు మట్టి గోడలతో, వంటపాక, కోళ్ళపాక | కొబ్బరి-1, పనస-1 |
| 6 | గ్రామ కంఠం | --- | 5-2 | సోడే శ్రీను తండ్రి ముత్యాలు | పుంజ | ఖాళీ స్థలం | సోడెం కన్నా రాజు | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో | ------ |
| 7 | గ్రామ కంఠం | --- | 5-2 | సోడే బాబురావు తండ్రి ముత్యాలు | పుంజ | సోడే బాబు రావు | ఖాళీ స్థలం | సోడే కన్నా రాజు | ఖాళీ స్థలం | తాటాకుల ఇల్లు వెదురు మట్టి గోడలు | ------ |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములోగాని వుంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# సాయినామస్మరణతో పులకిస్తున్న పుట్టపర్తి

## వేణుగోపాలస్వామి రథోత్సవంతో ప్రారంభమైన జయంతి ఉత్సవాలు, రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించిన సిఎస్ జవహర్ రెడ్డి



వేణుగోపాల స్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో తీసుకెళుతున్న రత్నాకర్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తిలో భగ వాన్ సత్యసాయి జయంత్యుత్స వాల వేడు కలు శనివారం వేణుగోపాలస్వామి రథోత్స వంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. పచ్చటి తోర ణాలు, శోభాయమానంగా తీర్చిదిద్దిన ప్రశాంతి నిలయం దేదీప్యమానంగా వెలిగిపోతూ పండుగ వాతావరణంలో జరిగిన రథోత్స వానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో పుట్టపర్తి పురవీధులు సాయినామస్మరణతో మారుమ్రోగాయి. శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సేవాదళ్ సభ్యులు, బాబా భక్తులు సాయినామ్మ రణ చేసుకుంటూ ఉదయం 09:20 గంటలకు పెదవెంకమరాజు కల్యాణ మండపం నుండి వేణుగోపాల స్వామి రథాన్ని లాగుతూ ఉత్తర గోపురం వద్దకు తీసుకొని వచ్చారు. ప్రశాంతి నిలయం నుండి సీతారా ములు, వేణుగోపాల స్వామి ఉత్స వ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువు తీర్చారు. పట్టణ ప్రధాన వీధిలో రథోత్స వం సాగుతుండగా, ఇరు వైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున పూలుచల్లి మొక్కులు తీర్చుకున్నారు. రథం ముందు గరాటా నృత్యాలు, కీలు గుర్రాలు, గురువయ్యలు, కోలాటం, నెమలినృత్యం, బాలవికాస్ మరియు సాయిగీత పాఠశాల విద్యార్థులు, శ్రీకృష్ణగోపికల వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. సుమారు 11:30 గంటలకు రథయాత్ర హనుమాన్ సర్కిల్‌లో పాత మందిరానికి చేరుకోగా, వేద పండితులు నిర్వహించిన మహా మంగళ హారతితో రథోత్స వం ముగిసింది. సాయికుల్వంత్ సభామండపంలో సత్యసాయి మహాసమాధిని శోభాయమానంగా తీర్చిదిద్ది ఘనంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఒకే వేదికపై సత్యసాయి, సత్యనారాయణ స్వామి, సీతారాములు, వేణుగోపాల స్వామి విగ్రహాలను ఉంచి భక్తిశ్రద్ధలతో చేసిన ఈ సత్యనారాయణ వ్రతంగా భక్తులకు నేత్రానందభరితమైంది. ఈ కార్యక్రమంలో పుడా ఛైర్‌పర్స న్ లక్ష్మినరసమ్మ, మున్సి పల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌లు శ్రీలక్ష్మి, మాతాంగి తిప్పన్న, నాయకులు నారాయణ రెడ్డి, కౌన్సి లర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, సూర్యగౌడ్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, సిఐ కొండారెడ్డి, కోటా సత్యం, సేవా సంస్థల రాష్ట్ర కో ఆర్డినేటర్లు కోటేశ్వర రావు, లక్ష్మణరావు, చలం, మొదలగు అధికారలు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పర్యటనపై సమీక్షించి సిఎస్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు ఈ నెల 22వ తేది భగవాన్ సత్యసాయి బాబా డీమ్డ్ యూనివర్శిటీ స్నాతకోత్స వంలో పాల్గొనేందుకు పుట్టపర్తి విచ్చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహార్ రెడ్డి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా సిఎస్ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరునుండి భారత వాయు సేన విమా నంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడి నుండి ప్రశాంతినిలయం చేరుకొని శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్‌ల ర్నింగ్, 42వ స్నాతకోత్స వంలో పాల్గొంటున్నం దున విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు సిఎస్‌తో మాట్లాడుతూ, రాష్ట్రపతి పర్యటనకు తీసుకుంటున్న ప్రోటోకాల్, నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలకు సిఎస్‌కు వివరించారు. అలాగే బందో బస్తు ఏర్పాట్లపై పోలీస్ డైరెక్టర్ జనరల్ కె.వి.రాజేంద్రనాథ్‌తో ఆయన సమీక్షిం చారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్యఆరోగ్యశాఖ ద్వారా చేపడుతున్న చర్యలను జిల్లాకలెక్టర్, ఎస్‌పిలతో కలిసి పర్యవేక్షించాలని డిఎంఇని ఆదేశించారు. పర్యటన ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందేలా చూడాలని రాష్ట్ర ప్రొటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రెడ్డిని ఆదేశించారు. అనంతరం మధ్యాహ్నం పుట్టపర్తిలో రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలు విమానాశ్రయం,సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్,సాయిశ్రీనివాస్ అతిథి గృహం, సాయిశ్రీనివాస్ అతిథిగృహం తదితర ప్రదేశాల ను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌లు పరిశీలించారు.



రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు జిల్లాకలెక్టర్, అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవ రెడ్డి, ఆర్.జె.రత్నాకర్ తదితరులు

# పసిడి పతకాలను సాధించిన వారిని అభినందించిన సిఎస్



ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలను అభినందిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ, నవం బరు18 ,ప్ర భాత వార్త ప్ర తినిధి :** ఆసియా రోలర్ స్కేటింగ్‌లో పసిడి పతకాలను సాధించిన పి,చైత్రదీపిక, కె.కైవల్యలు శనివారం విజయవాడలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డిని ఆయన మజిలీ కార్యాల యంలో కలుసుకున్నారు. ఇటీవల బీజిం గ్‌లో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపి యన్‌షిప్‌లో బంగారు పతకాలను సాధించారు. సీఎం జగన్ ఇప్పటికే ప్రశంసించి. వారు ఈ క్రీడలో రాణించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, కొన్ని క్రీడాప్రోత్స హకా లను అందిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వారు ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి డాక్టర్ కెఎస్ జవ హర్‌రెడ్డిని కలుసుకున్నారు. తాము రోలర్ స్కే టింగ్‌లో సాధించిన బంగారు పతకాలు,ప్రశంసాపత్రాలను ఆయనకు చూపిం చారు. ఈ సందర్భంగా సీఎం జగన్ సహకారంతో ప్రభుత్వం వారు ఈ క్రీడలో రాణించడానికి మరింత సహకారం అందిస్తుందని సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు.

# ఘనంగా కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిద్దాం

## కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి విద్యావతి

**విజయవాడ, నవంబరు 18, ప్రభాతవార్త:** కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయ వాడలో నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలం దించా లని కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యా వతి కోరారు. నగరంలోని ఓ హోటల్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అధితి సింగ్,మున్సి పల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తదితర ఉన్నతాధికా రులతో కలిసి ఈ కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావతి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల్లో తెలుగు భాష గొప్పదనాన్ని వారసత్వాన్ని చాటి చెప్పడానికి పురాతన కళలైన హరికథ, నామసంకీర్తనలపై ప్రజల దృష్టి పునరుద్ధరించేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జీవం పోసుకున్న కర్ణాటక సంగీతాన్ని సంగీత నీరా జనం ద్వారా తెలుగువారికి చాటి చెప్పేందుకు నిష్ణాతులైన కర్ణాటక సంగీత విద్వాంసులు, కళాకారులతోదాదాపు 30 మంది గురువులు, వారి శిష్యబృందం సంగీత ఉత్స వాలను పం డుగ వాతావరణం తలపించేలా నిర్వహిస్తా మన్నారు. సంగీత వాయిద్య ప్రదర్శనలతో పాటు తెలుగు వారి వంటకాలతో ఫుడ్‌కోర్టులను రాష్ట్రంలో పేరెన్నిగన్న కలంకారి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, మంగళగిరి వంటి సంప్రదాయక చేనేత ఉత్పత్తుల ప్రద ర్శనలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తుమ్మల పల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, బెరంపార్క్, దుర్గాఘాట్లు వేదకలుగా వుంటాయన్నారు. విజయవాడతో పాటు విజయనగరం, బొబ్బిలి, విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, కర్నూలు నగరల్లో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికి చేరువయ్యేలా పలు ప్రసార మాద్యమాల ద్వారా తెలియజేయాల న్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ భార్గవ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడేం దుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుం దన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. 700 సీట్ల సామర్థ్యమున్న తుమ్మల పల్లి కళాక్షేత్రం సంగీత నీరాజనానికి అనువుగా వుంటుందన్నారు. అలాగే బెరంపార్కు, దుర్గా ఘాట్లలో నిర్వహించే కార్యక్రమాలు కనువిందు చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారా లందిస్తామన్నారు. అనంతరం కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి విద్యావతి ఇంద్రకీలాద్రి చేరుకుని అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. తదుపరి సంగీత నీరాజనం నిర్వహించే తుమ్మ లపల్లి కళాక్షేత్రం, బెరంపార్కు, దుర్గాఘాట్లను పరిశీలించారు. సమావేశంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


**Ref.C1/165/2023, dt. 16-11-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, టేకుపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ప్రయోజనమునకై అనగా పోలవరం ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : **ఏలూరు** మండలం : **వేలేరుపాడు** గ్రామం : **టేకుపల్లి**

| వరుస సంఖ్య | రీ.సర్వే నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/ భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | — | 9-30 | కొండాకి సూర్య ప్రకాష్ రావు తండ్రి వీర భద్రం | పుంజ | ఖాళీ స్థలం | పిట్ట సీతమ్మ | సిసి రోడ్డు | ముర్ర అక్కమ్మ | ఏసి పీట్ షెడ్ విత్ వాల్స్ సిసి ఫ్లోరింగ్, మేకల పాక | టేకు -1 |
| 2 | గ్రామ కంఠం | — | 9-27 | పిట్ట మంగి రెడ్డి తండ్రి కొండ రెడ్డి | పుంజ | దారి | పిట్ట చుక్క రెడ్డి | ఖాళీ స్థలం | పెద్ద లక్ష్మమ్మ | ఇరాన్ పీట్ షెడ్, మేకల పాక | — |
| 3 | గ్రామ కంఠం | — | 9-38 | పిట్ట చుక్కారెడ్డి తండ్రి కొండ రెడ్డి | పుంజ | పిట్ట మంగి రెడ్డి | పిట్ట మునెమ్మ | పిట్ట వెంకట రెడ్డి | పిట్ట చిన్నగాని రెడ్డి | ఏసి పీట్ షెడ్, పశువుల పాక | జామ-1, నారింజ -1 జీలుగు -1, తాడి -5 |
| 4 | గ్రామ కంఠం | — | 9-50 | పిట్ట వెంకట రెడ్డి తండ్రి కన్న రెడ్డి | పుంజ | పిట్ట చుక్కారెడ్డి | పిట్ట మునెమ్మ | ఖాళీ స్థలం | పిట్ట చుక్కరెడ్డి | తాటాకు ఇల్లు ,మేకల పాక | కొబ్బరి -1, తాడి -3 |
| 5 | గ్రామ కంఠం | — | 3-93 | పిట్ట మునెమ్మ భర్త లచ్చిరెడ్డి | పుంజ | పిట్ట వెంకట రెడ్డి | పిట్ట శ్రీరామ్ రెడ్డి | గుట్ట | సోకుల కొండ రెడ్డి | తాటాకు ఇల్లు ,మేకల పాక | నిమ్మ1, తాడి -1, టేకు -1 |
| 6 | గ్రామ కంఠం | — | 3-29 | పిట్ట రామిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | పిట్ట మునెమ్మ | సోకుల మంగి రెడ్డి | గుట్ట | వెన్నెల కన్న రెడ్డి | తాటాకు ఇల్లు ,మేకల పాక | టేకు |
| 7 | గ్రామ కంఠం | — | 9-56 | వెన్నెల కన్నారెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | సోకుల కొండ రెడ్డి | వెన్నెల పెంటమ్మ | పిట్ట రామ్ రెడ్డి | సోకుల లచ్చి రెడ్డి | తాటాకు ఇల్లు | — |
| 8 | గ్రామ కంఠం | — | 9-49 | సోకుల మంగిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | పిట్ట రామిరెడ్డి | రోడ్డు | గుట్ట | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వంట పాక, మేకల పాక | జామ-1 |
| 9 | గ్రామ కంఠం | — | 9-47 | చెదల శ్రీరామ్ రెడ్డి తండ్రి పెంట రెడ్డి | పుంజ | సోకుల లచ్చి రెడ్డి | ఖాళీ స్థలం | సోకుల మంగి రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, మేకల పాక | తాడి -1 |
| 10 | గ్రామ కంఠం | — | 9-52 | సోకుల లచ్చిరెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | పిట్ట సోమ రెడ్డి | చెదల శ్రీరామ్ రెడ్డి | సోకుల కొండ రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, మేకల పాక | — |
| 11 | గ్రామ కంఠం | — | 9-54 | సోకుల కొండా రెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | పిట్ట చుక్క రెడ్డి | వెన్నెల కన్న రెడ్డి | పిట్ట మునెమ్మ | సోకుల లచ్చి రెడ్డి | తాటాకు ఇల్లు | — |
| 12 | గ్రామ కంఠం | — | 9-37 | పిట్ట చిన గంగి రెడ్డి తండ్రి కన్న రెడ్డి | పుంజ | పిట్ట పెద్ద లక్ష్మమ్మ | సోకుల లచ్చి రెడ్డి | పిట్ట చుక్క రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, వంట పాక, మేకల పాక | — |
| 13 | గ్రామ కంఠం | — | 9-24 | గురుగుంట్ల కామల భర్త పోతి రెడ్డి | పుంజ | అంగన్ వాడి కేంద్రం | పిట్ట పెద్ద లక్ష్మమ్మ | పిట్ట మంగి రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు | నిమ్మ-1 |
| 14 | గ్రామ కంఠం | — | 9-23 | గురుగుంట్ల శ్రీరామ కృష్ణ రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | గురుగుంట్ల బుచ్చిరెడ్డి | దారి | కాలువ | దారి | తాటాకు ఇల్లు | అరటి -6 |
| 15 | గ్రామ కంఠం | — | 9-21 | గురుగుంట్ల బుచ్చి రెడ్డి తండ్రి పండా రెడ్డి | పుంజ | గోదావరి | గురుగుంట్ల శ్రీరామ రెడ్డి | కాలువ | దారి | తాటాకు ఇల్లు | కుంకుడు -1 |
| 16 | గ్రామ కంఠం | — | 9-33 | వెట్ల రాజారెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | గోదావరి | ఖాళీ స్థలం | దారి | గురుగుంట్ల బజారమ్మ | తాటాకు ఇల్లు | చింత -1 |
| 17 | గ్రామ కంఠం | — | 9-32 | చెదల వెంకమ్మ భర్త శ్రీరామ్ రెడ్డి | పుంజ | వేట్ల రాజా రెడ్డి | వేట్ల శ్రీనివాస రెడ్డి | దారి | గురుగుంట్ల బజారమ్మ | తాటాకు ఇల్లు | — |
| 18 | గ్రామ కంఠం | — | 9-18 | వెట్ల శ్రీనివాసరెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | ముర్ర లచ్చమ్మ | ముర్ర లచ్చి రెడ్డి | వేట్ల బుచ్చమ్మ | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, సిసి ఫ్లోరింగ్ | — |
| 19 | గ్రామ కంఠం | — | 9-36 | తెలిపేటి శరభ రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి | పుంజ | సిసి రోడ్డు | కెచ్చల కన్నమ్మ | సిసి రోడ్డు | ముర్ర బాల కృష్ణ రెడ్డి | తాటాకు ఇల్లు, మేకల పాక | జీలుగు చెట్లు -3 |
| 20 | గ్రామ కంఠం | — | 9-22 | గురుగుంట్ల గంగిరెడ్డి తండ్రి పండే రెడ్డి | పుంజ | దారి | దారి | సిసి రోడ్డు | ముర్ర ఇంద్ర రెడ్డి | తాటాకు ఇల్లు పై కప్పు తడికల గోడలు, మేకల పాక | — |
| 21 | గ్రామ కంఠం | — | 9-44 | ముర్రశ్రీ రామ్ రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | కెచ్చల వెంకయమ్మ | దారి | సిసి రోడ్డు | అందాల బాల రెడ్డి | తాటాకు ఇల్లు, తాటాకు వంట పాక, వెదురు తడికల గోడలు, మేకల పాక | — |
| 22 | గ్రామ కంఠం | — | 9-51 | గురుగుంట్ల సడిపి చిన్నరెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | దారి | కెచ్చల సుబ్బ లక్ష్మి | సిసి రోడ్డు | వేట్ల పోతు రెడ్డి | తాటాకు ఇల్లు మేకల పాక | కుంకుడు -1, నిమ్మ -1 |
| 23 | గ్రామ కంఠం | — | 9-51 | కేచల సుబ్బలక్ష్మి భర్త మాధవ రెడ్డి | పుంజ | గురుగుంట్ల చిన్న రెడ్డి | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | వేట్ల పోతు రెడ్డి | ఏసి పీట్ షెడ్, వంట పాక, వెదురు గోడలు, సిసి ఫ్లోరింగ్ | — |
| 24 | గ్రామ కంఠం | — | 9-12 | అందాల బుచ్చి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | పుంజ | గురుగుంట్ల ముత్యాలమ్మ | దారి | ముర్ర శ్రీ రాములు రెడ్డి | దారి | తాటాకు ఇల్లు, వంట పాక పశువుల పాక | జీలుగు -2 |
| 25 | గ్రామ కంఠం | — | 9-15 | కోపల సరోజినీ భర్త కృష్ణ రెడ్డి | పుంజ | పిట్ట వెంకటేష్ | ముర్ర శ్రీ రాములు రెడ్డి | కెచ్చల వెంకయమ్మ | గురుగుంట్ల ముత్యాలమ్మ | తాటాకు ఇల్లు | — |
| 26 | గ్రామ కంఠం | — | 9-16 | గురుగుంట్ల ముత్యాలమ్మ భర్త మంగి రెడ్డి | పుంజ | పిట్ట వెంకటేష్ | అందాల బాల రెడ్డి | కోపల సరోజిని | దారి | తాటాకు ఇల్లు | — |
| 27 | గ్రామ కంఠం | — | 9-57 | పిట్ట వెంకటేశ్వ రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | దారి | గురుగుంట్ల ముత్యాలమ్మ | ముర్ర శ్రీకాంత రెడ్డి | దారి | ఏసి పీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు | నేరేడు -2 |
| 28 | గ్రామ కంఠం | — | 9-20 | ముర్ర ఇంద్ర రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | దారి | దారి | గురుగుంట్ల గంగి రెడ్డి | వాటర్ ట్యాంక్ | ఏసి పీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, మేకల పాక | — |
| 29 | గ్రామ కంఠం | — | 9-28 | గురుగుంట్ల చెల్లమ్మ భర్త లచ్చిరెడ్డి | పుంజ | ముర్ర బాల కృష్ణ రెడ్డి | దారి | కెచ్చల కన్నమ్మ | గురుగుంట్ల సూరప్ప రెడ్డి | తాటాకు ఇల్లు, తడికల గోడ | — |
| 30 | గ్రామ కంఠం | — | 9-48 | గురుగుంట్ల సూరప్ప రెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | ముర్ర బాల కృష్ణ రెడ్డి | దారి | గురుగుంట్ల చెల్లమ్మ | దారి | తాటాకు ఇల్లు, తడికల గోడ | — |
| 31 | గ్రామ కంఠం | — | 9-17 | తెలిపేటి వెంకమ్మ భర్త తాతా రావు రెడ్డి | పుంజ | దారి | గురుగుంట్ల సూరప్ప రెడ్డి | తెలిపేటి శరభ రెడ్డి | దారి | తాటాకు ఇల్లు, తడికల గోడ | — |
| 32 | గ్రామ కంఠం | — | 9-14 | ముర్ర రామమూర్తి రెడ్డి తండ్రి లింగ రెడ్డి | పుంజ | గురుగుంట్ల బజారమ్మ | దారి | వేట్ల శ్రీనివాస రెడ్డి | దారి | ఏసి పీట్, వంట పాక, పశువుల పాక | చింత-1, మామిడి-2 |
| 33 | గ్రామ కంఠం | — | 9-5 | గురుగుంట్ల బజారమ్మభర్త చిన్న రెడ్డి | పుంజ | గోదావరి | ముర్ర రామ్ మూర్తి రెడ్డి | వేట్ల రాజా రెడ్డి | కాలువ | తాటాకు ఇల్లు | — |
| 34 | గ్రామ కంఠం | — | 9-25 | వెట్ల బుచ్చమ్మ భర్త చిట్ల రెడ్డి | పుంజ | పిట్ట వెంకట్ రెడ్డి | వేట్ల చిన్న రెడ్డి | దారి | వేట్ల శ్రీనివాస రెడ్డి | తాటాకు ఇల్లు, తడికల గోడలు, పశువుల పాక | — |
| 35 | గ్రామ కంఠం | — | 9-26 | వెట్ల చినారెడ్డి తండ్రి చిట్ల రెడ్డి | పుంజ | వేట్ల బుచ్చమ్మ | దారి | దారి | ముర్ర లచ్చి రెడ్డి | తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల ఇల్లు, మేకల పాక | కొబ్బరి -1 |
| 36 | గ్రామ కంఠం | — | 9\10 | వెట్ల పోతి రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | దారి | ఖలీ స్థలం | కెచ్చల సుబ్బాలక్ష్మి | దారి | తాటాకు ఇల్లు, తడికల గోడలు | — |
| 37 | గ్రామ కంఠం | — | 9-10 | పిట్ట వెంకట రెడ్డి తండ్రి పరిరెడ్డి | పుంజ | రచ్చబండ | వేట్ల బుచ్చమ్మ | దారి | ముర్ర లచ్చమ్మ | తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల గోడలు, పశువుల పాక | — |
| 38 | గ్రామ కంఠం | — | 9-11 | ముర్ర లచ్చిరెడ్డి తండ్రి ముక్కరెడ్డి | పుంజ | వేట్ల శ్రీనివాస రెడ్డి | ఖాళీ స్థలం | వేట్ల చిన్న రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, తడికల గోడలు, పశువుల పాక | — |
| 39 | గ్రామ కంఠం | — | 9-1 | వెట్ల శ్రీనివాస రెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | చెదల వెంకమ్మ | సిసి రోడ్డు | దారి | ముర్ర రామ్ మూర్తి రెడ్డి | ఇరాన్ పీట్, మేకల పాక, పాప్ | — |
| 40 | గ్రామ కంఠం | — | 9-3 | గురుగుంట్ల యర్రమ రెడ్డి తండ్రి చిన్న రెడ్డి | పుంజ | ముర్ర మంగి రెడ్డి | దారి | దారి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, వంట పాక, తడికల గోడ, పశువుల పాక | — |
| 41 | గ్రామ కంఠం | — | 9-46 | ముర్ర మంగిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | దారి | గురుగుంట్ల యర్రం రెడ్డి | దారి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, తడికల గోడలు | — |
| 42 | గ్రామ కంఠం | — | 9-13 | పిట్ట సీతమ్మ భర్త పండే రెడ్డి | పుంజ | దారి | పిట్ట కన్న రెడ్డి | సిసి రోడ్డు | వేట్ల కనక రెడ్డి | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు ,వంట పాక, పశువుల పాక | నిమ్మ1 |
| 43 | గ్రామ కంఠం | — | 5-49 | పిట్ట కన్న రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | పిట్ట సీతమ్మ | దారి | సిసి రోడ్డు | పిట్ట రమేష్ రెడ్డి | తాటాకు ఇల్లు, వంట పాక, పశువుల పాక | — |
| 44 | గ్రామ కంఠం | — | 9-8 | పీట్ల పెద్ద వీరమ్మ భర్త గంగి రెడ్డి | పుంజ | దారి | వేట్ల విజయ కుమారి | సిసి రోడ్డు | పిట్ల సీతా రామి రెడ్డి | తాటాకు ఇల్లు, తడికల గోడలు | జీలుగు -2 |
| 45 | గ్రామ కంఠం | — | 9-40 | అందాల వెంకట రెడ్డి తండ్రి పెంట రెడ్డి | పుంజ | వేట్ల విజయ కుమారి | అందాల చిట్టి బాబు | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, తడికల గోడలు | — |
| 46 | గ్రామ కంఠం | — | 9-34 | పిట్ట సీతారామి రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | పిట్ట వీరమ్మ | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వంట పాక, తడికల గోడలు | కొబ్బరి చెట్లు-1, మామిడి-1, జామ-1 |
| 47 | గ్రామ కంఠం | — | 9-7 | పిట్ట రమేష్ రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | వేట్ల కనక రెడ్డి | దారి | పిట్ట కన్న రెడ్డి | దారి | తాటాకు ఇల్లు, మేకల పాక | — |
| 48 | గ్రామ కంఠం | — | 9-42 | వేట్ల కనక రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | దారి | పిట్ట రమేష్ రెడ్డి | పిట్ట సీతమ్మ | దారి | తాటాకు ఇల్లు, తడికల గోడలు, వంట పాక, పశువుల పాక | — |
| 49 | గ్రామ కంఠం | — | 6-45 | ముర్ర అక్కమ్మ భర్త రాంబాబు రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | దారి | కొండక సూర్య ప్రకాష్ రావు | దారి | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు ,వంట పాక | — |
| 50 | గ్రామ కంఠం | — | 9-31 | తెలిపాటి సూర్య చంద్ర రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | దారి | దారి | తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల గోడలు | కొబ్బరి-1 |
| 51 | గ్రామ కంఠం | — | 9-41 | ముర్ర చిన్నవెంకట రెడ్డి తండ్రి పోతూ రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, పశువుల పాక, పశువుల పాక, తడికల గోడలు | కుంకుడు చెట్టు -1, నిమ్మ1 |
| 52 | గ్రామ కంఠం | — | 9-9 | ముర్ర లక్ష్మమ్మభర్త వెంకట రెడ్డి | పుంజ | దారి | వేట్ల శ్రీనివాస రెడ్డి | పిట్ట వెంకన్న రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, వంట పాక | — |
| 53 | గ్రామ కంఠం | — | 9-35 | కెచ్చల కన్నమ్మభర్త తమ్మిరెడ్డి | పుంజ | తెలిపాటి శరభా రెడ్డి | గురుగుంట్ల గంగి రెడ్డి | సిసి రోడ్డు | గురుగుంట్ల చెల్లెమ్మ | తాటాకు ఇల్లు | రావి చెట్టు -1 |
| 54 | గ్రామ కంఠం | — | 9-19 | కెచ్చల వెంకాయమ్మభర్త విశ్వనాథ రెడ్డి | పుంజ | ముర్ర శ్రీకాంత రెడ్డి | ముర్ర శ్రీరాములు రెడ్డి | సిసి రోడ్డు | కోపాల సరోజిని | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, పశువుల పాక | — |
| 55 | గ్రామ కంఠం | — | — | అంగన్ వాడి కేంద్రం | పుంజ | ఖాళీ స్థలం | గురుగుంట్ల కామల | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | ఆర్ సి సి | — |
| 56 | గ్రామ కంఠం | — | 9-2 | వేట్ల విజయ కుమారి భర్త ఓగి రెడ్డి | పుంజ | పిట్ట వీరమ్మ | అందాల వెంకట రెడ్డి | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, తాటాకు వంట గది | — |
| 57 | గ్రామ కంఠం | — | 5-2 | పిట్ట పెద్ద లక్ష్మమ్మ భర్త కొండ రెడ్డి | పుంజ | గురుగుంట్ల కామల | పిట్ట చిన్న గంగి రెడ్డి | పిట్ట మంగి రెడ్డి | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు | అరటి -1 |
| 58 | గ్రామ కంఠం | — | | వెన్నెల పెంటమ్మ భర్త దేవి రెడ్డి | పుంజ | వెన్నెల కన్నా రెడ్డి | సోకుల మంగి రెడ్డి | పిట్ట రామ్ రెడ్డి | చెదల శ్రీ రామ్ రెడ్డి | తాటాకు ఇల్లు | — |
| 59 | గ్రామ కంఠం | — | 5-18 | ముర్ర ముత్యాల రెడ్డి తండ్రి నరప్ప రెడ్డి | పుంజ | దారి | కెచ్చల వెంకమ్మ | సిసి రోడ్డు | పిట్ట వెంకటేష్ రెడ్డి | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు | — |
| 60 | గ్రామ కంఠం | — | 5-44 | అందాల చిట్టి బాబు తండ్రి వెంకట రెడ్డి | పుంజ | అందాల వెంకట రెడ్డి | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు | — |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములోగాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

'గత ఏడాది మిరప, పత్తి పంటలు బాగా పండాయి. మాకు పని కూడా దొరికింది. అయితే ఈ సారి వర్షాలు లేక పంటలు వేయ లేదు. మాకు పనుల్లేవు. బేల్దారి పని కోసం హైదరాబాద్ వచ్చాం. సంక్రాంతి వరకూ ఈ సారికి అంతే. నేను,నా భార్యకూడా వచ్చేశాం. పిల్లలు మాత్రం మా పెద్దోళ్లతో ఉన్నారు. పొట్ట గడుపుకోవడానికి వలస తప్పడం లేదు. కృష్ణా జిల్లా ఏకొండూరు మండలం మాధవరంగ్రామా నికి చెందిన అర్జునుడు. 8,6 తరగతులు చదు వుఉన్న వారిపిల్లలు ఊళ్లో ఉండగా, తల్లిదండ్రు లు మాత్రం పనుల కోసం హైదరాబాద్ వలస వెళ్లారు.ఈవిధంగా ఆ గ్రామం నుండి సుమారు 20కుటుంబాల వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో పనిచేసుకుంటున్నారు. "వర్షాభావ పరిస్థితులతో మా ప్రాంతంలో కరవు విలయ తాండవం చే స్తోంది.చుక్కనీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీలువారి, మొక్క లు జీవంకోల్పోయి ఎండిపోయాయి.ఉరవకొండ మండలం పెక్షానిపల్లి వివిధ పంట సాగుకు పెట్టిందిపేరు.సుమారు 2వేల ఎకరాల్లో మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతో పాటు, అనేక పంటలు వేశాం.విత్తు నాటింది మొదలు మాకు వరుణుడు చుక్కలు చూపించాడు.ఖర్చు తడిసి మోపెడై ఆర్థికభారం పెరిగినాపంటలకు తడులు అందలేదు.చేసేదేమీ లేక చాలామంది రైతులు ఎండిన పంటలను తొలగించారని రైతు వెంక టేశ్వరావు కన్నీటి పర్యాంతమయ్యారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధప్రాంతాల్లో కరవు పరిస్థి తుల తీవ్రను చూపుతున్నాయి. ఉపాధి దొరక్క పోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువు రు దూరప్రాంతాలకు వలసవెళుతున్నారు. తగి నన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. రైతులు అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి రబీసాగకు కూడా తప్పడంలేదు. ఇక తెలంగాణ విషయానికివస్తే అంతతీవ్రంగా లేకున్నా, వర్షా భావ పరిస్థితులు మాత్రంసాగుపై చూపుతోంది. పరిస్థితి ఒక్కవానాకాలనికే కాకుండా ప్రధానం గా యాసంగి సీజనులోకూడా సాగునీటిసమస్య తీవ్ర రూపందాల్చే పరిస్థితులు తప్పడం లేదు.

# ఆంధ్రప్రదేశ్‌లో సాగీసాగని సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

అన్నదాతలకు వర్షాలు సహకరించడం లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ సారి సాగు సంక్షోభం తలెత్తే ప్రమాదం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సీజనులో కరవు పరిస్థితులు నెలకొనగా,రబీలోనూ ఇదే పరిస్థితులు తప్పడం లేదు.అలాగే తెలంగాణలో రిజర్వాయర్ల లో నీటి నిల్వలు లేక వానాకాలం (ఖరీఫ్)సాగు ఒకింత దెబ్బ తినగా, ప్రస్తుత యాసంగి (రబీ)సాగుకు కూడా నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. ఖరీఫ్ సీజనులో ఆశించిన వర్షాలు కురి యకపోవడంతో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లోని రిజర్వా యర్లలో నీటిమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. వర్షాభావ పరిస్థితులతో ఆంధ్రప్రదేశ్‌లో పలుజిల్లాల్లో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. నైరుతితో పాటు, ఈశాన్య రుతుపవనాలు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో దేశవ్యాప్తంగాతో పాటు, తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లో అధికారిక లెక్క ప్రకారం 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. కేవలం 9జిల్లాల్లో మాత్రమే సగటు వర్షపాతానికి చేరువలో కనిపిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 742.22 మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా, ఈ సారి కేవలం 501.57 మిల్లీ మీటర్ల వర్షపాతంతో 32.42శాతం లోటు వర్షపాతం నమో దైంది. 2018 తర్వాత గడచిన ఐదేళ్లలో ఇలాంటి పరిస్థితి ఇదే తొలిసారి. అంతకు ముందు వరుసగా 2015 నుండి 2018 వరకూ యేటా కరవు సమస్య ఉండేది. ఈసారి లోటు వర్షపాతం మూడో వంతు ఉండటంతో సమస్య తీవ్రం గా కనిపిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబరు 31 రాత్రి 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు ప్రకటిం చింది. 80 మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓ మోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంత పురంలో 28, సత్యసాయిలో 7,అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తిం చింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్య సాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25 లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటి సరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా



ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణం గా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలస వెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షా భావంతో లక్షలాది ఎకరాల్లో సాగు తగ్గింది. ఇక ప్రస్తుత రబీ విషయానికి వస్తే రాష్ట్రంలో 23 లక్షల ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యానికి ఇప్పటి వరకూ 12 శాతం మేర 2,68,177 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 3,22,947 ఎకరాల్లో సాగైంది. కరవు నేపథ్యంలో ఈ రబీలో వేరుశెనగ, వరి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుందని అంచనా. ఇక తెలం గాణలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం వానాకాలం, యాసంగి సాగుపై తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో నాగార్జున సాగర్ పరిధిలో పంటల సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్ప డ్డాయి. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు వానాకాలం పంటకు నీటిని అందించలేకపోయారు. ఈ యాసంగిలో కూడా పంటలకు సాగు నీటిని ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. సాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో సాగర్ ఆయకట్టు పరిధిలోని పంటలకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరులో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని భావించినా సాగర్‌లోకి చుక్క నీరు చేరలేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్గగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2లక్షల ఎకరాల్లో ఏ పంటలూ సాగు కాలేదు.ఈ యాసంగి సీజనులో కూడా సాగర్ కింద ఆయకట్టుకు సాగుకు నీటిని ఇచ్చే అవకాశం కనిపించడం లేదు. సాగర్‌తోపాటు, మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు దెబ్బతిన డంతో రిజర్వాయర్‌లోని నీరంతటినీ వదలివేశారు. అసలే వర్షాభావ పరిస్థితుల్లో రిజర్వాయర్‌లోకి నీటిమట్టం ఆశాజ నకంగా లేకపోగా, ఉన్ననీటిని కూడా వృధాగా వదిలివేయ డంతో దీనికింద ఆయకట్టుకు యాసంగిలో సాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల్లో వరి పంట సాగు కన్నా ఇతర పంటలే వేస్తేనే మంచిదని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయనేది శాస్త్రవేత్తల సూచన. ఎకరంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చు. ఈ సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.2.80 లక్షల ఆదా యం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షల వరకూ మిగులుతుంది.అదే వరి సాగు చేస్తే ఎకరానికి నికరఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది.అంతేకాకుండా వరిసాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, రూ.25వేల వరకూ సాగు ఖర్చవుతుంది.అలాగే పత్తి సాగుకు ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర నీరు అవసరం ఉం డగా, ఎకరానికి రూ.30 వేలు ఖర్చువుతుంది. నికర ఆదాయం రూ.14 వేలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు కావాల్సి ఉండగా, సాగు వ్యయం రూ.69 వేలు అవుతుండగా, ఖర్చులు పోను నికర ఆదాయం రూ.2,16,000 ఉంటుంది. బెండ సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, రూ.50 వేలు ఖర్చవుతుండగా, రూ. 1,03,000 నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా వర్షాభావ పరిస్థితుల్లో పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చునేది వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ●

# నల్ల తెరలు..

ఢిల్లీ

**ఎ.వి.వి ప్రసాద్**

నగరాలపై నల్లతెరలు పర చుకొంటున్నాయి. కొన్ని చోట్ల అవి పట్టణాలకూ వ్యాపిస్తున్నాయి. నల్లటి పొగలు నలు దిశలా నర్తిస్తున్నాయి. అవి మా మూలు పొగలుకాదు. వాయుకాలు ష్యం తీవ్రస్థాయికిచేరుతున్న పొగలు. స్వచ్ఛమైన గాలి అనేమాట పుస్తకాల లో చదువుకొనడానికి మాత్రమే పరి మితమైనదనిపిస్తోంది. గతవారం ఢిల్లీ తోపాటు ముంబాయి, కోల్‌కతా కూడా వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయ్యాయి. దీపావళి తర్వాతైనా వాయుకాలుష్యం తగ్గవచ్చని భావించిన ఢిల్లీవాసుల ఆశలు ఆవిరయ్యాయి. గతవారం ఆరం భం నుంచే ఢిల్లీలో వాయు నాణ్యత సూచి (ఎక్యుఐ) 392 నుంచి 450 దాకా చేరిందంటే అక్కడి ప్రజలు ఎంత దుర్భరమైన జీవనం గడపవలసి వస్తున్నదో అర్థమవుతుంది. స్వచ్ఛమైన గాలికూడా కరవైతే మను షులు గాని, ఇతర ప్రాణులుగాని ఎలా బతకగలవన్న దే ప్రస్తుతం మిలియన్ డాలర్ ప్రశ్న.ఢిల్లీలో ఏ ప్రాం తంలో చూసినా నల్లతెరలే. ఫలానా చోట మంచిగాలి దొరుకుతుందనే ఆశే లేదు. కృత్రిమంగా ఏ ఆక్సిజన్ ట్యూబులో పట్టుకొని తిరగడం వేరు, మంచి గాలి సహజంగా దొరికే చోట జీవించడం వేరు. కానీ ఢిల్లీ లో అటువంటి వాతావరణమే కనిపించడం లేదంటే దేశరాజధాని పరిస్థితి ఎంత శోచనీయంగా ఉన్నదో తెలుస్తుంది.అక్కడి గాలిపీల్చితే రోజుకు పది సిగరెట్లు కాల్చడంతో సమానమని వైద్యులు అంటున్నారంటే పరిస్థితి ఎంతగా చేయిదాటిపోతున్నదో అర్థమవుతుం ది. దీర్ఘకాలం ఆ గాలిని పీల్చితే ఊపిరితిత్తుల వ్యాధు లు తప్పవని కూడా డాక్టర్లు అంటున్నారు. ఓస్విస్ కంపెనీ ఐక్యుఎయిర్ అంచనా ప్రకారం గతవారం అత్యంత కాలుష్యపూరిత నగరాలుగా ఢిల్లీ,ముంబయి, ఢాకా, లాహోర్ నిలిచాయి.తర్వాత స్థానాల్లోకోల్‌కతా, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై,హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగ ళూరు, హైదరాబాద్ కూడా ఉన్నాయి. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లో పరిస్థితిని అదుపులోకి తేవచ్చు. కానీ ఢిల్లీ, ముంబయి నగరాలే ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నా యి. ఢిల్లీలో వాయుకాలుష్యాన్ని భరించలేక శ్రీమతి సోనియాగాంధీ గతవారం గోవా వెళ్లారంటే ఎంత హృదయవిదారకరమైన పరిస్థితిలో ప్రజలు అల్లాడుతు న్నారో స్పష్టమవుతుంది.వాయు నాణ్యత సూచి500–550 మధ్య ఉంటే ప్రజారోగ్యం అత్యంత ప్రమాదం లో పడిందనిచెప్పవచ్చు.అప్పటికే వివిధ వ్యాధులున్న వారికి ఇది మరింత సమస్యాత్మకం అవుతుంది. ము ఖ్యంగా ఆస్మా వంటి దీర్ఘకాలిక రుగ్మతలతో బాధప డుతున్న వారికి ఈ వాయుకాలుష్యం ప్రాణాంతకమ వుతుందని కూడా డాక్టర్లు చెబుతున్నారు. మనదేశం లోని మొదటి పదిప్రధాన నగరాలలో ఎక్యుఐ 100 నుంచి 450 దాకా ఉన్న దంటే ఆ ప్రాంతాలు ఇక వాసయోగ్యం కావనే భావించవలసివస్తుంది.



వాహన కాలుష్యం

హర్యానా, రాజస్థాన్, యుపి, పంజాబ్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతల కారణంగా ఢిల్లీ నగరం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరయిందనే విషయం కనుగొన డంతో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆయాప్రభుత్వా లకు తక్షణ ఆదేశాలను జారీచేసింది. పంట వ్యర్థాల దహనాన్ని ఆపేందుకు కఠినచర్యలు తీసువాలనీ, అవ సరమైతే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించాలనీ సుప్రీం కోర్టు సూచించింది. దీపావళి రోజున ఢిల్లీలో బాణా సంచా కాల్చవద్దని కూడా హెచ్చరించింది.అయితే ఢిల్లీ ప్రభుత్వం ఈ నివారణ చర్యలలో సరైన విధంగా వ్యవహరించలేదనే విమర్శలు వస్తున్నాయి. రాజధాని లో వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి ఎటువంటి చర్యలను తీసుకొంటున్నారో చెప్పాలని ఢిల్లీ ప్రభుత్వా న్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దానిపై ఢిల్లీ ప్రభుత్వం గతవారం ఒక నివేదిక సమర్పించింది గాని, సుప్రీం కోర్టు దానిపై పెదవి విరిచింది. ఇంతేనా?అని ప్రశ్నిం చింది. ఆ వెంటనే ఢిల్లీ ప్రభుత్వం వాహనాలకు సరి, బేసి విధానం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ఆ విధానం గతంలో ఒకసారి ప్రవేశపెట్టినప్పుడు తీవ్ర విమర్శలపాలైంది. దానివల్ల వాతావరణ కాలుష్యం తగ్గకపోగా, మరింత గజిబిజి పరిస్థితులేర్పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అటువంటి గంద రగోళ పరిస్థితే ఢిల్లీలో నెలకొంది.కాలుష్య తీవ్రత వల్ల చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టుండడంతో విద్యాసంస్థలకు ఓవారం రోజులు సెల వులు కూడా ప్రకటించారు.కానీ పరిస్థితి ముదరడంతో ఆ సెలవుల్నిపొడిగించాలని అనుకుంటున్నారు.కాలుష్య నియంత్రణకు కృత్రిమవానలు కురిపించాలని కొందరు నిపుణులు సూచించడంతో ఢిల్లీప్రభుత్వం ఆ ప్రయత్న మూ చేస్తోంది. కానీ ఈ ప్రక్రియకు ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇవన్నీ తాత్కాలిక చర్యలే. నియంత్రణ చర్యలు తీసుకొంటున్నారని చెప్పడానికి మినహా వాటి వల్ల ఎక్కువ ప్రయోజనం లేదని నిపుణులు కూడా పేర్కొంటున్నారు.వాయు కాలుష్య సమస్యకు 'అత్యవ సర పరిష్కారం' కనుగొనడానికి ఎన్ని మార్గాలున్నా యో అన్నిటిని పరిశీలించాలని సుప్రీంకోర్టు చేసిన సూచన ఎన్ని రాష్ట్రప్రభుత్వాలకు వినిపించిందోమరి! కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ కూడా తక్షణమే స్పందిస్తూ వాయుకాలుష్యాన్ని అరికట్టడానికి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని సూచించింది.దానిని మరింత ముందుకు తీసుకువెళ్తూ నగర, పట్టణస్థాయి ప్రణాళికలు కూడా రూపొందించు కోవడం అవసరం. 'సూక్ష్మ'స్థాయిలో కృషి జరిగినప్పు డే రాష్ట్రస్థాయిలో పరిస్థితి మెరుగుపడుతుంది. అలాగే వాయుకాలుష్య సంబంధ ఆరోగ్యసమస్యలకు చికిత్స అందించే ఆస్పత్రులను కూడా విస్తరించాలి.అటువంటి ఆస్పత్రులు ఎంత ఎక్కువగా ఏర్పాటైతే అంత చక్కని వైద్య సదుపాయాలు ప్రజలకులభిస్తాయి. వాయుకాలు ష్యాన్ని ఎదుర్కొనడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొనకపోతే చాలా దగ్గరలోనే తీవ్ర పరిస్థితులేర్పడి మరణాలు కూడా పెరుగుతాయి. ●

# లాభమా! నష్టమా?

బ్రిటన్

**గన్ని మోహన్**

అగ్రరాజ్యమే అయినా, అంతగా వార్తలలోకి రాని బ్రిటన్ ప్రధాని గతవారం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పేరుతో కొందరు మంత్రులను తొలగిం చడం, మరికొందరిని చేర్చుకోవడం ద్వారా సంచలనం సృష్టించారు. ఇటీ వలే యేడాది పాలన పూర్తి చేసుకొన్న రిషీసునాక్ ఆకస్మికంగా తీసుకొన్న ఈ చర్య ఆయన కన్జర్వేటివ్‌పార్టీకి లాభమా, లేక దేశానికి ప్రయోజన మా? అనే అంశంపై విశ్లేషకులు రకరకాలుగా వ్యాఖ్యా నిస్తున్నారు. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే, సునాక్ ఏదో 'అభద్రతా వాతావరణం'లో ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఆ అభద్రత ఆయనకు పార్టీలోని సీనియర్ల వలన వస్తున్నదా, లేక విదేశాంగ విధానం లోపభూయిష్టంగా ఉండడం వల్ల వస్తున్నదా అన్నది పరిశీలించవలసి ఉంది. ఆయన తొలగించిన కీలక మంత్రి సుయెలా బ్రేవర్మన్ ఇటీవల 'తిరుగుబాటుదారు'గా పార్టీలో చర్చనీయాంశమవుతున్నారు. కొద్ది రోజులుగా ఆమె చేస్తున్న వివాదాస్పద ప్రకటనలు పార్టీని మరోమారు రెండు వర్గాలుగా చీల్చే ప్రమాదాన్ని కూడా సూచించా యి. ఈ దశలోనే ప్రధాని సునాక్ ఆమెను తొలగించి నట్లుగా చెబుతున్నారు.యుకెలో తొలిహిందూ ప్రధాని గా పేరుతెచ్చుకున్న సునాక్‌కు మొదటి నుంచి పెద్ద వ్యతిరేక వర్గమే ఉంది. కానీ బ్రెగ్జిట్ రిఫరెండం తరు వాత దేశంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి వల్ల ఏ ఒక్కప్రధాని పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోతు న్నారు. బ్రెగ్జిట్ ఫలితంగా ప్రధాని పదవి నుండి వైదొలగిన డేవిడ్ కామెరాన్ తాజా పునర్వ్యవస్థీకరణ లో విదేశాంగ మంత్రిగా నియమితులు కావడమూ విశేషమే. హౌజింగ్ మంత్రి రేచల్ మెక్లీన్‌ను కూడా సునాక్ పదవి నుంచి తప్పించారు. మరో ఆరుగురు జూనియర్ మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే ఈ మార్పులలో బ్రేవర్మనేను తొలగిం చడం, కామెరాన్‌ను తీసుకోవడమే ఎక్కువ సంచలనం సృష్టించింది. సునాక్ మాదిరే, భారతీయ మూలాలు న్న మరో నేత బ్రేవర్మన్. ఆమెకు ఇటువంటి ఉద్వా సన ఇది రెండోసారి. గాజా–ఇజ్రాయెల్ యుద్ధంలో పాలస్తీనా తీరుపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇటీవల చాలా సంచలనం సృష్టించాయి. కన్జర్వేటివ్ పార్టీ విధానాలకు విరుద్ధంగా ఆమె వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపించాయి. లండన్‌లో జరిగిన పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారంటూ ఒక విమర్శా వ్యా సాన్ని 'దిటైమ్స్' పత్రికలో బ్రేవర్మన్ ప్రచురించడంతో అది మరింతగా సంచలనం సృష్టించింది. ఇంటా బయటా మళ్లీ విమర్శలువెల్లువెత్తాయి. హోంమంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు బాహాటంగా చేయడం మంచిది కాదంటూ విపక్షా లతోపాటు అధికార కన్జర్వే టివ్ సీనియర్ నాయకులు కూడా మండిపడ్డారు. అప్ప టి నుంచి సునాక్‌పై ఒత్తిడి పెరిగింది. ఆమె రాజీనామా చేయాలనే డిమాండ్ అధి కార పార్టీ నేతల నుండి సైతం వచ్చింది. గతవారం సునాక్ ఆమెకు ఫోన్ చేసి



రిషీ సునాక్

రాజీనామా చేయవలసిందిగా కోరారనీ,అందుకు ఇచ్చిన 48గంటల గడువు పూర్తికాగానే ఆయన ఆమెను తొల గించారనీ చెబుతున్నారు. సునాక్‌కు ముందు లిజ్‌ట్రస్ ప్రధానిగా ఉన్నప్పుడు కూడా బ్రేవర్మన్ (43)మంత్రిగా ఉన్నారు. అప్పుడు కూడా ఇటువంటి వివాదాలలోనే చిక్కుకొని ఉద్వాసనకు గురయ్యారు.ట్రస్‌కు, బ్రేవర్మన్ కు పడేదికాదనీ, అందుకే ప్రధానిని ఆమె తీవ్రంగా వ్యతిరేకించేవారనీ అప్పట్లో అనుకొనేవారు. ఆ తర్వాత లిజ్‌ట్రస్ కూడా ప్రధాని పదవికి రాజీనామాచేయడం, ఆస్థానంలో సునాక్ ప్రధాని పదవి చేపట్టడం, మళ్లీ బ్రేవర్మన్‌నే హోంమంత్రిగా నియమించడం జరిగాయి. మొదట్లో బ్రేవర్మన్ సునాక్‌కు చాలా సన్నిహితంగా ఉన్నట్లు కనిపించినా, ఎందుకో కొద్ది కాలానికే విభేదా లు మొదలైనట్లుగా చెబుతున్నారు. బ్రేవర్మన్‌ను తొల గించడానికి సునాక్ చాలా ఆలోచించారనీ, భవిష్యత్తు లో ఆమెనుంచి ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధపడే తొలగించారనీ అంటున్నారు.ఉద్వాసనకు గురై న తర్వాత ఆమె చేస్తున్న విమర్శలను చూస్తే భవిష్య త్తులో సునాక్‌కు మరిన్ని సమస్యలు ఎదురు కావచ్చనే అనిపిస్తుంది.మరో విచిత్రమైనఅంశం –బ్రెగ్జిట్ రిఫరెం డంలో ఓటమి తర్వాత 2016జూన్‌లో ప్రధానిపదవికి రాజీనామా చేసిన డేవిడ్ కామెరాన్ ఏడేళ్ల 'నిశ్శబ్దం' తరువాత సునాక్ కేబినెట్‌లోవిదేశాంగ మంత్రిగా చేర డం, అప్పట్లో కామెరాన్ కేబినెట్‌లో సునాక్ మంత్రిగా ఉండగా,ఇప్పుడు సునాక్ కేబినెట్‌లో కామెరాన్‌మంత్రి అయ్యారు. అప్పట్లో వారిద్దరి మధ్య చాలావిభేధాలు వెలుగులోకి వచ్చాయి. ఒక మాజీ ప్రధానిని ఇలా మంత్రివర్గంలోకి తీసుకోవడం కూడా బ్రిటన్‌లోచాలా అరుదనేచెప్పాలి.నిజానికి ప్రస్తు తం ఆయన ఎంపీ కూడా కాదు. అయినా ఆయనను ఎగువసభ అయిన 'హౌస్ఆఫ్ లార్డ్స్'లోకి తీసుకొన్నారు. ఇలా ఎగువసభ నుంచి విదేశాంగ మంత్రిని నియమించడం కూడా 40 యేళ్ల తరువాత ఇదే మొదటిసారి. 'గతంలో రిషితో నేను విభేదించిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడాయ న సమర్థవంతంగా ప్రధాని పదవిలో ఉన్నాడు'అంటూ ఇటీవలే కామెరాన్ చేసిన ఒక ప్రకటన తర్వాత కొద్ది రోజులకే విదేశాంగ మంత్రి సీటులో కూర్చున్నారు. ఇక సునాక్, కామెరాన్ కలిసి పనిచేస్తారా, లేక పార్టీ లో గట్టిపట్టున్న కామెరాన్ తరిగిచక్రం తిప్పుతారా అన్నది చూడవలసి ఉంది. కేబినెట్‌లో సునాక్ చేసిన తాజా మార్పుల వల్ల ఆయనకు లాభమా, నష్టమా? అనే చర్చ ఇప్పుడు ఎక్కువగా జరుగుతోంది. మరో యేడాదిలో సాధారణ ఎన్నికలు జరగనుండడంతో సునాక్ తనస్థానాన్ని పదిలం చేసుకొనడానికే ఈ మార్పులు చేపట్టారని మెజారిటీ విశ్లేషకులు భావిస్తు న్నారు. విపక్ష లేబర్ పార్టీకి ప్రజాదరణ పాయింట్లు పెరిగిన నేపథ్యంలో కన్జర్వేటివ్‌లను ఎన్నికలవైపు తీసుకువెళ్తున్న సునాక్ ఎంతవరకు సఫలీకృతులవుతా రో చూడాలి.పార్టీలో గట్టిపట్టు ఉన్న బ్రేవర్మమన్ ఏం చేయబోతున్నారన్నదికూడాఆసక్తికరమైన విషయమే.●

# నిట్టనిలువుగా చీలుతున్న ఆర్థిక ప్రపంచం

**బి. లలితానంద ప్రసాద్**

పోరు నష్టం పొందులాభం, కలిసి ఉంటే కలదు సుఖం, ఐక్యమత్యమే మహాబలం, ఏకకాలంలో కుటుంబానికి,వసుధైక కుటుంబానికి ఇవి వర్తిస్తాయి. ప్రపంచీకరణ పేరుతో ఏక ధ్రువ ప్రపంచం కలిసినట్లే కలిసిమరల విడిపోతున్న విపరిణామాలు మానవాళిని విపత్తుల దిశగా పయ నింపచేస్తుంది. రకరకాల రూపు, స్వభావాల సంకుచితత్వంతో విశ్వమానవుడు ఖండ ఖండాలుగా విడిపోతున్నాడు. ఒకే మనిషి రాజకీయ దృష్టిలో కేవలం ఓటరు. వర్తకం దృష్టిలో వినియమ దారి. ఉన్మాదులకు శలభం. దోపిడీదారులకు బలిపశువు. కపట కబంధహస్తాలలో కీలుబొమ్మ. పీడకుల చేతిలో తోలుబొమ్మ. వెరసి ప్రాణుల్లో ఉత్కృష్టుడల్లా కొందరి నీచ ప్రవృత్తులతో నికృష్టుడుగా రూపాంతరం చెందటం ఎంతైనా విచారకరం. ఇవి అనేక రూపాల్లో అనునిత్యం మనకు సాక్షాత్కరిస్తున్నాయి. వీటన్నింటికి మించి మనిషిని మారకపు వస్తువుగా చేసిన ఆర్థికం నిట్టనిలువుగా చీలి ఏరీతిలో ప్రభావితం గావిస్తుందో గమనించి సరిదిద్దుకోవడం అత్యంత అవశ్యకం. విభజించి పాలించడం రాజకీయాలకే పరిమి తం గాక ఆర్థికానికి విస్తరించడం శోచనీయం. గత నాలుగు దశా బ్దాల స్వేచ్ఛావాణిజ్యంతో చైనా ఓ ముఖ్యమైలురాయిని దాటింది. అది అమెరికా, యూరోప్, జపాన్ల సమిష్టి కన్నా మిన్నగా, చైనా అమెరికా పశ్చిమ దేశాల భిన్న ధ్రువాలవైపు యానానికి ఇది స్పష్టమైన సూచిక. సహజంగానే ఇది బహురూపాల ప్రపంచవ్యా ప్తంగా వాణిజ్య, సాంకేతిక, భద్రతపరమైన సంక్లిష్టత తావిచ్చే రీతిలో కొనసాగుతుండడం గమనార్హం. దశాబ్దాల తరబడి అమె రికా పశ్చిమ దేశాలు తమ నేతృత్వంలో చైనా ఓ భాగస్వామిగా, అతిపెద్ద వినిమయదారుగా తమ ఏకైక ఆర్థిక నాయకత్వంలో ఉండాలని ధనిక దేశాలు ఆశించాయి. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా వాణిజ్యం,పెట్టుబడులు పరస్పర విరుద్ధ దిశగా నూతన పద్ధతుల్లో ఇరువురు పోటీదారుల కేంద్రంగా నిర్మితమవుతున్నా యి. ఈ ద్వైపాక్షిక విడిన ప్రపంచంలో అమెరికా ఉన్నఉద్రిక్తతల వేడి పెంచుతూ పెట్టుబడులపై, చైనా వారి ఎగుమతులపై ఆంక్ష లు పెంచుకుంటపోతుంది. దీనికి ప్రతిగా లేక మరో మార్గం లేక చైనా కూడా తన ఆర్థిక విధానాలని, పశ్చిమానికి దూరంగా వర్ధ మాన ప్రపంచంపై కేంద్రీకరించడం ప్రారంభించింది. ఈ విభజన తో చైనా సరఫరా గొలుసులపైన ఆధారపడనందున దానిస్థానం లో యూరోప్ అమెరికాలు లబ్ధిపొందాయి. కానీ దీనివలన ప్రపం చం అనేకసవాళ్లను ఎదుర్కోక తప్పని పరిస్థితి ఎదురైంది. వాటి లో వృద్ధి రేటు ప్రపంచవ్యాప్తంగా మందగించడంతోపాటు దీని వలన పొందిన ప్రయోజనాల కన్నానష్టాలే ఎక్కువగా ఉంటాయ ని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. చైనా ఫ్యాక్టరీలలో రసాయనాలు, యంత్ర పరికరాలు లాంటివి పశ్చిమ దేశాలకు బదులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి ప్రారంభించాయి. ఆగ్నేయాసియాతో చైనా వాణిజ్యం 2019లో అమెరికాను అధి గమించింది. చైనా ఇప్పుడు రష్యాతో ఇంతకుముందుటి జర్మనీ కన్నా ఎక్కువ వాణిజ్యం చేస్తుంది. కొద్ది కాలంలోనే ఇదే పరిస్థితి బ్రెజిల్ విషయంలోనూ జరగనుంది. ప్రస్తుతం చైనా అధికపెట్టుబ డులు వనరులు సమృద్ధిగా గలఇండోనేషియా, మధ్యప్రాచ్యంలకు అమెరికాకి బదులు మరలిస్తుంది. పశ్చిమదేశాల్లో పెద్ద కంపెనీలు అయిన ఆపిల్, స్టెల్లాఆంటీస్, హెచ్‌పి లాంటివి చైనా నుండి తర లించడానికి సంసిద్ధంఅయినాయి.అలాగే ఆర్థికసంస్థలు సెక్కువ యా క్యాపిటల్ లాంటివి వారి కార్యకలాపాలను తగ్గించడం లేక చైనాకు సంబంధించి పరిమితులు విధిస్తున్నాయి. చైనాలోని అమెరికా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికా చైనా బిజినెస్ కౌన్సిల్ సర్వేలో పాల్గొన్న మూడింట ఒకవంతు ప్రకారం వారు చైనాలో గతంలో ఎన్నడూ లేనంతగా గత సంవత్సరం 22 శాతం పెట్టుబడులు తగ్గించడం లేక విరామం ఇచ్చారు. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య ఆర్థికవిభజన ఈసంవత్సరం ప్రపంచ ఆర్థిక రికవరీపై ప్రభావం చూపుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అక్టోబరులో తెలియపరిచింది. ఈ రెండు దేశాలేగాక వారి నేతృత్వంలోని గ్రూపుల కారణంగా ప్రపంచ జిడిపి ఏడు శాతం నష్టపోతుంది. దీనివిలువ ట్రిలియన్ల డాలర్లుగా ఆ సంస్థ రీసెర్చ్ విభాగం సూచించింది. ఈ విభజన వలన ఆయా సంస్థలకు గల అందుబాటులోని సాంకేతిక సహకారం, మార్కెట్లు, పెట్టుబడులు కారణంగా లభించిన లాభాలన్నీ ఈ వృద్ధిమాంద్యంలో కూరుకు పోతాయి.లేక గణనీయంగా తగ్గుతాయి.ఇప్పటికీ పెద్ద కంపెనీలకు ఖర్చులు అధికమయ్యాయి. అందునా జర్మనీ లాంటి యూరోపి



యన్ దేశాలకు మరింతగా.అవి ఇటీవలి దశాబ్దాల్లో చైనాలో ఆటో మొబైల్, పెద్ద యంత్రాలు తయారీ పెంచాయి. జర్మనీ, జపాన్ వారి వోక్స్ వ్యాగన్, టొయెట, చైనా ఆటోమార్కెట్లో 30 శాతం కలిగి ఉన్నాయి.మూడు సంవత్సరాల క్రితం అయితే 50 శాతం. ఇది చైనా వారి బ్రాండ్స్ పెరిగినందున. చైనా ఆటోమొబైల్ అసో సియేషన్ ప్రకారం. చైనా వారిప్రకారం వారి ఆర్థికవృద్ధి ప్రభావం ఆశించినంత అధికంగా లేకపోవడానికి దాని కేంద్రీకృత విధాన ప్రభావం, దీర్ఘకాల స్తబ్దత,బర్ట్‌డేట్ తగ్గటం, అధిక రుణభారంగా అంచనా లేస్తున్నారు. చైనా విజయాల వెనుక పశ్చిమ దేశాలు అధిక వినియోగదారులతోపాటు వారి సాంకేతికత అందుబాటులో ఉండటం కారణంగా నిపుణులు భావిస్తుంటారు.2018లోఅమెరికా మొత్తం దిగుమతుల్లో చైనావి 22శాతం ఉండేవి. ఇంతకు ముందు 12 నెలల్లో గత ఆగస్టుకి 14 శాతానికి తగ్గాయి. డాలర్ రూపంలో ద్వైపాక్షిక వాణిజ్యం పెరిగినప్పటికీ ఇవిసెన్స్‌బ్యూరో ప్రకారం పశ్చిమ దేశాల పెట్టుబడులు, ఫ్యాక్టరీలు, ఆఫీసులలోని కొన్ని చైనా నుండి మరలి మెక్సికోకి, ఇండియాకి వెళ్తున్నాయి. ఇవి గత సంవత్సరం చైనాకి వెళ్లిన వాటికన్న నాలుగు రెట్లు ఎక్కువ. ఫిన్లాండ్‌కు చెందిన 'కేంప్వర్' విద్యుత్ ఫాస్ట్ ఛార్జర్స్ తయారీకి అమెరికాలో ఐదుసంవత్సరాల్లో 40 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్రణాళికలు వేస్తుంది. ఆ సంస్థ ప్రకారం అమెరికా వారికి యూరోప్ లాంటిదే. వారు చైనా విద్యుత్ వాహనాలు మార్కెట్లో ప్రవేశించదలచలేదు. అక్కడ రాజకీయ వాతావరణం మారిపోయింది. చైనాలో తాము కేంద్రీకరించి దలచలేదు అని స్పష్టం చేశారు.అలాగే జర్మనీ కేంద్ర ఫోర్లిఫ్ట్ ట్రక్‌తయారీ కంపెనీ తన వ్యూహాత్మక ఎజెండాలో 2020లో ప్రకటించిన దానిలో తన విస్తరణలో అధిక ప్రాధాన్యత చైనాకిఇచ్చింది.తాజాగా దానిస్థానం లో అమెరికా వచ్చింది.ఇదే సమయంలో చైనా పెద్దమొత్తంలో ఇండోనేషియాలో నికిల్ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెడుతుంది. వారి విద్యుత్ వాహనాల నిమిత్తం. అక్కడి సాంకేతిక సంస్థలైన టెన్సెంట్, ఆలీబాబాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన అమెరికాలకు విస్తరించాయి. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో మొత్తం చైనా వాణిజ్యం వాటా 36 శాతం.అదే అమెరికా వాణిజ్యం యూరోప్, జపాన్లలో 33శాతం. ఇది చైనీస్ కస్టమ్స్ డేటా ప్రకారం వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషణ. ఇటీవల లాగానే గత వేసవిలో కూడా ఈ అడ్వాన్స్ మార్కెట్లలో చైనా వాటా గరిష్టంగా ఉంది. దీనికి కారణం చైనాలో ఫ్యాక్టరీలు వియత్నాం, ఇండియా, మెక్సికో లాంటి చోట్లకు తరలివెళ్తున్నా యి. అమెరికా వినియోగదారుల అవసరాలు తీర్చేందుకు, వారి సుంకాల బరువు తగ్గించుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించుకుంటున్నాయి. కానీ చైనా నైపుణ్య సామర్థ్యం, చౌక ధరలు, వారి స్మార్ట్‌ఫోన్లు, కార్లు, యంత్రాలు లాంటివి వర్ధమాన దేశాల వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. వారి పశ్చిమ పోటీ దారులకు అవకాశాలు లేకుండా చేస్తున్నాయి. ఈనిట్టనిలువుచీలిక గండి విస్తృతి పెరిగే ముందు దశాబ్దాల ఐక్యతఉంది.చైనా విశాల ప్రపంచానికి ద్వారాలు తెరిచిన 1980 అనంతరం 2001లో ప్రపంచ వాణిజ్యసంస్థల్లో ప్రవేశంతో ప్రపంచీకరణ కొత్తపుంతలు తొక్కింది. ఇక చైనాలోకి ప్రపంచ పెట్టుబడులు వెల్లువలా వచ్చి పడ్డాయి. అదే సందర్భంలో పశ్చిమ వినియోగదారులకి అతిచౌ కగా సమస్తము చేతుల్లోకి వచ్చాయి. ఇది ఇలావుంటే ఎప్పుడైతే పశ్చిమ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఈ ప్రభావం చూపడం ప్రారంభం అయిందో అవి ప్రశ్నించడం ప్రారంభించా యి. మరోపక్క సంపన్న దేశాల కంపెనీలు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకి వారి మార్కెట్ అవకాశాలు వినియోగించుకో వడానికి ఇవ్వక తప్పడం లేదని ఆరోపించడం ప్రారంభించాయి. ఈ చీలిక కారణంగా ఏర్పడిన భిన్నకూటముల కారణంగా ఆయా వస్తు,సేవలు వినియోగదారులకు గతంలోలాగా సరైన నాణ్యత గల, సరైనధరలకు, సరైన సమయంలో, కావలసిన అవసరాలకు తగినంతగా లభించవు. వీటిలోఅనేకం ప్రాణావసర, నిత్యావసర, అత్యవసరాలుంటాయి. వీటికొరత అలభ్యతల ప్రభావం, పర్యవ సానాలు, ఫలితాలు ఎన్నెన్నో విధాల విపరీత పరిణామాలకు దారితీస్తాయి. నిష్కారణంగా వారి ప్రమేయం ఏమాత్రం లేకున్నా అమాయక ప్రజలు అన్ని చోట్ల అలవిగాని అవస్థల పాలవుతారు. ఇంతకాలం సునాయాసంగా లభించేవి ఇకముందు కష్టంగా మారుతాయి. అత్యంత ఖరీదు అవుతాయి. అందుబాటులో ఉండవు. వీటిపై ఆధారపడ్డ అనేక కార్యకలాపాలు అనిశ్చితిని ఎదుర్కొంటాయి. అనంతరం అత్యవసర ఉత్పత్తి పంపిణీలు నిలిచిపోతాయి. తన అత్యవసరాలు తీర్చుకోవడంలో మనిషి విఫలమవుతాడు. సర్వత్రా మనిషి తనకు తెలియని కారణాలతో సంక్షోభానికి గురై క్షణక్షణం ఉక్కిరిబిక్కిరి అవుతాయి. దైనందిన జీవితం దుర్భరం అవుతుంది. ●

# వ్యక్తి దారుణ హత్య

గురజాల, నవంబర్ 18 ప్రభాతవార్త: మండలంలోని కొత్తఅంబాపురంలో శనివారం సాయంత్రం పత్తి రామారావు (73) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు మూకుమ్మడిగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు. అతి కిరాతకంగా గొంతు కోశారు. ఆస్థి తగాదాలే ఈ హత్యకు కారణమై ఉంటాయని స్థానికులు



చెబుతున్నారు. ఇటీవల అంబాపురం మెయిన్ రోడ్డులో అర ఎకరం పొలంలో ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నాడు. మృతుని కుమారుడు అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. కాగా మృతుడు రామారావు విశ్రాంత ఉద్యోగి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు టీడీపీ నేతగా బావిస్తున్నారు. రాజకీయ కోణమా, మరేదైనా కోణంలో హత్య జరిగిందా అని పోలీసులు విచారణ చేస్తున్నారు.

**నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి : యరపతినేని**

వివాదరహితుడు, సౌమ్యుడు, గొడవలకు దూరంగా ఉండే టీడీపీ సీనియర్ నేత రామారావు అనుమానాస్పద స్థితిలో చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పోలీసులు ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించాలని ఆయన కోరారు.

## 'విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి'

ఈపూరు,నవంబర్18,ప్రభాతవార్త: 56వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ శాఖ గ్రంధాలయం నందు విద్యార్ధులకు దేశభక్తి గీతాల పోటీలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధనలక్ష్మి జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ గడిపూడి నరసింహారావు పాల్గొని మాట్లాడారు. దేశభక్తిని పెంపొందించుకోవడానికి విద్యార్ధులకు పుస్తక పఠనం దోహదపడుతుందన్నారు. మంచి పుస్తకానికి మించిన స్నేహితుడు మరెవ్వరూ లేరన్నారు. గొప్ప గొప్ప వ్యక్తులు పుస్తక పఠనం వల్లే తీర్చిదిద్దబడ్డారని చెప్పారు. కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కల్లబొల్లి మాటలతోనే భాజపా కాలయాపన

### --ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు

మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :బిసీల అభ్యున్నతి కోసం ఉన్న అవకాశాలు,ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వమే అడ్డుకొని అణగదొక్కుతుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.మంగళగిరి కార్యాలయంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ అధ్యక్షతన ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన ప్రభుత్వం బిసి వ్యక్తి ప్రధాని అయి ఉండి బీసీ వర్గాల అభ్యున్నతికి ఏం సహకరించారో చెప్పాలని ప్రశ్నించారు.ఎన్నికల ముందు 2018లో



రాజనాథ్‌సింగ్ కులగణనకు అనుకూలంగా చేసిన ప్రకటన కార్యాచరణకు నోచుకోలేదన్నారు.2021సెప్టెంబర్ 23న భాజపా కులగణన తమ విధానం కాదని సుప్రీంకోర్టులో అపిడవిట్ దాఖలు చేయడం బీసీలను మోసం చేయడం కాదని ఆయన ప్రశ్నించారు.28పార్టీలతో ప్రతిపక్ష కూటమి 2024లో ఎన్నికలకు బలంగా ఉండడంతోనే ఇప్పుడు కల్లబొల్లి ప్రకటనలను మోదీ చేస్తున్నారన్నారు.అగ్రకులాల మహిళలకు మాత్రమే ఎందుకు కొమ్ము కాస్తుందో బీసీలు ఆలోచిస్తున్నారన్నారు.పూర్తి సమగ్రమైన బిల్లు అమలుకు ఎందుకు ప్రకటించడం లేదో కేంద్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు.ప్రొఫెసర్ కనకారావు లాంటి మేధావులు ఇలాంటి విషయాలను ఎందుకు గుర్తించలేకపోతున్నారో అర్ధం కావడం లేదన్నారు.బీసీలకు అనుమానం రావడం సహజమే కదాన్నారు.భాజపా అధికారం లేని రాష్ట్రాల్లో అధికారంలోకి రావడానికి బీసీ అభ్యర్ధిని ముఖ్యమంత్రిగా చేస్తామని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్,ఆలా శివాజీ,సత్యనారాయణ, ధనుంజయ్,నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన వక్తృత్వ పోటీలు

తాడేపల్లి,నవంబర్ 18,ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఐదవ రోజు ఉదయం 10గంటలకు జూనియర్స్ విభాగం (6,7తరగతులు)లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించారు.వాస్యరచనగా "గ్రంధాలయాల ప్రాముఖ్యత" మరియు వక్తృత్వ పోటీలుగా "పుస్తకపఠనం వాని ప్రాముఖ్యత"గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా బి.నాగరాజు,బి.లక్ష్మీ పద్మావతి వ్యవహరించారని గ్రంధాలయ అధికారి నాగూర్‌భాష తెలిపారు.

## ఏసి లా కళాశాల్లో యధావిధిగా అడ్మిషన్లు

గుంటూరు విద్య,నవంబర్ 18,ప్రభాతవార్త : ఏసి లా కళాశాల్లో ప్రస్తుత విద్యాసంవత్సరంలో యధావిధిగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ జి.ఎలీషా తెలిపారు.శనివారం ఏసి లా కళాశాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎలీషా మాట్లాడుతూ ఏపి ఉన్నత విద్య ఫీజుల నియంత్రణ కమీషన్‌కు తమ కళాశాల నుంచి సకాలంలో ఫీజుల వివరాలను సమర్పించకపోవడంతో కమీషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి లా-సెట్ కౌన్సిలింగ్ నుంచి కళాశాలను తొలగించిందని చెప్పారు.అయితే గత ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరుతో జరిగిన నష్టాన్ని గుర్తించిన కళాశాల యాజమాన్యం ఫీజుల నియంత్రణ కమిషన్ కోరిన వివరాలను సమర్పించినట్లు వివరించారు.దీంతోపాటు తమ కళాశాల్లో లా-సెట్ ద్వారా యధావిధిగా ప్రవేశాలు నిర్వహించేకునేందుకు వీలుగా అనుమతించాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై కళాశాలకు అనుకూలంగా తీరు ్ప వచ్చిందని చెప్పారు.మైనార్టీ విద్యాసంస్థగా ఉన్న ఏసీ లా కళాశాల్లో లా-సెట్ కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడంతోపాటు ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు ఈనెల 30నుంచి తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ విషయమై కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తరగతులు,పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టంచేశారు.49ఏళ్ళ చరిత్ర కలిగిన ఏసి లా కళాశాల గోల్డెన్ జూబ్లి వేడుకలను వచే ్చ ఏడాది జనవరి-ఫిబ్రవరి మధ్య ఘనంగా నిర్వహించేందుకు ఏఈఎల్‌సీ సన్నాహాలు చేస్తుందని కళాశాల్లో చదివిన పూర్వ విద్యార్థులు తమ వంతు భాగస్వామ్యం అందించాలని కోరారు.సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ అమృత వర్షిణి,వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం

గుంటూరు స్పోర్ట్స్,నవంబర్ 18,ప్రభాతవార్త : స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లామ్ అమరావతి లో రెండవ వార్షిక క్రీడోత్సవాలు శనివారం అద్భుతంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు (గీతికారాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్) విచ్చేశారు.ఈ సందర్భంగా కల్నల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్యం అనేది చాలా అద్భుతమైన వరం బాల్యంలో చక్కటి క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ దీక్ష పట్టుదల వంటివి అలవడతాయని భావిభారత పౌరులుగా ఆరోగ్యవంతమైన భవిష్యత్తు మన భారతీయ విద్యార్థులకు కలగాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.మరో ముఖ్యఅతిధి డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా ఇక్కడికి రావడం చాలా ఆనందదాయకంగా ఉందని ఈ సందర్భంగా ఆయన బాల్య స్మృతులను గుర్తుచేసుకున్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ క్రీడలు అనేవి సిబిఎస్ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నాయి.అంతేకాకుండా క్రీడలు అనేవి బాల్యం నుండే అలవాటు చేసుకుంటే చక్కని ఆరోగ్యంతో పాటు శారీరక వికాసం,మానసిక వికాసం రెండు కలుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధులచే క్రీడల్లో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.పాఠశాల ప్రొఫెసర్ వైస్ చైర్మన్ చుక్కపల్లి రమేష్ మాట్లాడుతూ పెద్దలు చెప్పిన మాటలు తమ విద్యార్థులు తప్పకుండా పాటించి క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకొని క్రీడా స్ఫూర్తిని భవిష్యత్తులో చాటుతారని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చుక్కపల్లి రాకేష్,ప్రియాంక ,తల్లిదండ్రులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నాదస్వర కచేరి - కనుల పండువగా కూచిపూడి నృత్యం

గుంటూరు కల్చరల్,నవంబర్ 18,ప్రభాతవార్త : స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల గుంటూరు వారి ఆధ్వర్యంలో కాలేజీ లెక్చరర్ ఎం.వి సుబ్బారామయ్య బృందం వారిచే వీనులవిందుగా నాదస్వర కచేరీ జరిగింది.అనంతరం శ్రీసాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ,అధ్యక్షులు నాట్యాచార్య కె.వి.సుబ్రహ్మణ్యం శిష్యబృందంచే చక్కటి హావాభావాలతో నృత్య ప్రదర్శన జరిగింది.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి సహాయకార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు,విశ్రాంత జస్టిస్ కె.జి.శంకర్ తదితరులు జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.

# గుంటూరు వార్త

## కాకాని ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

పెదకాకాని, నవంబర్18ప్రభాతవార్త: పెదకాకాని లోని శ్రీభ్రమరాంబ శ్రీమల్లేశ్వరస్వామివారిని ఎపి హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాల కృష్ణారావు దంపతులు శనివారం దర్శించుకున్నరు. ఆలయఅధికారులు పాలకమండలి ఛైర్మన్ మరియు సభ్యులు ఆలయ అర్చకస్వాములు వేదమంత్రోచ్చారణ నడుమ మేళతాళలతో సాదరస్వాగతం పలికారు అనంతరము శ్రీభ్రమరాంబ,



శ్రీస్వామివార్లుకు ప్రత్యేక అభిషేకములుకుంకుమపూజలు నిర్వహించారు.న్యాయమూర్తి దంపతులకు వేద ఆచార్వచనములు,శేష వస్త్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయసిబ్బంది పాల్గొనారు.

# డెల్టాలో వరి కోతలు ఆరంభం

## 35 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి

### రెండో పంటకు విత్తనాలు సిద్ధం చేస్తున్న రైతాంగం..

కొల్లిపర,ప్రభాతవార్త: డెల్టా ప్రాంతం..కొల్లిపర మండలం..ఇక్కడ రైతాంగం అంతా కష్టజీవులే..ఆరుగాలం శ్రమించి..పంటలకు అధిక పెట్టుబడులు పెట్టి మంచి దిగుబడులు అందించగల రైతులు ఎందరో ఉన్నారు..ఈమండలంలోని వల్లభాపురం, మున్నంగి,కొల్లిపర, తూములూరు,అత్తోట గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలలో ఈ ఏడాది సుమారు ఖరీఫ్‌లో 6 వేలకు పైగా హెక్టార్లలో వరిసాగు చేసినట్లు తెలుస్తోంది.అందులో 10



హెక్టార్లులో నాట్లు వేయగా,మిగిలిన సుమారు 6 వేల హెక్టార్లలో వెద పద్ధతిలో రైతులు వరి సాగు చేసారు.మండలంలోని కొన్ని గ్రామాల పంటపొలాల్లో గత రెండు రోజుల నుంచి యంత్రాలతో పంటను కోసి నూర్పిడి చేస్తున్నారు. కొద్ది మంది రైతుల పంట పొలాలలో కొద్ది మేర అక్కడక్కడ దోమపడి కొద్దిపాటి పంట నష్టపోయినప్పటికీ మిగతా పంట ఎక్కువ శాతం 35 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు అందుతున్నట్లు తెలుస్తోంది...నాట్లు వేసిన రైతులు కొందరు దావులూరు..చక్రాయపాలెం రోడ్డులో కూలీలతో వరి కోతలు కోసేందుకు సిద్ధం అవుతున్నారు..వెదసాగు చేసిన కొందరు రైతులు యంత్రాలతో పంటను కోస్తూ..దాంతోనే నూర్పిడి చేస్తూ బయటకు వచ్చిన ధాన్యాన్ని ట్రాక్టరులో కార్చి మెరక



ప్రదేశానికి తరలిస్తున్నారు.మెరక ప్రదేశంలో పట్టాలు వేసి ధాన్యాన్ని ఆర బెడుతున్నారు.వాతావరణంలో ఏదైనా మార్పులు చోటు చేసుకుంటే వెంటనే పంటను రక్షించుకునేందుకు రైతులు ముందుగానే మంచి టార్పాలిన్ పట్టాలను కూడా సిద్ధంగా ఉంచుతున్నారు..ఈ సంవత్సరం మండలంలో అత్యధిక శాతం వెదసాగు చేసారు.మిషన్ ద్వారా వరిని నూర్చితే గంటకు సుమారు రూ.3000 ఖర్చు అవుతుందని కౌలు రైతులు తెలియజేసారు.కౌలు రైతులు అవకాశాన్నిబట్టి అమ్ముకుంటే వ్యాపారస్తులు ఆ ధాన్యాన్ని కూలీలతో బస్తాలకు ఎత్తించి లారీల ద్వారా ఎగుమతులు చేస్తున్నారు.ప్రస్తుతం నూర్చిన ధాన్యం ధర 75 కిలోలు బస్తా రూ.1680 నుండి రూ.1700 వరకు ధరలు పలుకుతున్నట్లు రైతులు తెలుపుతున్నారు.మరికొందరు రైతులు రానున్న రోజుల్లో ఇంకా మంచి ధరలు వస్తాయనే ఆశతో ధాన్యం బస్తాలలో నింపి గోడౌన్ కు తరలించేందుకు సిద్ధం అవుతున్నారు.

**కూలీలతో వరికోతలు**

నాట్లు కొద్ది మేర వేసినప్పటికీ పంట అంతా కోతలకు ఒక్కసారే రావటంతో కూలీలకు గిరాకీ పెరిగింది.కాంట్రాక్టుగా ఎకరా కూలీలు కోతకోస్తే రూ.2900 నుంచి రూ.3000 వరకు ధర నిర్ణయించినట్లు తెలుస్తోంది.కాలువ చివర భూములు, ఆలస్యంగా నాట్లు వేసిన భూములు మినహా మిగతా భూములలో వరికోతలు యంత్రాలతో కోతలు కోస్తున్నారు. రబీలో రెండవ పంటగా మొక్కజొన్న,జొన్న,మినుము,పెసర సాగుకు సిద్ధం అవుతున్న రైతాంగం మండలంలో రబీలో సాగుకు రెండవ పంటగా మొక్కజొన్న,జొన్న,మినుము,పెసర ప ంటలు సాగుచేసేందుకు రైతులు సిద్ధం అయ్యారు.కోతలు కోసాక భూమి పదును చూసుకుని విత్తనాలు పొలాలలో చిమ్మేందుకు సిద్ధం అవుతున్నారు.రబీలో కొన్ని ప్రాంతాలలో ఎక్కువ మంది రైతులు మినుము,మొక్కజొన్న సాగుకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.వ్యవసాయాధికారులు పంట మార్పిడి కూడా అవసరమని రైతులకు తెలియజేస్తున్నారు.ప్రవేటు కంపెనీలు మొక్కజొన్న విత్తనాలు రైతులకు అమ్మించేందుకు డీలర్లును సిద్ధం చేసుకున్నారు.ఏదైనా ఎవరి దారి వారిదే అన్నట్లుగా వ్యవసాయం ఉంది.ఎవరు ఏది చేసినా మంచి దిగుబడులు,నాణ్యమైన పంటలు,మంచి లాభసాటిగా వ్యవసాయం ఉండేందుకు ఈ ప్రయత్నం అని చెప్పాలి.

## ప్రజా వ్యతిరేక పాలనను ప్రతి గడపలో వివరించాలి: బ్రహ్మారెడ్డి

మాచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్త: టీడీపీ, జనసేన నేతలు కలిసికట్టుగా ఉండి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ పాలనను ప్రతి గడపకూ వెళ్లి వివరించాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన టీడీపీ, జనసేన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం నిషేదిస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు 25 యేళ్ల పాటు మద్యం ద్వారా అప్పులు తీరుస్తామని రుణాలు తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. నా ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు, మైనార్టీలు అంటూ వారి



కార్పోరేషన్లను నిర్వీర్యం చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మీ బిడ్డనంటూ పూర్తీకుల ఆస్థులను సైతం దోచుకుంటారన్నారు. ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటరు వెరిఫికేషన్ ఎంతో కీలకమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను పరిశీలించాలన్నారు. ఓటమి భయంతో టీడీపీ, జనసేన మధ్య విభేదాలను సృష్టిస్తున్నారన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఎటువంటి సమయంలోనూ భావోద్వేగానికి గురి కావద్దన్నారు. సంయమనం పాటిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు మనమంతా కృషి చేయాలన్నారు. జనసేన నేతలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన నేతలు కలిసికట్టుగా ఉండి రాష్ట్రంలోని రాక్షస పాలనను తరిమివేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ దోపిడిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. ఈ సమావేశంలో సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు, నాగూర్‌బాషా, పఠాన్‌బాబుఖాన్, నేరేటి వీరాస్వామి, గుండా శ్రీనివాసరావు, మాచర్ల వాసు, జనసేన నేతలు బూసా రామాంజినేయులు, పులి హరి, నక్షత్రపు ప్రసాద్, మదీన్, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెకు సన్నద్ధం కావాలి'

పెదకాకాని,నవంబర్18.ప్రభాతవార్త: అంగన్వాడీల సమస్యల పరిష్కారంకోసం డిసెంబర్8వ,తేదీ నుండి జరిగే రాష్ట్రవ్యాప్తి నిరవధిక సన్నిధిలో పెదకాకాని మండలంలోని అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ



పిలునిచ్చారు.శనివారం పెదకాకాని సిఐటీయూజిల్లా ప్రధానకార్యదర్శివై.నేతాజి పిలుపునిచ్చారు. శనివారం పెదకాకాని సిఐటియు కార్యలయంలో అంగన్వాడీల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కనకవల్లి అధక్షత వహించారు.ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తెలంగాణ కంటే ఎపిలో తక్కువజీతాలు చెల్లిస్తున్నారని అన్నారు.అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టం ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన రాష్ట్రప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదని అన్నారు. ఈకార్యక్రమంలో షబనా,ప్రభావతి,ధనశ్రీ,పావని పాల్గొన్నారు.

## మంత్రి రజనీ కమీషన్ల కక్కుర్తితో పేదల సొంతింటికల దూరం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్18,ప్రభాతవార్త: మంత్రి రజిని అడ్డగోలు అవినీతి, కమీషన్ల కక్కుర్తితో వేలాదిమంది పేదలకు సొంతింటి కల దూరమయ్యే దుస్థితి వచ్చిందన్నారు. శనివారం మాజీమంత్రి, టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పసుమర్రు, గుదేవారిపాలెంలో జగనన్న కాలనీల్లో జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజారమేష్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకాలనీల పేరిట చిలకలూరిపేటలో కోట్ల అవినీతి జరిగిందన్నారు. మంత్రి రజిని అందినకాడికి దండుకున్నారని ఆయన ఆరోపించారు. ప్లాట్లుగా కేటాయించిన చోట ముళ్లచెట్లు పెరిగి అడవిలా మారడంతో అక్కడ టిడిపి, జనసేన పార్టీల నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఇలాంటి చోట్ల ఎవరైనా ఇల్లు కట్టుకొని ఉండే ధైర్యం చేస్తారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పసుమర్రు, గుదేవారిపాలెం లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలిచ్చి మూడేళ్లు దాటినా కాలనీల అభివృద్ధి ఏదని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. పసుమర్రులో 170 ఎకరాలు, గుదేవారిపాలెంలో 70 ఎకరాలు కలిసి 240 ఎకరాలు సేకరించి 5,500మందికి ఇళ్లస్థలాలు ఇచ్చారన్నారు. అప్పుడే రహదారి పక్కన స్థలాలిస్తే ఎక్కువ ధరకు భూములు సేకరించవలసి ఉంటుందని భావించి ఎక్కడో దూరంగా సేకరించి భారీగా కమీషన్లు దండుకోవడమే వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని ప్రత్తిపాటి మండిపడ్డారు. భూసేకరణలో ఎకరానికి రూ10లక్షలు దోచుకున్నారని వైకాపా నాయకులే హైకోర్టుకు వెళ్లారని ప్రత్తిపాటి



గుర్తుచేశారు. కమీషన్లు కూడా చెక్కులు తీసుకున్నారని డబ్బులు ఇస్తేనే అవి తిరిగిచ్చేలా కాగితాలపై రాయించుకున్న చరిత్ర స్థానిక పెద్దలదని అన్నారు. ఇదంతా స్థానిక మంత్రి విడదల రజిని కనుసన్నలలో, చెప్పుచేతలలో జరిగిందని, రాష్ట్రంలో ఏ మంత్రి, ఏ ఎమ్మెల్యే చేయనంత అవినీతిని ఆమె చేశారని ఆరోపించారు. ప్రతిక్షణం ఆమె ఆలోచన డబ్బు గురించే అని దుయ్యబట్టారు. 5,500 మందికి ఇళ్లస్థలాలు ఇచ్చినవాళ్లు వారందరికి ఇళ్లు ఎందుకు పూర్తిచేసి ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. స్థలాల సేకరణలో కేవలం కమీషన్ల కక్కుర్తితో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. జగనన్న కాలనీల కోసం మొత్తం 68,350 ఎకరాల భూములు కొన్నట్లు నీతి ఆయోగ్‌కు సిఎం జగన్ చెప్పారని, మంత్రివర్గ సమీక్షలో ఏమో 23వేల ఎకరాలు భూములు కొన్నట్లు చూపించారన్నారు. రూ56,108 కోట్లు భూసేకరణ కోసం ఖర్చుచేసినట్లు నీతిఅయోగ్‌కు లెక్కలు చూపారన్నారు. వసతుల కల్పనకు కూడా డబ్బులు వెచ్చించలేదన్నారు. ఇదంతా చూస్తూంటే వైసిపి ఎమ్మెల్యేల దోపిడి కోసం జగనన్న కాలనీలు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది తప్ప పేదవాడికి ఇల్లు కట్టించి ఇద్దామనే చిత్తశుద్ధి కనిపించడంలేదన్నారు. పేదల ఇళ్లపేరుతో ఇలా దోచుకోవడానికి సిగ్గుగా అనిపించడంలేదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. లబ్దిదారులంతా భద్రంగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి అప్పగించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 4,500 టిడ్కో ఇళ్లను ఎందుకు ఇవ్వటంలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఇళ్లను అప్పగించకపోవడంవలన అద్దెలు, వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన సమన్వకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల పేరిట వైసిపి నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీల్లో ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా అడవితా మార్చేశారని రాజారమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర టిడిపి నాయకులు శేఖర్, కరిముల్లా, రూరల్ మండలం అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, జనసేన రూరల్ మండలం అధ్యక్షులు పఠాన్ ఖాదర్ భాషా, మునీర్‌హసన్, శివశంకర్, మరియు పసుమర్రు గ్రామ నాయకులు, టిడిపి పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## 'టిడిపి-జనసేన సర్కారుతోనే పేదల జీవితాల్లో వెలుగులు'

నాదెండ్ల,నవంబర్18,ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన సర్కారుతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తామని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని గణపవరం గ్రామంలో టిడిపి నాయకులు ఎర్పాటుచేసిన బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు



గ్యారెంటీ కార్యక్రమంలో నియో జకవర్గ సమన్వయర్త తోట రాజారమేష్‌తో కలసి 3వ వార్డులో పర్యటించారు. వార్డులో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేకూరే మేనిఫెస్టో గురించి వివరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లడుతూ అభివృద్ధి, సంక్షేమంమేళవింపుగా కూటమి ఉమ్మడి మేనిఫెస్టో సిద్ధమవుతుందన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గొప్పలుచెబుతున్న వైసిసి ప్రభుత్వం క్షేత్రస్దాయిలో కోతలు, వాతలు తప్ప లబ్దిదారులకు చేకూర్చింది ఏమీలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడి సమస్యలకు పరిష్కారం చూపేలా పూర్తిస్దాయి మేనిఫెస్టోను త్వరలో విడుదల చేస్తామని రాజారమేష్ తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు 'ప్రత్తిపాటి' పరామర్శ

చిలకలూరిపేట,నవంబర్18,ప్రభాతవార్త: పట్టణంలో శనివారం ఉదయం పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బొప్పూడి నాగేశ్వరరావుకు చెందిన దుకాణంలో మంటలు చెలరేగి అందులో ఉన్న విలువైన కలప, ఉడ్‌వర్క్ డిజైన్లు, యంత్ర సామాగ్రి తదితర వసువులు



ఆగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్దలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అగ్నిప్రమాదం జరిగిన షాపును పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు బొప్పూడి నాగేశ్వరరావును పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కొనసాగుతున్న అన్నక్యాంటీన్లు



చిలకలూరిపేట, నవంబర్ 18,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ల సేవలు నిర్వరామంగా కొనసాగుతున్నాయి. అన్నక్యాంటిన్ ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. శనివారం కళా మందిర్ సెంటర్‌లో అన్నక్యాంటిన్ ద్వారా 650మందికి భోజనాలు సరఫరా చేశారు. అన్నక్యాంటిన్ వద్ద టిడిపి నాయకులు, కార్య కర్తలు స్వచ్చందంగా సేవలు అంది స్తున్నారు. ఈ కార్యక్రమం లో తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని తమ సేవలు అందించారు.

## నెట్‌బాల్ పోటీల్లో జిల్లాకుపేరు తీసుకురావాలి :మహంతి

చిలకలూరిపేట,నవంబర్18,ప్రభాతవార్త: రాష్ట్ర స్కూల్‌గేమ్స్ నెట్‌బాల్ పోటీలలో పాల్గొని మన జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎయంజి డైరక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతివిద్యార్దులను కోరారు. శనివారం ఎయంజి క్రీడా ప్రాంగణంలో గత 5రోజులుగా ఉమ్మడి గుంటూరుజిల్లా నెట్‌బాల్ కోచింగ్ క్యాంపు అండర్ 14 బాలికల అండర్ 19 బాల, బాలికల శిక్షణ కార్యక్రమాలు ముగిసాయి.



శిక్షణా ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి పాల్గొని ఉమ్మడి గుంటూరు జిల్లా నేటినుండి ఎన్టీఆర్ జిల్లా స్టెల్లా కాలెజిలో జరిగే పోటీలో పాల్గొని జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్దులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎయంజి సిఏఓ మాసిలా మణి, ప్రధానోపాధ్యాయులు కె కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, జిల్లా టీం కోచ్ వెంకటేశ్వరరావు, శారదా హైస్కూల్ మేనెజర్ నాగమణి, జడ్సీ హైస్కూల్ అలాగే 19 కోచ్ కోటేశ్వరరావు, ఇంటెల్ స్కూల్ పేరేచర్ల మేనెజర్ శ్యాంకుమార్ మోడరన్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చలేని అసమర్ధ ప్రభుత్వం

వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: గోతులమయంగా మారిన రోడ్లపై గుంతలు పూర్చడం చేతకాని జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులు కడతామని శంకుస్థాపనలు చేయడం ప్రజలను మోస చేయడానికే అని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంలో భాగంగా టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంలో శనివారం వినుకొండ మండలంలోని గాంధీనగర్ ఏనుగుపాలెం రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జిలా ్ల అధ్యక్షులు జీ.వీ, జనసేన సమన్వయ కమిటీ కన్వీనర్ నాగశ్రీనురాయల్‌లు మాట్లాడుతూ ఏనుగుపాలెం రోడ్డుతోపాటు నియోజకవర్గంలో అనేక ఆర్‌అండ్‌బి రాష్ట్ర హైవే రోడ్లు గోతులమయంగా మారి ప్రయాణం నరకయాతనగా మారిందన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ప్రజల ప్రాణాలు తీసే కేంద్రాలుగా ఉన్నాయని విమర్శించారు. రోడ్డు ప్రమాదాలు వల్ల ప్రజల మృతి ముమ్మాటికి వైకాపా హత్యలే అన్నారు. 52 నెలల వైకాపా పాలనలో ఒక్క గుంత



కూడా పూడ్చిన దాఖలాలు లేవన్నారు. గుంతలు పూడ్చలేని జగన్ మూడు రాజధానులు కడతారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాదినేని ఆంజనేయులు, షమీం, జనసేన నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు, తెదేపా నాయకులు ఆయూబ్‌ఖాన్, మక్కెన కొండలు, కర్నాటి వెంకటరెడ్డి, గోవిందరాజులు, ముత్తినేని ఏడుకొండలు, గోరంట్ల హనుమంతరావు, జిల్లా జనసేన లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు, అధికార ప్రతినిధి అభిమన్యు, నాయకులు సాల్మన్‌రాజు, యాదాల వెంకటేష్, వంకాయలపాటి పేరయ్య, వజ్రాల కృష్ణారెడ్డి, వీరగంధం అనంద్, ప్రశాంత్, కిషోర్, గండి కోట మణికంఠ, అడపాల అనిల్, రాజాబాబు, భాస్కర్‌నాయక్, కామిశెట్టి కిషోర్, చిరంజీవి, రమేష్, శ్రీను, శ్యాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## విద్యార్థులకు ఆటల పోటీలు

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఉప్పలపాడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం హైస్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. పిఈటి రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఆటల పోటీలు, వ్యాసరచన



పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పోతురాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి దోహద పడతాయన్నారు. వారోత్సవాల ముగింపు రోజైన 20వ తేదీన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగి పాశం నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన నకరికల్లు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో స్ధానిక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కేసరి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి ఇటువంటి పరీక్షలు



ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను, పేపర్లను చదివి వృద్ధిలోకి రావాలన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు రోజైన 20వతేదీన బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.

## 'డయల్‌యువర్ ఆర్టీసీ డిపిటిఓ' కార్యక్రమం

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలు అందించుటకు ఈ నెల 20వతేదీన డయల్‌యువర్ ఆర్టీసీ డిపిటిఓ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు శనివారం తెలియజేశారు. ప్రయాణికుల సమస్యలు, మెరుగైన సేవల కొరకు 9959225664 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో ఈ నెల 20వతేదీన జరగనున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక సాధికార యాత్ర ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు నరసరావుపేటలో జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని ముఖ్య



నాయకులతో ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు వైకాపా ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకే సామాజిక సాధికార యాత్ర జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నరసరావుపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఫోటో

## సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగస్వామ్యం కావాలి

### - ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుల, మతాలకు అతీతంగా అన్ని తరగతులకు లబ్ది చేకూరేలా సుపరిపాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులు రాజకీయంగా రాణించాలనేది సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని, అందుకు అనుగుణంగానే వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు



కార్యక్రమాలను చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. గతంలో వెల్లంపల్లి శ్రీనివాసరావుకు మంత్రి పదవి, ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ఇచ్చిన గౌరవంగా పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలను స్వేచ్ఛగా చేసుకోగల్గుతున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కె.పి.రంగారావు, ఊరా భాస్కరరావు, మాజేటి సాంబశివరావు, నిడమనూరు సురేంద్ర, కేకే, విఎస్‌పి సాంబశివరావు, కొత్తూరు కిషోర్, దివ్వల రామకృష్ణ, గాదంశెట్టి రామకృష్ణ, జ్ఞానేశ్వర్‌రావు, ఆర్యవైశ్యులు, వ్యాపార సంస్థల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'విజయవాడలో నిరసన దీక్షలను జయప్రదం చేయాలి'

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : కృష్ణా జలాల పున: పంపిణీ నోటిఫికేషన్ రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు ప్రాంతాలను ఆదుకోవాలని నవంబర్ 20, 21 తేదీల్లో విజయవాడలో జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ కోరారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్రంగా అన్యాయం చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పున: పంపిణీపై విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని మన రాష్ట్రంలోని కరువు ప్రాంతాలను ఆదుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో దీక్షలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ చేతకానితనం వల్ల రాష్ట్రం ఇప్పటికి అనేక విధాలుగా నష్టపోయిందన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్.చిన్న జాన్‌సైదా, వెంకటేశ్వర్లు, ఏసోబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది?' కార్యక్రమం



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : సత్తెనపల్లి పట్టణంలో శనివారం గుంతలకు దారేది కార్యక్రమాన్ని టిడిపి, జనసేన పార్టీల నాయకులు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రహదారి సక్రమంగా లేదన్నారు. కనీసం రోడ్లు కూడా బాగు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. వైకాపా పాలన మొత్తం అవినీతి మాత్రమేనని అన్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రహదారులను బాగు చేయాలని ఈ సందర్భంగా మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణమ్మకు 'కన్నా' నివాళి



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : రాజుపాలెం మండలంలోని మొక్కపాడు గ్రామానికి చెందిన పి.అన్నపూర్ణమ్మ చిత్రపటానికి శనివారం మాజీమంత్రి, టిడిపి ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా మొక్కపాడు గ్రామంలో పర్యటించి పార్టీ నాయకులతో మాట్లాడారు. కన్నా వెంట పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ నేతకు పరామర్శ



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : టిడిపి ఇన్‌చార్జి, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మార్పీయస్ నాయకులు అశోక్‌కుమార్‌ను పరామర్శించారు. అశోక్‌కుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రూ.3 లక్షలు విలువైన పురుగు మందులు స్వాధీనం



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : అదిలాబాద్ నుండి సత్తెనపల్లికి అక్రమంగా తరలిస్తున్న రూ.3 లక్షల విలువైన పురుగు మందులను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. 30 కేసుల పురుగు మందులను వంశీ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. హెచ్‌ఎంసి కంపెనీ ప్రతినిధులు, టిడిపి నాయకులు వెంకటేశ్వరరావులు అక్రమ రవాణాను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూరల్ ఎస్.ఐ. అక్రమంగా తరలుతున్న ఆటోను కంటెపూడి వద్ద స్వాధీనం చేసుకున్నారు. కాగా పురుగుమందులను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బిల్లులు లేని మందులను, కల్తీ మందులను అరికట్టాలని టిడిపి నాయకులు అమరేశ్వరరావు, అనీల్, కారసాల కృష్ణారావు, కంటిపూడి, కొమెరపూడి రైతులు కోరారు.

## రీ సర్వే గ్రామాల్లో అధికారుల పర్యటన



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : రీ సర్వే గ్రామాలలో రెవిన్యూ అధికారులు శనివారం పర్యటించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సత్తెనపల్లి మండలంలో రీ సర్వే ఏ విధంగా చేస్తున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చినటువంటి డోర్ నెంబర్ల క్లైమ్స్, 10 కన్నా ఎక్కువ గల ఓటర్ల డోర్ నెంబర్లపై మాట్లాడారు. పెండింగ్ క్లైమ్స్, ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : మండలంలోని రెంటపాళ్ళ గ్రామానికి చెందిన ఖ్యాతిఅక్షర పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని మొల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. లయన్స్‌క్లబ్ కమిటీ ఛైర్మన్ తవిటి భావన్నారాయణ మాట్లాడుతూ కె.శ్రీనివాసరావు గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా మంచి సాంప్రదాయాలను చిన్నతనం నుండే యువత అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు కొండలు, వృద్ధులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబును గెలిపిద్దాం...భవిష్యత్తుని కాపాడుకుందాం'

సత్తెనపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : చంద్రబాబుని గెలిపిద్దాం ...భవిష్యత్తుని కాపాడుకుందామని టిడిపి ఇన్‌ఛార్జి, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని నందిగామ గ్రామంలో శనివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి 'మినీ మేనిఫెస్టోలోని' సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే వాటికి సంబంధించిన ప్రమాణ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం అందుతుందన్నారు. ప్రస్తుత వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారని, అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలని కన్నా లక్ష్మీనారాయణ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, నందిగామ గ్రామ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అఖిలభారత సహకార వారోత్సవాలు



వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో నెహ్రూ జయంతి వారోత్సవాల్లో భాగంగా సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి అధ్యక్షతన నూజెండ్ల సొసైటీ కార్యాలయంలో వారోత్సవాల జెండా ఆవిష్కరించారు. సొసైటీ సీఈవో గంగినేని శ్రీనివాసరావు సహకార సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ సహకార ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్తులు కావాలన్నారు. రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ములకలూరు సర్పంచ్ కంచర్ల బాబు, వైకాపా సీనియర్ నాయకులు జడ్డా రామయ్య అమర ఏడుకొండలు, వంగూరు హమయ్య, గాదె నాగార్జునరెడ్డి, చిట్టి గురవారెడ్డి, కుందూరి హనుమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రులు ఆవిష్కరణ.....



వినుకొండ,నవంబర్18,ప్రభాతవార్త: స్థానిక శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, కమిటీ సభ్యులు, అర్చకులు శ్రవణ్‌కుమార్‌లు తెలియజేశారు. సక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, ట్రెజరర్ కాళ్ళ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లను బాల కార్మిక వ్యవస్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త : బాలకార్మిక వ్యవస్థ నుంచి బాలలకు విముక్తి,పునరావాసం కలి ్పంచడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై డివిజన్,మండల స్థాయి అదికారులతో శనివారం వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ బాపట్లను బాల కార్మిక రహిత జిల్లాగా అభివృద్ధి పదంలో కి తెచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. జాతీయ బాలల సంరక్షణ కమిటి అదేశాల మేరకు జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించాలన్నారు. ఈ నెల 20నుంచి డిసెంబర్ 10వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటి విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు. 14 సంవత్సరాలలోపు చిన్నారులంతా పాఠశాలల్లోనే ఉండాలన్నారు. చిన్నారులు



బడి బయట లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 14నుంచి 18 సంవత్సరాలలోపు కౌమార దశలోని బాల బాలికలు బాల కార్మిక వ్యవస్థకు గురికాకుండా చూడాలన్నారు. నిర్బంధంగా పనిచేయించటం చట్టరితా ్య నిషేదమన్నారు. ప్రమాదకరమైన పరిస్థితులలో బాలలు పనిచేయడం నేరంగా పరిగణించాలన్నారు. తహశీల్దార్‌లు వారి పరిదిలోని మండలాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. అధికారులంతా మానవతా దృక్పదంతో పనిచేయాలని కోరారు.బాల కార్మికులుగా ప్రభావితమయ్యే ప్రాంతాలను ప్రాధమికంగా గుర్తించామన్నారు. బాపట్ల జిల్లాలో అధికంగా పరిశ్రమలు ఉన్న ప్రాంతాలు మార్టూరు,చీరాల,బల్లికురవ,బాపట్ల మండలాలు ఉన్నాయన్నారు. ఇటుక బట్టీల తయారీలో అద్దంకి,కొలూ ్లరు, మండలాలు ఉండగా చేపలు,రొయ్యల హేచరీలు బాపట్ల ,నిజాంపట్నం చీరాలలో ఉన్నాయన్నారు. జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లు వేటపాలెంలో ఉండగా గనులు,క్వారీలు,బల్లికురవ,మార్టురు పత్తి పరిశ్రమలు పర్చూరు.ఇంకోల్లు మండలాలు ,జాతీయ రహదారిపై దాబాలు,పట్టణాలలో హోటళ్లు,షాపులలో తనిఖీలు చేయాలన్నారు.ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారిని గుర్తించి రిస్క్యూతో విముక్తి కల్పిస్తే అటువంటి వారికి తక్షణమే అశ్రయం,పునరావాసం కలి ్పంచడంతో పాటు ఉచితంఆ విద్యా ,వైద్యం,వసతి కలి ్పంచాన్నారు. సమావేశంలో కమిటీ నోడల్ అధికారి డిఆర్‌ఓపి వెంకటరమణ,కార్మిక శాఖ సహాయకార్మిక కమీషనర్ డివి శివప్రసాద్,డిఈవో టివీ రామారావు,మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా,వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎస్ విజయమ్మ,ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె.రాజా దిబోరా,సిడబూ ్ల్యసి సభ్యులు దుర్గభవాణి,తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రంథాలయాలు విజ్ఞాన బాంఢాగారాలు'

బాపట్ల,నవంబర్18,ప్రభాతవార్త : గ్రంధాయాలు విజ్ఞాన బాండాగారాలని గ్రంధాలయాదికారి శివాజిగణేషన్ అన్నారు. స్థానక శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాల్లో బాగ ంగా శనివారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా శివాజిగణేషన్



మాట్లాడుతూ నేటి పోటీ ప్రపచంలో విద్యార్థులు పోటీ పరిక్షలకు గ్రంధాయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్ధినీ,విద్యార్థులకు నిర్వహించిన చత్రలేఖన పోటీలకు న్యాయ నిర్ణేతులుగా డ్రాయింగ్ మాస్టర్ జి.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. విద్యార్థులు,సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవరోజు మంగళగిరి శాఖా గ్రంధాయంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు.ఈపోటీలకు విద్యార్థిని విద్యార్థులు సుమారు 200మంది



పాల్గొన్నారు.కార్యక్రమానికి న్యాయనిరే ్ణతలుగా డివిసే ్క శర్మ, నాగకుమారి వ్యవహరిం చారు. కార్యక్రమానికి గ్రంధాలయ సిబ్బంది ఎం.ఆరోగ్య,పి.కృష్ణ, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ టీచర్స్ నసీమా,సుమతి,నవీన్,వంశీ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## 'దోమలను నిర్మూలించండి'


పొన్నూరు,నవంబరు 18 ప్రభాతవార్త: డ్రైనేజీ బ్లాక్ అవటం వలన దోమల యొక్క లార్వా ఎక్కువగా పెరుగుతుందని, ఈ లార్వా పెరగటం వలన ఆవ దోమలుగా మారి వివిధ రకాల జ్వరములు ప్రబలే అవకాశం ఉందని కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి టి.ఎం.కె



సుబ్బారాయుడు తెలిపారు.శనివారం మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామాన్ని సందర్శించి తగిన సూచనలు చేసారు.ఈ సందర్భంగా సుబ్బారా యుడు మాట్లాడుతూ యుద్ధప్రా తిపదికన మురుగుకాలువలు శుభ్రం చేయించాలని చెప్పారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ప్రభాకరరెడ్డి, రాజునాయక్,పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'విజ్ఞాన్స్‌యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్'

పొన్నూరు,నవంబరు 18 ప్రభాతవార్త: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్‌యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్ మంజూరు అయ్యిందని వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు,మెకానికల్ కాలిబ్రేషన్ ఈఈఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ ఎస్.శివనాగరాజులు సంయుక్తంగా ప్రతిపాదించిన హైబ్రిడ్ ఆటో రిక్షా అనే అంశానికి ప్రముఖ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు



ప్రకటించిందన్నారు.వీరు ప్రతిపాదించిన ఈ పేటెంట్ కు 20 సంవత్సరాల పాటు హక్కులు ఉంటాయన్నారు. ఈ పేటెంట్ వలన హైబ్రిడ్ ఆటో రిక్షాల సహాయంతో దేశంలోని పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో శబ్ద కాలుష్య రహిత రవాణా వ్యవస్థను అందించవచ్చన్నారు.ఈ ఆటో రిక్షా నిర్మాణంలో గణనీయమైన మార్పులు అవసరం లేకుండా ఎలక్ట్రిక్ హైబ్రిడ్ ఆటో రిక్షాను అభివృద్ధి చేయవచ్చన్నారు.తదనంతరం జాతీయ స్థాయి పేటెంట్ పొందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య,వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం అభినందించారు.

## రోడ్లన్నీ గుంతలమయంగా మార్చిన వైకాపా ప్రభుత్వం

### -తెనాలిలో టిడిపి-జనసేన నేతల ఆందోళన

తెనాలి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో రోడ్లను సిఎం జగన్‌రెడ్డి గుంతలమయంగా మార్చారని, టిడిపి-జనసేన నేతలు ధ్వజమెత్తారు. అధ్వానంగా ఉన్న రోడ్ల తీరును,పాలకులు అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే దిశగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు.. శనివారం తెనాలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.. తెనాలి-విజయవాడ మార్గంలో విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్



కళాశాల సమీపంలో అధ్వానంగా ఉన్న రహదారి వద్దకు టిడిపి , జనసేన నాయకులు చేరుకుని రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారులన్నీ సర్వనాశనం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు.. లోకల్ అని చెప్పుకునే నాయకుడు సైతనం రహదారుల సంగతి పట్టించుకోకుండా ట్యాంక్ బండ్ అంటూ కోట్ల రూపాయల జనం సొమ్మును వృద్ధా చేస్తున్నారని దుయ్యబట్టారు. గుంతల మయమైన రహదారులకు ఈ నాలుగున్నరేళ్లలో తట్ట మట్ట వేసిన దాఖలాలు లేవన్నారు.. టిడిపి-జనసేనకు చెందిన నాయకులు, మండల పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ ఆందోళన కార్యక్రమంలోపాల్గొన్నారు.

## తైక్వాండో పట్ల బాలికలు ఆసక్తిపెంచుకోవాలి: ఎమ్మెల్యే శివ

తెనాలి, నవంబర్ 18, ప్రభాతవార్త: మారుతున్న పరిస్థితుల దృష్ట్యా బాలికలు తైక్వాండో క్రీడ పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యేఅన్నాబత్తుని శివకుమార్ సూచించారు.. దేహదారుఢ్యంతోపాటు అనుకోని సంఘటనలు ఎదురైనపుడు ఆత్మరక్షణకు ఈక్రీడ దోహదపడుతుందన్నారు.. శనివారం



జయంతి కళాశాలలో శనివారం జరిగిన తైక్వాండో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎపి ఒలింపిక్ అసోసియేషన్ న్యూ ఆంధ్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వరనయంలో 18,19 తేదీల్లో 41వ సబ్‌జూనియర్ తైక్వాండో పోటీలను నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో స్వర్ణపతకం సాధించిన వారిని, జాతీయ స్థాయిలో నిర్వహించే తైక్వాండో పోటీలకు ఎంపిక చేయటం జరగుతుందని కన్వీనర్ జ్ఞానేశ్వర్‌రావు తెలిపారు.

## రాష్ట్రంలో మార్పు తప్పదు: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, నవంబర్ 18 ప్రభాతవార్తః రాష్ట్రంలోని దుర్మార్గ పాలనకు చరమకాలం వచ్చింది.. మార్పు తప్పదు అని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.



ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిన ఐప్యాక్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని నిర్ణయించుకు న్నారన్నారు. సంక్షేమం పేరుతో వైసీపీ నేతలకు జగన్ డబ్బును దోచి పెడుతున్నారన్నారు. జగన్ ఎమ్మెల్యే లను, మంత్రులను, అధికారులను కూడా నమ్మరన్నారు. రాష్ట్రం, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రాంతీయ పార్టీల వలన కాదన్నారు. ఎన్ని అప్పులు చేసినా అభివృద్ధి సున్నా అన్నారు. మొన్న జరిగిన వరికపూడిశెల ప్రాజెక్ట్ శంకుస్థాపన బూటకమన్నారు. ప్రజలకు దీనిపై ఎటువంటి నమ్మకం లేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయన వెంట షేక్ బాబు ఉన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి'


కారంపూడి, నవంబరు 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలని ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సచివాలయ ఉద్యోగులు, మండల వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలతో జరిగిన సమావేశంలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం గురించి చర్చించారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో డిసెంబరు 15-20 వరకు, మండల స్థాయిలో డిసెంబరు 21 నుండి జనవరి 4 వరకు, జిల్లాస్థాయిలో జనవరి 11-21 వరకు, రాష్ట్ర స్థాయిలో జనవరి 22-26 వరకు పోటీలు జరుగుతాయన్నారు. 15 సంవత్సరాలు నిండినవారు ఎవరైనా ఆటల్లో పాల్గొనవచ్చు. పూర్తి వివరాలకు స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలిచిన వారికి బహుమతులు ఉన్నాయని పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి, మండల క్రీడా కోఆర్డినేటర్ బి.స్వర్ణరాజు తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ పి.వి.సత్యప్రసాద్, ఎంఈఓ కె.కాంతారావు, కారంపూడి మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయ సీహెచ్ రత్తయ్య, మండల సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీలు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులపై దాడి : ఒకరికి గాయాలు

దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త : తమ పొలంలో గొర్రెలు మేపుతున్నారని గొర్రెల కాపరులపై దాడి చేయగా ఒకరికి గాయాలైన సంఘటన అడిగొప్పలలో జరిగింది. కృష్ణాజిల్లా బందర్‌మండలం సత్రవవారిపాలెం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు అడిగొప్పల పరుపుల ఫ్యాక్టరీ సమీపంలో గొర్రెలు మేపుతున్నారు. గ్రామానికి చెందిన పువ్వాడ రామలింగంకు తమ పొలంలో గొర్రెలు మేపుతున్నారనే సమాచారంతో తెలియటంతో అక్కడకి వచ్చి వారిపై వాదనలకు దిగి దాడి చేశాడు. ఈ దాడిలో మాగంటి శివకుమార్‌కు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు దుర్గి ఎస్సై శివ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 'కేసు నమోదులో పోలీసులు పక్షపాతవైఖరి'

దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త : కేసు నమోదులో పోలీసులు పక్షపాతం చూపుతున్నారని టిడిపి నాయకులు ఆరోపించారు. అడిగొప్పలలో గొర్రెల కాపరులపై ముగ్గురు వ్యక్తులు దాడి చేశారని



బాధితుడు ఫిర్యాదు చేస్తే ఒక్కరిపైనే పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారన్నారని టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య ఆరోపిస్తున్నారు. కేవలం వైసిపి సానుబూతి పరులనే ఇద్దరిని వదిలేసి టిడిపి సానుబూతిపరుడు పువ్వాడ రామలింగంపైనే కేసులు నమోదు చేశారన్నారు. ఫిర్యాదు దారులు రాజీ కుదుర్చుకుంటామని ముందుకొస్తున్నా రాజీ కుదుర్చుకోవద్దని బాధితులపై పోలీసులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. సి.ఐ, ఎస్సై కావాలనే రామలింగంపై కేసులు నమోదు చేసి పక్షపాతంగా వ ్యవహరిస్తున్నారు. తమపై ముగ్గురు దాడి చేశారని బాధితులు చెబుతున్నా ఒక ్కరిపై కేసులు నమోదు చేసి ఏమిటంటూ నా ్యయం జరిగేవరకు పోరాడతామన్నారు.

## గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

దుర్గి, నవంబర్ 18, ప్రభాతవార్త : గ్రంథాలయ 56వ జాతీయ వారోత్సవాలలో భాగంగా శనివారం జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పులిబండ్ల వేణుగోపి ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో జూనియర్ విభాగంలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమం, శ్రీహర్ష పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ద్వితీయ, సెక్రెడ్‌హార్ట్



పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానాలలో గెలుపొందారు. సీనియర్స్ విభాగంలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమం, సెక్రెడ్‌హార్ట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, దుర్గిజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయస్థానాన్ని గెలుపొందారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా షేక్ అబ్బాస్, ఎర్రం కొండలు వ్యవహరించారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా రిటైర్డు యంఈఓ శెట్టిపల్లి గోపాల్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మెర్సి, యోబు, శ్రీనివాసరావు, పలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో నేషనల్స్‌కు 14 మంది ఎంపిక

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : తైక్వాండో నేషనల్స్ కు రాష్ట్రస్థాయిలో 14 మంది విద్యార్థులు కాంచన తైక్వాండో అకాడమి నుండి ఎంపికయ్యారని డైరెక్టర్ ముప్పాళ్ళ కాంచన, ముప్పాళ్ల రవిశంకర్‌లు శనివారం తెలియజేశారు. యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్ ్స గుర్తింపబడిన స్టైర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న రేపల్లెలో రాష్ట్రస్థాయి పండుగ పోటీలు



జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 300 మంది తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో తమ అకాడమికి చెందిన 23 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 14 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో బంగారు, రజిత, కాంస్య పథకాలను సాధించారన్నారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 10 వరకు ఢిల్లీలో జరిగే నేషనల్ తైక్వాండో పోటీలలో పాల్గొంటారని కోచ్ ముప్పాళ్ళ రవిశంకర్ తెలియజేశారు.

## 'ముస్లిం భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి'

నకరికల్లు, నవంబర్ 18 ప్రభాతవార్త : పట్టణంలో ముస్లిం సమస్యలు, హాస్టల్, కాలేజీలు, స్కూల్ భవనాలు, ఆటోనగర్, జామియా మసీద్ లాంటి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఎంఐఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి మాట్లాడుతూ నరసరావుపేట మండలంలోని పెదతురకపాలెం గ్రామంలో సుమారు రూ.20 కోట్లతో పాఠశాల, కళాశాల హాస్టల్స్ నిర్మాణానికి పనులను 2018లో ప్రారంభించారని తెలిపారు. అయితే ఇంతవరకు ఆ భవనాలు పూర్తి కాలేదన్నారు. అదే విధంగా ములకలూరు గ్రామంలో ఐటిఐ భవనాలు సైతం పూర్తి కాలేదన్నారు. వరవకట్ట వద్ద ఉన్న జామియా మసీదు నిర్మాణం సైతం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. సద్భావన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను భవన నిర్మాణాలు పూర్తి చేయాలని కోరామన్నారు. ఈ పనులు ప్రారంభం కాకపోతే నిరాహారదీక్షలు నిర్వహిస్తామని ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి, దరియావలి, మౌలాలి, కరిముల్లా, రెడ్‌బాషా, వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, రామకృష్ణ, పూర్ణచంద్రరావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు.

## 'కులగణనను సద్వినియోగం చేసుకోవాలి'

నరసరావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్రంలో కులగణన కార్యక్రమాన్ని బిసిలు సద్వినియోగం చేసుకోవాలని ఏపి బొందిలి సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ శనివారం విజ్ఞప్తి చేశారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 92 సంవత్సరాల తర్వాత కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దీని ద్వారా ఏ కులం వారు ఎంత మంది ఉన్నారో స్పష్టంగా తెలుస్తుందన్నారు. అదే విధంగా 139 కులాలకు 56 కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్య, ఉద్యోగాలలో కులగణన ద్వారా అందరికీ అవకాశాలు ఏర్పడతాయని నాయకులు బొందిలి శ్రీనివాససింగ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఈశ్వర్ కళాశాల విద్యార్థుల పర్యటన

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం పరిశ్రమల సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్, సత్రశాల, టేల్‌పాండ్‌లను సందర్శించారు. ఏఈ ఎం.మహేష్ టేల్‌పాండ్ గురించి, నాగార్జునసాగర్ డ్యామ్ గురించి తెలియజేశారు. హైడ్రో పవర్ ప్లాంట్ జనరేటర్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ పనితీరు, స్విచ్ యార్డు అంశాల గురించి వివరించారు. కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు తరగతి గదులకు, పుస్తకాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఫ్యాక్టికల్‌గా ఆయా అంశాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు టి.వి.చారి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టిడిపి ఆధ్వర్యంలో రహదారుల దుస్థితిపై నిరసన

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా రహదారులపై నిరసన కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు శనివారం నిర్వహించారు. మండలంలోని జొన్నలగడ్డ, ఇస్సపాలెం, సత్తెనపల్లి, గుంటూరు బైపాస్ రోడ్డులలో వారు బైటాయించి తమ ఆందోళనను తెలియజేశారు. నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, మన్నాన్‌షరీఫ్, దుర్గాకుమారి, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, షేక్.అబ్రూఫ్, బెల్లంకొండ అనీల్, వంశీ, మిరియాల సుబ్బమ్మ తదితరులు




కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కనీసం రహదారులను బాగు చేసే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని గుంతల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని వారు ఎద్దేవ చేశారు. ఇతర రాష్ట్రాల వారు ఏపిలో రోడ్ల దుస్థితి గురించి ఎద్దేవ చేస్తున్నారని తెలిపారు. వాహనాలు నడిచే పరిస్థితి లేదన్నారు. తమ పార్టీ నాయకులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, సయ్యద్ జిలానీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంరెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జె.గణేష్‌ప్రసాద్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సెక్రటరీ శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. క్రమశిక్షణతో ముందుకు వెళ్ళాలన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విస్తృతమైన అవకాశాలు బిటెక్ విద్యార్థులకు ఉన్నాయన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.భార్గవ్‌భూషణ్, కె.కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.ఎల్.సురేఖ, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పద్యాలు, క్రీడల పోటీలు

నరసరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త : ఉత్సాహపూరిత వాతావరణంలో 56వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు పద్యాలు, క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ అధ్యక్షత వహించారు. ప్రముఖులు ఈవూరి వెంకటరెడ్డి, రత్నాకరం రాము, స్వర్ణ చిన్నరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో 3,4,5 తరగతుల వారికి మ్యూజికల్ ఛైర్స్ పోటీలను నిర్వహించారు. అదే విధంగా



తెలుగుభాషలోని పద్యాలు, కథలు, సాహిత్యాలు తదితర అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వక్తలు తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజైన 20వతేదీన బహుమతులను అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# బుర్జ్ ఖలీఫా వద్ద 'యానిమల్' గర్జన



రణబీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా వద్ద అద్భుతం సృష్టించింది. దుబాయ్‌లోని ఐకానిక్ బుర్జ్ ఖలీఫా వద్ద జరిగిన లార్జ్‌దెన్ లైఫ్ గ్రాండ్‌ఈవెంట్‌లో బుర్జ్ ఖలీఫాపై యానిమల్ స్పెషల్ కట్‌ను ప్రదర్శించారు.. రణబీర్ కపూర్, బాబీ డియోల్‌తో పాటు నిర్మాత భూషణ కుమార్ వేదికపై సందడి చేశారు. ఈ అద్భుతాన్ని చూడటానికి పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చారు.. సహనిర్మాతలు శివ చనన, ప్రణయ్‌రెడ్డి వంగా కూడ ఈగ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్నా రు. ఇటీవలే ఈచిత్రం మాన్‌హాటన్ ఐకానిక్ టైమ్స్ స్వ్కేర్‌లో సందడి చేసింది.. అక్కడి డిజిటల్ బిల్‌బోర్డ్‌లపై ప్రదర్శించిన టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో యానిమల్ గ్లోబల్ దృష్టిని ఆకర్షించింది. తాజాగా బుర్జ్ ఖలీఫా ఈవెంట్ యానిమల్ గ్రాండియర్‌కు ప్రతీకగా నిలుస్తూ లార్జన్ దేన్ లైఫ్ నెరేటివ్‌కు సరైన కాన్వాస్‌ను అందించి సినిమా కోసం మరింత ఎక్స యిటింగ్‌గా ఎదురు చూసేలా చేసింది. యానిమల్‌లో రణబీర్‌కపూర్, బాబీ డియోల్, రష్మిక మందన్న, అనిల్‌కపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. భూషణ్ కుమార్ టి.సిరీస్, మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్, యానిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు.. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ని అందించే ఈ క్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# శరవేగంగా గోపీచంద్, శ్రీనువైట్ల ప్రాజెక్టు....



టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ హీరోగా ఇపుడు చిత్రాలుచేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రాల్లో టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో స్టార్ట్ చేసిన ప్రాజెక్టు కూడా ఒకటి . కొన్నాళ్ల క్రితమే అనౌన్స మెంట్ చేసిన ఈచిత్రంతో శ్రీను వైట్ల చాలా కాలం తర్వాత బౌన్స్ బ్లాక్ ఇవ్వబోతుండగా, గోపీచంద్ కెరీర్‌లో 32వ చిత్రమిది.. తాజా అప్‌డేట్ ఒకటి వచ్చింది. షూటింగ్ ఇపుడు ఫుల్‌స్వింగ్‌లో కంప్లీట్ అవుతోంది.. మేకర్స్ ప్రస్తుతం గోవాలోషూటిగ్ జరుపుతున్నారు. కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. దీంతో ఈసినిమా ఎలాంటి గ్యాప్‌లేకుండా ప్లానింగ్‌ప్రకారం సాగుతోందనితెలిసింది..చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రాల స్టూడియోస్ నిర్మిస్తోంది.



**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడినిర్మించారు. నవంబర్ 24న ఈచిత్రం విడుదల అవుతున్న సందర్భంగా రాహుల్ విజయ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## నేను తిరిగి కోలుకునేదాకా 4 నెలలు వెయిట్ చేశారు.

# జిఎ2 పిక్చర్స్ గొప్పతనం అలాంటిది..

మంచి కథ కోసం చూస్తున్న సమయంలో గీతా ఆర్ట్స్ నుంచి కాల్ రావటంతో ఆశ్చర్యపోయాను.గీతా ఆర్ట్స ఆఫీసుకు వెళ్లేవరకు కూడ నమ్మకం కలగలేదు. నాలాంటి అప్ కమింగ్ యాక్టర్‌కి అవకాశం రావటం అదృష్టంగా భావిస్తా.. నయట్టు చిత్రంలో మంచి పాయింట్ మాత్రమే తీసుకని మిగతాదంతా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశారు. శ్రీకాకుళంలో ఉన్న కోటబొమ్మాళి అనే ఊరిలో ఉన్న పోలీసు స్టేషన్‌లో ఏం జరిగిందనేది మెయిన్‌కాన్సెప్ట్.. కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను.. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్ గారు కన్పిస్తారు.. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఇందులో చూడొచ్చు.. బయట జరుగుతుంది మాత్రమే చూపించాము.. తేజ మార్ని క్లారిటీ ఉన్న దర్శకుడు. ప్రతి ఒకనకరి నుంచి దిబెస్ట్ రాబట్టు కున్నారు.. స్క్రీన్‌ప్లే రేసీగా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. చివరి అరగంట చాలా ఎమోషనల్‌గా కూడ ఉంటుంది.. శ్రీకాంత్‌గారు అమేజింగ్ హ్యూమన్ బీయింగ్... ప్రతిఒక్కరితోనూ కలిసిపోతారు.. మళ్లీమళ్లీ ఆయనతో కలిసి పనిచేయాలని అన్పిస్తుంది.. వరలక్ష్మీశరత్‌కుమార్ గారు సెట్‌లో చాలా చిల్‌గా ఉంటారు. ఆమెచలా పెర్ఫా ర్మర్..లింగిడి. లింగిడి పాటకు ఇంత హ్యూజ్ రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. ఈ పాటవల్లే సినిమాకు మరింత బజ్ వచ్చింది. యూనిక్ పాయింట్‌తో బ్యూటిఫుల్ ఎమోషన్స్‌తో రాబోతున్న కోట బొమ్మాళి పిఎస్ చిత్రం ప్రతిఒక్కరికీ నచ్చుతుంది.. ఇక గీతా ఆర్ట్స్‌లో నాన్నగారు అసిస్టెంట్ ఫైటర్‌గా, ఫైట్‌మాస్టర్‌గా వర్క్‌చేశారు . అదే సంస్థలో నేను హీరోగా చేయటం ఆయన హ్యాపీగా ఫీల య్యా రు.. నాకు కూడ ఇది గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ లాం టిది. షూటింగ్ మొదలైన వారం రోజులకే నా కాలు ఫ్రాక్చర్ అవటంతో ఈ ప్రాజెక్టు నుంచి నన్ను తప్పిస్తారనుకున్నా..కానీ బన్నీవాస్ గారు విద్యాగారు అలా చేయలేదు.. నేను తిరిగి కోలుకునే వరకు నాలుగు నెలలు వెయిట్ చేయటం వాళ్లగొప్పతనం .ఇలాంటి సంస్థలో సినిమా చేయటం చాలా హెల్తీగా ఉంటుంది.. ఈసినిమా నా కెరీర్‌కు చాలా ప్లస్ అవుతుందని అనుకుం టున్నా... లీడ్‌గానే కాకుండా మంచి పాత్ర దొరికితే ఎలాంటి క్యారెక్టర్ చేయటానికి అయినా సిద్ధంగా ఉన్నా.. ప్రస్తుతం ఆర్యా సంస్థలో ఒక రియాల్టీషో చేస్తున్నా.







## ఇంటర్నెట్‌లో మెరుపులు

వైవిధ్యమైన పాత్రలకు పేరొందిన శ్రుతిహాసన్ ఇటీవల ఒక సంచలన ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌లో ఉరుములు, మెరుపులు కురిపించింది. అందరి దృష్టిని ఆకర్షించింది.. ఆమె ఆన్‌స్క్రీన్ వ్యక్తిత్వానికి మించి, ఆమె ఇటీవల వరుస ఫొటోషూట్లు అసమానమైన ఆకర్షణ, గాంభీర్యాన్ని చాటాయి.. వంపులు తిరిగిన శరీరాకృతిని నొక్కిచెప్పే నల్లటి దుస్తులు ధరించి కాదనలేని మననోజ్ఞతను ప్రదర్శించింది.. ఫుల్‌స్లీవ్స్, క్రాస్ నెగక్‌తో ఆమె ఎంచుకున్న వస్త్రధరణ అధునాతనను తెలియజేసింది. నిండైన పొడవాటిజుట్టు మరింత ఆకర్షణగా నిలిచింది. అందేకాదు ఆమె కెమెరా కోసం చూసిన చూపుల తీవ్రత నిండైన రాజసాన్ని గుర్తుచేసేలా ఉంటూ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేశాయి.

# 'పర్‌ఫ్యూమ్'కు పెద్ద విజయం అందించాలి: చంద్రబోస్

స్మెల్ బేస్డ్ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్‌తో పర్‌ఫ్యూమ్ అనే చిత్రం రాబోతోంది.. శ్రీమాన్ మూవీస్ ప్రెజెంట్స్, మిత్ర మూవీ మేకర్స్, ఫరెవర్ ఫ్రెండ్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో చేనాగ్, ప్రాచీ థాకర్ జంటగా నటించారు. జెడి స్వామి దర్శకత్వంలో తెరకెక్కగా, జె.సుధాకర్ , శివ.బి, రాజీవ్‌కుమార్ బి. లావురి శ్రీనివాస్, రాజేంద్ర కనుకుంట్ల, శ్రీధర్ అక్కినేని (అమెరికా) సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అజయ్ సంగీతం అందిస్తునానరు. ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా సినిమ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా నిర్వహించారు.. ఈ క్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌ను యూనిట్ ఘనంగా సత్కరించింది.. అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.విష్ణుమూర్తి, ఐఆర్ఎస్ మురళీ మోహన్, గ్రీన్ హార్స్ కంపెనీ అధినేత ప్రవీణ్‌రెడ్డి, ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ, నేను ఇప్పటి వరకు 3700 పాటలు రాశానని,



ఈ రోజు నా గురించి , నా మీద పాట రాశారు. పాడారుఅన్నారు. నాకు బహుమతిగా ఈ పాటను ఇచ్చిన టీంకు థాంక్స్ అన్నారు. ఆస్కార్ వచ్చిన ఆ మూమెంట్‌ను మళ్లీ చూడటంతో ఎమోషనల్ అయ్యానని అన్నారు. జెడి ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని, నేను రాసిన పాటకు ఎంతో చక్కటి బాణీలను అజయ్ అందించారని అన్నారు.. కెమెరామెన్ అద్భుతంగా తీశారని అన్నారు. ఇందులో ఓ పాటకు కొరియోగ్రఫీ చేసిన నా సతీమణి సుచిత్రకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో హీరో చేనాగ్ మాట్లాడుతూ,రెండేళ్ల క్రితం జేడీ నాయకు ఈ పర్‌ఫ్యూమ్ ఐడియా చెప్పారన్నారు. చాలా మంది దగ్గరకు వెళ్లామని కానీ కొంత మందికి ఈ కథ అర్థంకాలేదన్నారు. చివరకు ఈ క్యారెక్టర్‌ను నేనేచేశానని అన్నారు. రావూరి శ్రీనివాస్, శివ, సుధాకర్, రాజీవ్, రాజేంద్ర అన్న ఇలా అందరూ నన్ను ముందుకు నడిపారని అన్నారు. కార్యక్రమంలో అవసరాల శ్రీనివాస్, డాక్టర్ జెడి స్వామి, సంగీత దర్శకుడు, బీమ్స్ సిసిరోలియో, హీరోయిన్ ప్రాచీ థాకర్, సంగీత దర్శకుడు అజయ్, కెమరామెన్ మహేష్ తదితరులు మాట్లాడారు.

# ట్రైలర్‌తోనే 'సౌండ్ పార్టీ' రీసౌండ్

ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్‌ను ముందే చెప్పేస్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్‌తో ఇప్పటికే టాలీవుడ్‌లో మంచి బజ్ క్రియేట్ చేసి సౌండ్ పార్టీ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రెండున్న నిముషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుంచి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచ్ డైలాగులతో ఆకట్టుకుం టోంది.. ముఖ్యంగా హీరో వీజే సన్నీ, శివన్నారాయణకు మధ్య వచ్చే డైలాగులు క్రేజీగా ఉంటూ యూత్‌ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచునతునకే ప్రస్తుతం యూత్ అంతా జియో.. ఓయో మీదే నడుస్తోంది.. అంటూశివన్నారాయణ చెప్పిన డైలాగ్ వీరితోపాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృథ్వీ, ఇంకా టాలీవుడ్ కమెడియన్లు కన్పించారు.. మోహిత్ రెహమానికి మ్యూజిక్ అందించారు. ఫుల్ మూన్‌మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. .జయశంకర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి సంజయ్‌శేరి దర్శకుడు.. ఈనెల24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



# రజనీకాంత్ 'ముత్తు' రీరిలీజ్ డేట్

ఇపుడంతా 4కె రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. అప్పట్లో ప్రేక్షకాదరణ పొందిన సినిమాలను హీరోల పుట్టినరోజులకు, సినిమా యానివర్స రీలకు అభిమానులు రీరిలీజ్ చేస్తూ పెద్దఎత్తున సందడి చేస్తున్నారు. ఈనేపథ్యంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన ముత్తు సినిమాను మళ్లీ విడుదల చేస్తున్నారు.. ఆయన అభిమానులు డిసెంబర్ 12న ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ముత్తు చిత్రాన్ని డిసెంబర్ 2న గ్రాండ్‌గా విడు దల చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ, కర్ణాటక నాలుగు ప్రాంతా ల్లోని వేలాది థియేటర్లలో బ్రహ్మాండంగా ముత్తు చిత్రం విడుదలకు సిద్ధం అయ్యింది... తమిళ తలైవా సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో సూపర్‌హిట్ చిత్రాల్లో ముత్తు మొదటి వరుసలో ఉంటుంది. కెఎస్ రవికుమార్ దర్శకత్వంలో 1995లో విడుదలైన ముత్తులో రజనీకాంత్ సరసన మీనా హీరోయిన్‌గా నటించింది. ఎఆర్ రెహమాన్ సంగీత సారధ్యంలో అద్భుతమైన పాటలు నేటికీ శ్రోతలను,తలైవా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.. అక్టోబర్ 23, 1995న విడుదలైన ఈ చిత్రం ఆనాడు సూపర్‌హిట్ చిత్రంగా నిలవటమే కాకుండా బాక్సా ఫీసు కలెక్షన్లతో పిక్ చేసింది.. తమిళనాడులోని చాలా థియేటర్లలో 176 రోజులు ఆడి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.. మన దగ్గర సంచలనం సృష్టించిన ముత్తు 1998లో జపనీస్ భాషల్లో విడులదై సంచలన విజయం అందుకోవటమే కాకుండా దాదాపు 400 మిలియన్ యన్లను రాబట్టింది..దీంతో రజనీకాంత్ జపాన్‌లోకూడ వీరాభిమానులను సంపాదించుకున్నారు ఇక ఈచిత్రం డిసెంబర్ 2న రీరిలీజ్ అవుతుండటంతో ఆయన అభిమానులు పండుగ చేసుకుంటున్నారు.



# 'దిల్'రాజుచే జయం రవి 'సైరన్' టీజర్ రిలీజ్

'జయం' రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైరన్.. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుజాత విజయ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొందిందిస్తున్నారు. అంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈసినిమా టీజర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ దిల్‌రాజువిడుదల చేవారు. కోలీవుడ్‌లో వరుస విజయాలతో సెన్సేషన్‌క్రియేట్ చేస్తున్న జయం రవి మరోసారి సైరన్ వంటి డిఫరెంట్ చిత్రంతో రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లోకన్పించనున్నారు. సైరన్‌సినిమాపై అనౌన్స మెంట్ రోజు నుంచి అంచనాలు పెరుగుతున్నాయి.. సైరన్‌తో వెళ్లే అంబులెన్‌న, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ఖైదీగా కన్పించటం క్యూరియాసిటీని పెంచాయి.. పెరోల్‌పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్‌ను రివీల్ చేశారు మేకర్స్.. ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే



కథనుచూపించారు. ఖైదీ పాత్రలో జయం రవి నటిస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ పాత్రలోకీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలోడ్రామా, ట్విస్టులు చూస్తుంటే అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ప్రముఖరైటర్ భాగ్యరాజ్ సైరన్‌చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కాంబినేషన్‌లో ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందిస్తు న్నారు. జయం రవి తన కెరీర్‌లో ఇప్పటి వరకు చేయని విధంగా రెండు డిఫరెంట్ షేడ్స్‌తో మెప్పించబోతున్నారు. అలాగే జయం రవి సరసన కీర్తిసురేష్ తొలిసారిగా నటించారు. యోగిబాబు తనదైన కామెడీ పంచులతో నవ్వించటానికి సిద్ధమవుతున్నారు.. విలక్షణ నటుడు, దర్శకుడు సముద్రఖని ఇందులో కీలకపాత్రలో నటిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ముగింపుదశకు చేరుకున్నాయి.. త్వరలోనే సినిమా ట్రైలర్, ఆడియో, మూవీ రిలీజన డేట్‌కు సంబంధించిన వివరాలను మేకర్స్ తెలియ జేయనున్నారు.

# సత్యదేవ్ మూవీ 'జీబ్రా' షూటింగ్ కంప్లీట్

టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ జీబ్రా... పద్మజ ఫిలింస్ ప్రై.లి , ఓల్డ్ టౌన్‌పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్‌రెడ్డి, ఎస్.పద్మజ, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిసునతన్న ఈచిత్రంలోప్రియా భవానీ శంకర్. జెన్నిఫసర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటులు సత్యరాజ్, సునీల్, గరుడ రామ్, రామరాజు ఇతరకీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఇదివవరకు ఎన్నడూ చూడని అర్థికనేరాల నేపథ్యంలో యదార్థ సంఘటనల



స్ఫూర్తితో రూపొందు తున్న ఈచిత్రం తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా సత్యదేవ్, డాలీ ధనంజయ తోపాటు యూనిట్ కేక్ కట్‌చేసి వ్రాప్‌అప్ పార్టీని సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పటికే ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణు లు పనిచేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. శ్రీలక్ష్మి సహనిర్మాతగా వ్యవహరిస్తు న్నారు. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీభాషల్లో పాన్‌ఇంఇయా గా విడుదల కానుంది..

Ref.C1/197/2023, dt. 16-11-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢీ ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, కొత్తూరు గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇళ్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములనుప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢీ ప్రకటన**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ప్రయోజనమునకై అనగా ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : **ఏలూరు** మండలం : **వేలేరుపాడు** గ్రామం : **కొత్తూరు**

| వరుస సంఖ్య | రి.స ర్వే. నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి / భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడము లు | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | — | 5-37 | నెమలి కుమారి భర్త శ్యామ్ | పుంజ | రోడ్డు | సున్నం నాగరాజు | సి సి రోడ్ | పంచాయతీ ఆఫీస్ | ఏసి షీట్ హౌస్, కిరాణా షాప్, మరుగు దొడ్డి | జామ -1, రేగి -1, మామిడి-2, చింత-1 |
| 2 | గ్రామ కంఠం | — | 2-78/1 | సున్నం నాగరాజు తండ్రి వీరయ్య | పుంజ | నెమలి కుమారి | గుర్రం బాబ్జీ | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | మామిడి-2 |
| 3 | గ్రామ కంఠం | — | 2-78/1 | సున్నం మహాలక్ష్మి భర్త నాగ రాజు | పుంజ | దారి | కారం విజయ | దారి | సి.సి. రోడ్డు | ఆటాకు ఇల్లు, ఫుడ్ స్టోరేజ్ రూమ్, మరుగు దొడ్డి | జామ-2 |
| 4 | గ్రామ కంఠం | — | 4-41 | నందికొండ ఉమా మహేశ్వరరావు తండ్రి పుల్లయ్య | పుంజ | సున్నం నాగరాజు | ఖాళీ స్థలం | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు | బొప్పాయి -3, జామ-1 |
| 5 | గ్రామ కంఠం | — | 3-54 | గుర్రాల వేణి భర్త బాబ్జీ | పుంజ | పెరికంటి ఉమా | అంగన్వాడి కేంద్రం | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | — |
| 6 | గ్రామ కంఠం | — | — | అంగన్వాడీ కేంద్రం | పుంజ | గుర్రం వేణి | దారి | సి సి రోడ్ | పంట కాలువ | ఆర్ సిసి బిల్డింగ్ | — |
| 7 | గ్రామ కంఠం | — | 3-53 | ముద్రిక మణి D/o బెంజిమన్ | పుంజ | అంగన్వాడి కేంద్రం | దారి | సి సి రోడ్ | పంట కాలువ | ఆర్ సిసి బిల్డింగ్, మరుగు దొడ్డి | అరటి -10, బొప్పాయి -3, జామ-1, మామిడి-1 |
| 8 | గ్రామ కంఠం | — | 5-43 | కొమరం ముత్తమ్మ భర్త గంగరాజు | పుంజ | కణితి రమేష్ | కణితి దీపిక | సోడే ధర్మయ్య | తెల్లం మహాలక్ష్మి | ఆటాకు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | సీతా ఫలం-1, నిమ్మ-1 |
| 9 | గ్రామ కంఠం | — | 5-43 | గుబ్బల సత్యనారాయణ తండ్రి కృపాకర్ | పుంజ | దారి | చిచ్చడి యశోద | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు | జామ-1, బత్తాయి -1, మామిడి-3, సీతా ఫలం-3, వేప-1, నిమ్మ-1, చింత-1 |
| 10 | గ్రామ కంఠం | — | 5-44 | చిచ్చడి యశోద భర్త పండయ్య | పుంజ | గుబ్బల సత్యనారాయణ | కంకరాజుల గంగరాజు | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | మామిడి-2, జామ-1, నిమ్మ-2, ఎర్ర చందనం -5 |
| 11 | గ్రామ కంఠం | — | 5-45 | కంకరాజుల గంగరాజు తండ్రి పుల్లయ్య | పుంజ | కంకరాజుల రాజకుమార్ | దారి | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | రావి -1, గనుగా -1, సీతా ఫలం-1 |
| 12 | గ్రామ కంఠం | — | 5-45 | కంకరాజుల రాజ్ కుమార్ తండ్రి గంగ రాజు | పుంజ | చిచాడియ శోద | కంకరాజుల గంగరాజు | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | మామిడి-4, కొబ్బరి-1, సపోటా-1 |
| 13 | గ్రామ కంఠం | — | 5-46 | కెరం సిరిమయ్య తండ్రి కన్నయ్య | పుంజ | దారి | దారి | దారి | సి.సి. రోడ్డు | ఆటాకు ఇల్లు, వెదురు గోడలు, ఆటాకు వంట పాక, మరుగు దొడ్డి | చింత -1, నిమ్మ-2, జామ, కరివేపాకు -1, సీతా ఫలం-1 |
| 14 | గ్రామ కంఠం | — | 5-47 | కూరం వెంకయ్య తండ్రి రాముడు | పుంజ | పొలం | పొలం | దారి | పొలం | ఆటాకు ఇల్లు, వంట పాక | ఈడి -4 |
| 15 | గ్రామ కంఠం | — | 5-47 | కూరం మంగరాజు తండ్రి లక్ష్మయ్య | పుంజ | కురం సింగప్ప | దెయ్యాల సత్యనారాయణ | సి సి రోడ్ | దారి | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | బాదం -2, సీతా ఫలం -1, జామ-1, మామిడి -1 |
| 16 | గ్రామ కంఠం | — | 5-48 | దెయ్యాల సత్యనారాయణ తండ్రి ముక్కి రామయ్య | పుంజ | కురం మంగరాజు | మడివి రాములమ్మ | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్ | జమాయిల్-2, మామిడి-1, సీతా ఫలం-4, జామ-1, నిమ్మ-1 |
| 17 | గ్రామ కంఠం | — | 5-26 | మడివి రాములమ్మ భర్త దుర్గ రావు | పుంజ | దెయ్యాల సత్యనారాయణ | కుప్పల సత్తిబాబు | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు మరుగు దొడ్డి | సీతా ఫలం -3, మునగ -1, జామ-2, చింత-1 |
| 18 | గ్రామ కంఠం | — | 5-49 | కుప్పెన సత్తిబాబు తండ్రి రాజులు | పుంజ | మడివి రాములమ్మ | జల్లి ముత్తేష్ | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు మరుగు దొడ్డి | మామిడి-2, ఈడి -1, చింత-1, సీతా ఫలం-1 |
| 19 | గ్రామ కంఠం<br>గ్రామ కంఠం | — | 5-49 | కుప్పెన రామమ్మ భర్త రాజులు<br>కుప్పెన రాజా తండ్రి సత్తి బాబు | పుంజ | మడివి రాములు | కుప్పెన సత్తిబాబు | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు | — |
| 20 | గ్రామ కంఠం | — | 5-50 | జల్లి ముత్తేష్ తండ్రి వెంకప్పు | పుంజ | కుప్పెన సత్తిబాబు | పండా చంద్ర రావు | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, ఏసి షీట్ హౌస్, పశువుల పాక, మరుగు దొడ్డి | సీతా ఫలం -2, నిమ్మ-1, పనస -1, మామిడి-1 |
| 21 | గ్రామ కంఠం | — | 5-51 | పండ చంద్రరావు తండ్రి అర్జున్ | పుంజ | జాలి ముత్తేష్ | పైద గంగులు | సి సి రోడ్ | పంట కాలువ | ఏస్ షీట్ హౌస్, మరుగు దొడ్డి | సీతా ఫలం-2 |
| 22 | గ్రామ కంఠం | — | 5-52 | పైదా గంగులు తండ్రి వెంకయ్య | పుంజ | పండ చంద్రరావు | పైద కన్నమ్మ | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | మామిడి-1 |
| 23 | గ్రామ కంఠం | — | 5-53 | పైదా కన్నమ్మ భర్త వెంకయ్య | పుంజ | పైద గంగులు | దారి వాటర్ ట్యాంక్ | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, పశువుల పాక | — |
| 24 | గ్రామ కంఠం | — | 5-40/a | పూరేం లక్ష్మి భర్త బుచ్చి రాజు | పుంజ | దారి వాటర్ ట్యాంక్ | పండా లింగమ్మ | సి సి రోడ్ | పంట కాలువ | ఆర్ సిసి బిల్డింగ్, మరుగు దొడ్డి | మామిడి -4, కొబ్బరి -2, నిమ్మ-1, జామ-1 |
| 25 | గ్రామ కంఠం | — | 5-40/a | పండ లింగమ్మ భర్త ముత్యాలు | పుంజ | పూనెం లక్ష్మి | కుంజా సత్తిబాబు | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్ | — |
| 26 | గ్రామ కంఠం | — | 5-54 | కుంజ సత్తిబాబు తండ్రి రాముడు | పుంజ | పండ లింగమ్మ | కారటం జోగారావు | సి సి రోడ్ | పంట కాలువ | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | మామిడి-4, నిమ్మ-1, జేలుగా -1, పనస -1 |
| 27 | గ్రామ కంఠం | — | 5-63 | కరటం జోగారావు తండ్రి సిరియప్ప | పుంజ | కుంజ సత్తిబాబు | యంపెల మధు | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు | జామ-2, వేప-1, చింత-2, మామిడి-1 |
| 28 | గ్రామ కంఠం | — | 5-58 | ఎంపెల మధు తండ్రి సూరయ్య | పుంజ | కారటం జోగారావు | పాయం కృష్ణ మూర్తి | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | మామిడి -1, బత్తాయి -2, సీతా ఫలం-2 |
| 29 | గ్రామ కంఠం | — | 5-60 | పాయం కృష్ణమూర్తి తండ్రి చంద్రయ్య | పుంజ | ఎమ్మెల మధు | పాయం చంద్ర య్య | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు | కొబ్బరి -2, మామిడి-5, నిమ్మ -1, చింత -1, వేప -1, సీతా ఫలం -2 |
| 30 | గ్రామ కంఠం | — | 5-61 | పాయం చంద్రయ్య తండ్రి ముత్యాలు | పుంజ | దారి | పొలం | సి సి రోడ్ | పంట కాలువ | ఆటాకు ఇల్లు, మేకల పాక | అరటి -5, జామ-1, మామిడి-1, ఈడి -1 |
| 31 | గ్రామ కంఠం | — | 5-77/a | కరటం లచ్చమ్మ భర్త పండయ్య | పుంజ | కారటం రాముడు | పొలం | పొలం | దారి | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి, పశువుల పాక | కొబ్బరి -1, మామిడి-1, చింత-1, సీతా ఫలం-1, ఈడి-1 |
| 32 | గ్రామ కంఠం | — | 5-65/a | కరటం రాముడు తండ్రి పండయ్య | పుంజ | దారి | కారటం లచ్చమ్మ | పొలం | దారి | ఆటాకు ఇల్లు | బత్తాయి -1, మామిడి -1 |
| 33 | గ్రామ కంఠం | — | 3-96 | కణితి చిన్న రాజు తండ్రి ముత్యాలు | పుంజ | కణితి లక్ష్మణరావు | ఖాళీ స్థలం | దారి | పొలం | ఆటాకు ఇల్లు | చింత-1, మామిడి -1, కొబ్బరి -1 |
| 34 | గ్రామ కంఠం | — | 3-97 | కణితి లక్ష్మణరావు తండ్రి చిన్న రాజులు | పుంజ | బందం లక్ష్మయ్య | కణితి చిన్న రాజులు | పొలం | పొలం | ఆటాకు ఇల్లు | మామిడి -2 |
| 35 | గ్రామ కంఠం | — | 3-96 | కణితి వంశీ తండ్రి చిన్న రాజులు | పుంజ | పైద శేఖర్ | పొలం | దారి | పొలం | ఆటాకు ఇల్లు | — |
| 36 | గ్రామ కంఠం | — | 3-98 | బంధం లక్ష్మయ్య తండ్రి ముత్యాలు | పుంజ | పొలం | కణితి లక్ష్మి నారాయణ | పొలం | పొలం | ఆటాకు ఇల్లు | — |
| 37 | గ్రామ కంఠం | — | 3-94 | కణితి ముత్యాలరావు తండ్రి చిన్న రాజులు | పుంజ | కారటం అప్పారావు | దారి | పొలం | దారి | ఆటాకు ఇల్లు, పశువుల పాక | సీతా ఫలం-1, నిమ్మ-1 |
| 38 | గ్రామ కంఠం | — | 9-95 | కరటం అప్పారావు తండ్రి సిరియప్ప | పుంజ | పొలం | కణితి ముత్యాల రావు | పొలం | దారి | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | అరటి -6 |
| 39 | గ్రామ కంఠం | — | 9-95 | కరటం రామమ్మ భర్త సిరియప్ప | పుంజ | సోడే రాధా | పొలం | పొలం | దారి | ఆటాకు ఇల్లు | మామిడి-2, నిమ్మ-1 |
| 40 | గ్రామ కంఠం | — | 3-90 | కుంజా సుబ్బారావు తండ్రి ముత్యాలు | పుంజ | కుంజా ముత్యాలు | సోడే రాధ | పూనెం నాగేశ్వర రావు | రోడ్డు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | సీతా ఫలం-2, ఈడి -1 |
| 41 | గ్రామ కంఠం | — | 3-89 | కుంజా ముత్యాలు తండ్రి కన్నయ్య | పుంజ | కణితి వెంకయ్య | కుంజా సుబ్బారావు | దారి | రోడ్డు | ఆటాకు ఇల్లు | మామిడి-2 |
| 42 | గ్రామ కంఠం | — | 3-132 | సోడె రాంబాబు తండ్రి లక్ష్మయ్య | పుంజ | పండ బాలరాజు | పూనెం నాగేశ్వరర రావు | గట్టు | దారి | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | ఈడి-4, మామిడి-1, కొబ్బరి-1 |
| 43 | గ్రామ కంఠం | — | 3-88 | కణితి నాగులు తండ్రి మల్లయ్య | పుంజ | కారం సత్తిబాబు | కనితి వెంకయ్య | దారి | రోడ్డు | ఏసి షీట్ హౌస్ | — |
| 44 | గ్రామ కంఠం | — | 3-87 | కరటం సత్తిబాబు తండ్రి బుచ్చియ్య | పుంజ | స్కూల్ | కణితి నాగులు | దారి | రోడ్డు | ఆటాకు ఇల్లు | నిమ్మ-1, మామిడి-2 |
| 45 | గ్రామ కంఠం | — | — | ఎం.పి.పి.స్కూల్ | పుంజ | మాదే లక్ష్మి | కారటం సత్తిబాబు | దారి | రోడ్డు | ఆర్ సిసి బిల్డింగ్ | — |
| 46 | గ్రామ కంఠం | — | 3-85 | పూనెం నాగేశ్వరరావు తండ్రి చిన్న వెంకయ్య | పుంజ | సోడే రాంబాబు | పొలం | గుట్ట | కుంజ సుబ్బారావు | ఆటాకు ఇల్లు మేకల పాక | నిమ్మ-1, సీతా ఫలం-1 |
| 47 | గ్రామ కంఠం | — | 3-86 | పూనెం గంగమ్మ భర్త చిన్న వెంకయ్య | పుంజ | కారటం గౌరీ శంకర్ | స్కూల్ | మాదే లక్ష్మి | రోడ్డు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి, మేకల పాక | సీతా ఫలం-1, నిమ్మ-1, కొబ్బరి-1, అరటి -10 |
| 48 | గ్రామ కంఠం | — | 3-99 | మాదే లక్ష్మి భర్త నీలమయ్య | పుంజ | కుంజ నాగులు | పూనెం గంగమ్మ | దారి | పూనెం గంగమ్మ | ఆర్ సిసి బిల్డింగ్, వంట పాక | నిమ్మ-1, దానిమ్మ -1, జామ-1 |
| 49 | గ్రామ కంఠం | — | 3-8/a | పండ సుబ్బమ్మ భర్త లక్ష్మయ్య | పుంజ | ఖాళీ స్థలం | కారటం వెంకటేష్ | గుట్ట | దారి | ఆటాకు ఇల్లు | పనస -1, ఈడి-3 |
| 50 | గ్రామ కంఠం | — | 3-100 | కుంజా నాగులు తండ్రి కన్నయ్య | పుంజ | కరం లక్ష్మి | మాదే లక్ష్మి | దారి | కటం బ్రహ్మయ్య | ఆటాకు ఇల్లు | — |
| 51 | గ్రామ కంఠం | — | 3-35 | కరటం బ్రహ్మయ్య తండ్రి సిరియప్ప | పుంజ | కరం లక్ష్మి | కారటం గౌరీ శంకర్ | కుంజా నాగులు | రోడ్డు | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | — |
| 52 | గ్రామ కంఠం | — | 3-35 | కరటం గౌరీ శంకర్ తండ్రి బ్రహ్మయ్య | పుంజ | కారం బ్రహ్మయ్య | పూనెం గంగమ్మ | కుంజా నాగులు | రోడ్డు | ఆటాకు ఇల్లు | — |
| 53 | గ్రామ కంఠం | — | 3-83 | కారం లక్ష్మి భర్త రాజా రావు | పుంజ | సోడి రాజారావు | కుంజా నాగులు | దారి | రోడ్డు | ఆటాకు ఇల్లు | జామ-1 |
| 54 | గ్రామ కంఠం | — | 3-129 | పండ మారయ్య తండ్రి కన్నయ్య | పుంజ | కారం లక్ష్మి | ఖాళీ స్థలం | గుట్ట | దారి | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | జామ-2, నిమ్మ-1, మామిడి-2, అరటి -3 |
| 55 | గ్రామ కంఠం | — | 3-81 | సోడే భీమయ్య తండ్రి బోజ్జి | పుంజ | కారటం బయమ్మ | కారం లక్ష్మి | సోడే రాజారావు | రోడ్డు | ఆటాకు ఇల్లు | జామ-1 |
| 56 | గ్రామ కంఠం | — | 3-82 | సోడే రాజారావు తండ్రి భీముడు | పుంజ | కారటం బయమ్మ | కారం లక్ష్మి | దారి | సోడే భీముడు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | పనస-1, మామిడి-1, చింత-3 |
| 57 | గ్రామ కంఠం | — | 5-21 | కరటం బాయమ్మ D/o లక్ష్మయ్య | పుంజ | కుంజ రాముడు | సోడే భీముడు | దారి | రోడ్డు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | బత్తాయి -2, మామిడి-1, చింత-1 |
| 58 | గ్రామ కంఠం | — | 3-79 | కుంజా రాముడు తండ్రి కన్నయ్య | పుంజ | తెల్లం రాజులు | కారటం బయమ్మ | దారి | రోడ్డు | ఆటాకు ఇల్లు మరుగు దొడ్డి | ఈడి-2, జామ-2, బత్తాయి -2, మామిడి -1, చింత-1 |
| 59 | గ్రామ కంఠం | — | 3-77 | రెడ్డం ప్రసాద్ తండ్రి నాయుడు | పుంజ | ధర్మాల బుజ్జమ్మ | తెల్లం రాజులు | రెడ్డం సాయి దుర్గ ప్రసాద్ | రోడ్డు | ఏసి షీట్ హౌస్, మరుగు దొడ్డి | జామ-1, బాదం-1 |
| 60 | గ్రామ కంఠం | — | 3-55 | రెడ్డం మల్లమ్మ భర్త నాయుడు | పుంజ | ధర్మాల బుజ్జమ్మ | తెల్లం రాజులు | ఖాళీ స్థలం | రెడ్డ ప్రసాద్ | ఏసి షీట్ హౌస్ | — |
| 61 | గ్రామ కంఠం | — | 3-101 | తెల్లం రాజులు తండ్రి సూరయ్య | పుంజ | రెడ్డం ప్రసాద్ | దారి | ఖాళీ స్థలం | రోడ్డు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | బత్తాయి -1 |
| 62 | గ్రామ కంఠం | — | 3-76 | ధర్మల బుచ్చెమ్మ భర్త బైరాగి | పుంజ | పైడ ముత్యాలు | రెడ్డం ప్రసాద్ | ఖాళీ స్థలం | సి.సి. రోడ్డు | ఆటాకు ఇల్లు, మరుగు దొడ్డి | కరివేపాకు -1, జామ-3, సీతా ఫలం -2, వేప-2, కొబ్బరి-1, ఈడి -1 |
| 63 | గ్రామ కంఠం | — | 4-61 | పైదా ముత్తయ్య తండ్రి కన్నయ్య | పుంజ | టెంకాయల దుర్గారావు | ధర్మల బుజ్జమ్మ | ఖాళీ స్థలం | సి.సి. రోడ్డు | ఏసి శహేట్ షెడ్, ఆటాకు ఇల్లు, ఏసి షీట్ వంట పాక, మరుగు దొడ్డి | సీతా ఫలం -2, జామ-1, మామిడి -1 |
| 64 | గ్రామ కంఠం | — | 3-73 | టెంకాయల దుర్గారావు తండ్రి సత్యనారాయణ | పుంజ | బందం రాజులు | పైద ముత్యాలు | దారి | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, ఏసి షీట్ వంట పాక | చింత, మునగ |
| 65 | గ్రామ కంఠం | — | 3-104 | బంధం రాజులు తండ్రి ముత్యాలు | పుంజ | బందం వెంకటేష్ | టెంకాయల దుర్గారావు | దారి | పంట నాగేశ్వరరావు | ఆటాకు ఇల్లు వెదురు గోడలు | — |
| 66 | గ్రామ కంఠం | — | 3-104 | బంధం వెంకటేష్ తండ్రి రాజులు | పుంజ | పైద భీమయ్య | బందం రాజులు | దారి | పంట శ్రీను | ఆటాకు ఇల్లు | మామిడి -1, అరటి -4 |
| 67 | గ్రామ కంఠం | — | 3-103 | కుర్సం వెంకటేష్ తండ్రి రంగయ్య | పుంజ | ఖలిస్థలం | కారం భీమయ్య | ఖాళీ స్థలం | దారి | ఆటాకు ఇల్లు వెదురు గోడలు | — |
| 68 | గ్రామ కంఠం | — | 3-72 | పట్ర చిన్న నాగేశ్వర రావు తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు | పుంజ | పంట శ్రీను | టెంకాయల దుర్గారావు | బందం రాజులు | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, మరుగు దొడ్డి | చింత-1 |
| 69 | గ్రామ కంఠం | — | 3-71 | పట్ర శ్రీను తండ్రి చిన్న నాగేశ్వర రావు | పుంజ | పైద భీమయ్య | పంట నాగేశ్వరర రావు | బందం రాజులు | సి.సి. రోడ్డు | ఆటాకు ఇల్లు | — |
| 70 | గ్రామ కంఠం | — | 3-70 | పైదా భీమయ్య తండ్రి కన్నయ్య | పుంజ | దారి | పట్ర శ్రీను | దారి | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, వంట పాక, మరుగు దొడ్డి | — |
| 71 | గ్రామ కంఠం | — | 3-70 | పైదా శేఖర్ తండ్రి భీమయ్య | పుంజ | ఖాళీ స్థలం | కణితి వంశీ | దారి | పొలం | ఆటాకు ఇల్లు | — |
| 72 | గ్రామ కంఠం | — | 5-73 | పండ ముత్తెమ్మ భర్త అర్జయ్య | పుంజ | పండా శ్రీరాములు | దారి | ఖాళీ స్థలం | సి.సి. రోడ్డు | ఆటాకు పై కప్పు ఇల్లు, వెదురు గోడలు, ఆటాకు వంట పాక | వేప-1, నిమ్మ-1 |

# గాజాలో 12వేలు దాటిన మృతులు

## పలు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్

### దక్షిణ ప్రాంతంలోనూ దాడులు ఉధృతం



**గాజా, నవంబరు 18:** హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా భీకర దాడులకు పాల్ప డుతున్న ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్).. ప్రస్తుతం దక్షిణ గాజా ప్రాంతంపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే కీలకమైన ఖాన్ యూనిస్, రఫా, అల్-షిఫా ఆస్పత్రి ప్రాంతాల్లో పలుచోట్ల బాంబుల వర్షం కురిపిస్తోంది. శనివారం జరిపిన దాడుల్లో దాదాపు 32 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో దాడులను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రా యెల్ సైన్యం.. ఆ ప్రాంతంలోని పాలస్తీనీయులు వెంటనే పశ్చిమ ప్రాంతం వైపు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఖాన్ యూనిస్ పట్టణంలో నివసిస్తున్న దాదాపు 4 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 'సాధా రణ ప్రజలకు ముప్పు పొంచిఉన్న తరుణంలో వాళ్లను ముందే హెచ్చరించాం. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో సామాన్యులు బలవ్వ కూడదు. క్రాస్‌ఫైర్‌లో వాళ్ల ప్రాణాలు కోల్పో కూడదు.' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడు మార్క్ రెజెవ్ మీడియకు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత శుక్రవారం వరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇందులో 5వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను ఐక్యరాజ్య సమితి విశ్వసించినప్ప టికీ.. సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు తలెత్తుతున్న కారణంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదుకావడం లేదని అభిప్రాయపడింది. మరో వైపు శుక్రవారం రాత్రి కాన్ యూనిస్ పట్టణంలోని రెండు అపార్ట్‌మెంట్‌లపై జరిగిన దాడుల్లో 26 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా.. 23 మంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. రాత్రిపూట దాడులకు పాల్పడుతుం డటం వల్ల భారీ సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో చికిత్స పొందుతున్న 22 మంది రోగులు మృత్యువాత పడినట్లు ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అబు సల్మియా తెలిపారు. మిగిలిన రోగులూ త్వరలోనే చనిపోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అల్-షిఫా మరణాలకు అమెరికా అధ్యక్షుడు జోబైడెనే బాధ్యుడని హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆహార సంక్షోభం దిశగా గాజా ప్రయాణిస్తోందని ఐక్యరాజ్య సమితి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రా యెల్ యుద్ధ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రఫా సరిహద్దు గుండా గాజాలోకి రోజుకు రెండు డీజిల్ ట్యాంకర్ల ప్రవేశానికి అంగీకరించింది.

**గాజా కిండర్‌గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు!**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయింది. గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజాస్ట్రిప్‌లో మానవతా సాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. ఇటీవల ఐడిఎఫ్ గాజాలో అల్ షిఫా ఆస్పత్రిని ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆస్పత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆస్పత్రి, పాఠశాలల్లో హమాస్ కార్య కలాపాలు కొనసాగిస్తుందంటూ ఆస్పత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్‌గార్టెన్ లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణాయుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. విడియోలో ఇరుకైన గది మూలలో మోటార్ షెల్స్ కనిపిం చాయి. మరోపాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందు గుండు సామగ్రి కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించుకుంటోందని, పాఠ శాలలు.. ఆస్పత్రుల్లో దాచిపెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.

# ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 18:** ధూమపానం కారణంగా కేన్సర్ బారినపడి భారత్ సహా ఏడు దేశాల్లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ వివరాలు ప్రముఖ వైద్య పత్రిక 'ద లాన్సెట్స్ ఇ క్లినికల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురిత మయ్యాయి. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, కింగ్స్ కాలేజ్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచు కున్నారు. ప్రపంచవ్యాప్తంగా యేటా సంభవిస్తున్న కేన్సర్ మరణాల్లో సగానికి పైగా..భారత్, చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఈ కథనం తెలి పింది. ధూమపానం, మద్యపానం, ఊబకాయం తోపాటు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌ఫెక్షన్లు వంటి ముప్పు అంశాల వల్ల యేటా 20 లక్షల మందికిపైగా బలవు తున్నట్లు వివరించింది. ఇవి నివారించదగ్గ కారణాలేనని పేర్కొంది. వీటితో చోటుచేసుకుం టున్న అకాల మరణాల వల్ల యేటా 3 కోట్ల యేళ్ల జీవన కాలానికి గండిపడుతున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కేవలం ధూమపానం వల్లే 2.08 కోట్ల సంవత్సరాల జీవన కాలాన్ని ప్రజలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకు ఒకరు చొప్పున చనిపోతున్నారు. ఇందులో 90 శాతం మరణాలు అల్ప, మధ్యాదాయ దేశాల్లోనే సంభవిస్తున్నాయి. సమగ్ర స్క్రీనింగ్, హెచ్‌పివి, టీకా కార్యక్రమాలతో వీటిని బాగా తగ్గించొచ్చు. భారత్‌లో పురుషుల్లో తల, మెడ కేన్సర్‌తో ఎక్కువ మంది చనిపోతున్నారు. మహిళల్లో పునరుత్పత్తి వ్యవస్థల్లో సంభవించే కేన్సర్లతో అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మిగతా దేశాలు, ధూమపానం కారణంగా సంభవిస్తున్న కేన్సర్లతో ఎక్కువ జీవన కాలాన్ని నష్టపోతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో పోలిస్తే భారత్, దక్షిణాఫ్రికాల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరుగుతోంది.

(తరువాయి 10వ పేజిలో)

# పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు అవసరం: బెంగళూరు ఐఐఎస్‌సి సీనియర్ ప్రొఫెసర్ శివ ఉమాపతి

**మంగళగిరి,నవంబర్ 18,ప్రభాతవార్త :** పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు దేశ పురోగతికి దోహదపడతాయని,ఆ దిశగా యువ శాస్త్రవేత్తలు,పరిశోధనరంగ విద్యార్థులు అడుగులు వేయాలని ఐఐఎస్‌సీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ఉమాపతి సూచించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శనివారం మధ్యాహ్నం ఏడో రీసెర్చ్ డే వేడుకలు జరిగాయి.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దృశ్య మాధ్యం పద్ధతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శివ ఉమాపతి పరిశోధన రంగ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.శాస్త్రీయ పరిశోధనలు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టడీస్‌లో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలు విస్తృత పరిచేందుకు యూనివర్సిటీ చేస్తున్న కృషిని వైస్ చాన్సలర్ మనోజ్‌కుమార్ అరోరా తన ప్రసంగంలో వివరించారు. అనంతరం వర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజితాబా వర్సిటీ పరిశోధన ప్రగతి వేదికలను ప్రకటించారు.అనంతరం పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలైన పరిశోధన రంగ విద్యార్థులకు బంగారు,రజిత పతకాలు అందజేశారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీతోపాటు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 33మందికి బంగారు పతకాలు,26మందికి రజిత పతకాలు లభించాయి.కార్యక్రమలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్,డీన్ డాక్టర్ విష్ణు పద్దు,కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రాజపాండ్యన్,డాక్టర్ సునిల్ చినదొరై,డాక్టర్ మంజుల,ప్రొఫెసర్ జయశీలన్ తదితరులు పాల్గొన్నారు.

(5వ పేజి తరువాయి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 73 | గ్రామ కంఠం | — | 3-73 | పంది శ్రీరాములు తండ్రి అర్జయ్య | పుంజ | దారి | గెడ | ఖాళీ స్థలం | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, వంట పాక | తాడి -2 |
| 74 | గ్రామ కంఠం | — | 3-66 | కరం సిరియప్ప తండ్రి రాముడు | పుంజ | దారి | కురం మంగరాజు | సి సి రోడ్ | పంట కాలువ | తాటాకు ఇల్లు | బత్తాయి -1, మామిడి-1, చింత-1, సీతా ఫలం.-1 |
| 75 | గ్రామ కంఠం | — | 3-107 | పూనేం పిచ్చమ్మ భర్త రాముడు | పుంజ | పండు సురేష్ | ఖాళీ స్థలం | దారి | దారి | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | మామిడి -2, చింత-1, జామ-1 |
| 76 | గ్రామ కంఠం | — | 3-106 | కాక జోగమ్మ భర్త ముత్యాలు | పుంజ | కారటం వెంకేష్ | పండా బాలరాజు | గట్టు | దారి | తాటాకు ఇల్లు | బత్తాయి -3, చింత-2, మామిడి -1 |
| 77 | గ్రామ కంఠం | — | 3-111 | కణితి రమేష్ తండ్రి రాజులు | పుంజ | రోడ్డు | కారటం ప్రకాష్ | పొలం | దారి | ఏసి షీట్ హౌస, మరుగు దొడ్డి, వంట పాక | బాదం -1, జామ-2, మామిడి -1 |
| 78 | గ్రామ కంఠం | — | 3-111 | కణితి కళావతి భర్త రమేష్ | పుంజ | మెయిన్ రోడ్డు | కరకట్ల లక్ష్మి | పండా లక్ష్మి దేవి | సోయమ్ చిన్నక్క | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్ | పనస -2, రేగి -1, జామ-1, కొబ్బరి |
| 79 | గ్రామ కంఠం | — | 3-111 | కణితి దీపిక భర్త రాజు | పుంజ | కోమ ముత్తమ్మ | పండా సురేష్ | దారి | చిచ్చడి దుర్గమ్మ | ఏసి షీట్ షెడ్ హౌస్ | — |
| 80 | గ్రామ కంఠం | — | 3-63 | చిచ్చడి దుర్గయ్య తండ్రి బొర్రాయ్య | పుంజ | దారి | దారి | ఖాళీ స్థలం | సి.సి. రోడ్డు | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, ఫుడ్ స్టోరేజ్ రూమ్, మరుగు దొడ్డి | జామ-1, చింత-1, సీతా ఫలం -1, కరివేపాకు |
| 81 | గ్రామ కంఠం | — | 3-62 | తెల్లం మహాలక్ష్మి భర్త సూరయ్య | పుంజ | పద్దం మంగమ్మ | దారి | కొమరం ముత్తమ్మ | బందం పండు | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | — |
| 82 | గ్రామ కంఠం | — | 3-78 | బందం పండు తండ్రి ముత్యాలు | పుంజ | కణితి బోళీ | దారి | తెల్లం మహాల క్ష్మి | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్ హౌస్, సిమెంట్ ఫ్లోరింగ్ | చింత-1, నిమ్మ -1, జామ-1 |
| 83 | గ్రామ కంఠం | — | 4-118 | పూనేం లక్ష్మి భర్త సుందర్ రావు | పుంజ | మెయిన్ రోడ్ | దారి | దారి | పండా వెంకటేష్ | తాటాకు ఇల్లు | మామిడి-1, జామ-1, బాదం -1, మునగ-1, సీతా ఫలం-1, అరటి -1 |
| 84 | గ్రామ కంఠం | — | 3-112 | పద్దం రంగమ్మ భర్త రాముడు | పుంజ | పండా చిట్టమ్మ | పండా సురేష్ | బందం చియ్యన్న | కణితి బోళీ | తాటాకు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | — |
| 85 | గ్రామ కంఠం | — | 3-59 | చరిగల్ల రాములమ్మ భర్త సత్తి బాబు | పుంజ | బందం సీతారాములు | పుణెం లక్ష్మి | పండా చిట్టమ్మ | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్ | బొప్పాయి, జామ-1 |
| 86 | గ్రామ కంఠం | — | 3-61 | బందం సీతారాములు తండ్రి వెంకయ్య | పుంజ | దారి | సరాగాల రాముల మ్మ | పండా చిట్టమ్మ | సి.సి. రోడ్డు | తాటాకు ఇల్లు, వెదురు గోడలు | జీన్నె-1 |
| 87 | గ్రామ కంఠం | — | 3-114 | పూశే బుచ్చమ్మ భర్త చిన్నబి | పుంజ | సవళం లింగయ్య | ఖాళీ స్థలం | పూనెం రామారావు | ఊకే రాజులు | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు | — |
| 88 | గ్రామ కంఠం | — | 3-115 | పండ చిట్టెమ్మ భర్త సీత రాముడు | పుంజ | దారి | బందం చంద్రయ్య | దారి | బందం సీతారాములు | తాటాకు ఇల్లు, వెదురు గోడలు, వంట పాక, మరుగు దొడ్డి | — |
| 89 | గ్రామ కంఠం | — | 3-58 | కరకట్ల లక్ష్మి భర్త వెంకటేష్ | పుంజ | కణితి కళావతి | దారి | పండా వెంకటేష్ | సి.సి. రోడ్డు | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు | మామిడి -3, సీతా ఫలం -1 |
| 90 | గ్రామ కంఠం | — | 3-117 | పండ లక్ష్మీదేవి భర్త కన్నయ్య | పుంజ | మెయిన్ రోడ్డు | పండా వెంకేష్ | కస్పేటి బోళీ | కణితి కళావతి | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, మరుగు దొడ్డి | కొబ్బరి చెట్టు -1, నిమ్మ చెట్టు -1 |
| 91 | గ్రామ కంఠం | — | 3-116 | పండ వెంకటేష్ తండ్రి కన్నయ్య | పుంజ | పండా లక్ష్మి దేవి | దారి | కణితి బోళీ | కణితి కళావతి | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, మరుగు దొడ్డి, పశువుల పాక | మామిడి -1, జామ చెట్టు -1 |
| 92 | గ్రామ కంఠం | — | 3-3 | కణితి బోళీ తండ్రి వీరయ్య | పుంజ | దారి | బందం పండు | పద్దం రంగమ్మ | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ వంట షెడ్, సిటి తొట్టి కూడిన సిమెంట్ ఫ్లోరింగ్, మరుగు దొడ్డి | వేప-1, కరివేపాకు -1, సీతా ఫలం -1 |
| 93 | గ్రామ కంఠం | — | 3-122 | కుంజ భీముడు తండ్రి చిన్నయ్య | పుంజ | మెయిన్ రోడ్డు | దారి | ఖాళీ స్థలం | దారి | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు పశువుల పాక | జామ-1, చింత-1, మామిడి -2 |
| 94 | గ్రామ కంఠం | — | 3-119 | పండ మల్లమ్మ తండ్రి రాముడు | పుంజ | దారి | సోడే ధర్మయ్య | దారి | దారి | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | మామిడి -2, గనుగా -1, జామ-1, కొబ్బరి -1, అరటి -10 |
| 95 | గ్రామ కంఠం | — | 3-113 | పూశే జోగయ్య తండ్రి కన్నయ్య | పుంజ | దేవాలయం | బంధం కన్నయ్య | ఖాళీ స్థలం | బంధం రాము | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | వేప చెట్టు, మామిడి, నేరేడు, చింత చెట్టు |
| 96 | గ్రామ కంఠం | — | 3-123 | బంధం చంద్రయ్య తండ్రి బజారు | పుంజ | పండా చిట్టమ్మ | కణితి రమేష్ | సోడే ధర్మయ్య | పద్దమ్ రంగమ్మ | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | — |
| 97 | గ్రామ కంఠం | — | 3-123 | బంధం రాము తండ్రి చంద్రయ్య | పుంజ | దారి | బందం కన్నయ్య | ఖాళీ స్థలం | దారి | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | సీతా ఫలం -1, గనుగా -1 |
| 98 | గ్రామ కంఠం | — | 3-124 | బంధం కన్నయ్య తండ్రి చంద్రయ్య | పుంజ | బందం రాము | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, వంట పాక, ఫుడ్ స్టోరేజ్ రూమ్ | అరటి -1 |
| 99 | గ్రామ కంఠం | — | 3-118 | సోడే ధర్మయ్య తండ్రి పాపయ్య | పుంజ | పండా విష్ణు | ఖాళీ స్థలం | దారి | బందం చంద్రయ్య | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు వంట పాక, ఫుడ్ స్టోరేజ్ రూమ్, తాటాకు పశువుల పాక | కొబ్బరి, జామ-1, మామిడి -2, నిమ్మ -1, అరటి -10 |
| 100 | గ్రామ కంఠం | — | 3-125 | కరటం వెంకటేష్ తండ్రి బుచ్చయ్య | పుంజ | పండా సుబ్బమ్మ | కాకా జోగమ్మ | గట్టు | దారి | ఏసి షీట్ హౌస్ | అరటి -1, బొప్పాయి -1, కొబ్బరి -1, మామిడి -2 |
| 101 | గ్రామ కంఠం | — | 3-126 | కిరం భీమయ్య తండ్రి కన్నయ్య | పుంజ | కోర్స వెంకటేష్ | పండా సత్యవతి | ఖాళీ స్థలం | దారి | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | నిమ్మ -1, తాడి -3 |
| 102 | గ్రామ కంఠం | — | 3-126 | కిరం రామకృష్ణ తండ్రి భీమయ్య | పుంజ | పూనెం పిచ్చమ్మ | పండా శ్రీరాములు | ఖాళీ స్థలం | కారం సిరియ్య | తాటాకు ఇల్లు | — |
| 103 | గ్రామ కంఠం | — | 3-127 | పండ సత్యవతి భర్త కన్నయ్య | పుంజ | కారం భీమయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | మామిడి -2, కొబ్బరి -1, తాడి -2, నిమ్మ-1 |
| 104 | గ్రామ కంఠం | — | 4-29 | చిచ్చడి కన్నయ్య తండ్రి ముత్యాలు | పుంజ | ఖాళీ స్థలం | బంది మరియ్య | గట్టు | దారి | తాటాకు ఇల్లు | — |
| 105 | గ్రామ కంఠం | — | 3-28 | కరటం భద్రమ్మ భర్త లింగయ్య | పుంజ | ఖాళీ స్థలం | సోడే బుల్లెమ్మ | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు వంట పాక, మరుగు దొడ్డి | మామిడి -3, నిమ్మ -1, పనస-1, కొబ్బరి-1, అరటి -5, తాడి -6, జామ-1 |
| 106 | గ్రామ కంఠం | — | 3-27 | కరటం ప్రకాష్ తండ్రి లింగయ్య | పుంజ | కణితి రమేష్ | దర్నాల నాగు | పొలం | దారి | తాటాకు ఇల్లు, వంట పాక, పశువుల పాక | జామ-1 |
| 107 | గ్రామ కంఠం | — | 3-25 | సోడే బుల్లెమ్మ భర్త మల్లయ్య | పుంజ | కారటం భీమమ్మ | ఖాళీ స్థలం | దారి | దర్నాల బాలకృష్ణ | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్ | సీతా ఫలం-4, మామిడి -3, అరటి -3, కొబ్బరి -1, వేప -1 |
| 108 | గ్రామ కంఠం | — | 3-26 | ధర్మల వెంకమ్మ భర్త కన్నయ్య | పుంజ | సోడే బుల్లమ్మ | ఖాళీ స్థలం | దారి | దర్నాల బాలకృష్ణ | తాటాకు ఇల్లు | మామిడి -2, వేప -1 |
| 109 | గ్రామ కంఠం | — | 3-29 | ధర్మల లక్ష్మయ్య తండ్రి కన్నయ్య | పుంజ | దర్నాల పండు | పొలం | పొలం | రోడ్డు | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి, పశువుల పాక, కోళ్ళ పాక | జీడి మామిడి -2, వేప-2, గనుగా -1, తాడి -30, జామ-3, సీతా ఫలం -1 |
| 110 | గ్రామ కంఠం | — | 3-30 | ధర్మల పండు తండ్రి లక్ష్మయ్య | పుంజ | ఖాళీ స్థలం | దర్నాల లక్ష్మయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు | జామ-2, గనుగా -1, పనస-1 |
| 111 | గ్రామ కంఠం | — | 4-62 | ధర్మల బాలకృష్ణ తండ్రి లక్ష్మయ్య | పుంజ | ఖాళీ స్థలం | దరముల రమేష్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పెంకుటిల్లు, ఏసి షీట్ షెడ్, మరుగు దొడ్డి, తాటాకు పైకప్పు పశువుల పాక | మామిడి -1, తాడి -2, నేరేడు -1 |
| 112 | గ్రామ కంఠం | — | 3-22 | ధర్మల రమేష్ తండ్రి గంగులు | పుంజ | ధరముల బాలకృష్ణ | దరముల పుల్లమ్మ | దారి | ఖాళీ స్థలం | తాటాకు పైకప్పు ఇల్లు, సిసి ఫ్లోరింగ్, మరుగు దొడ్డి | జామ, సపోటా, బాదం-1, మామిడి-1, నేరేడు, తాడి -2 |
| 113 | గ్రామ కంఠం | — | 3-21 | ధర్మల బుల్లెమ్మ భర్త గంగులు | పుంజ | ధర్మల రమేష్ | దారి | దారి | పూనేే ముత్యాలు | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు | సీతా ఫలం, మామిడి-1 |
| 114 | గ్రామ కంఠం | — | 4-9 | పూశే ముత్యాలు తండ్రి బోడి | పుంజ | ఖాళీ స్థలం | దారి | ధర్మల బుల్లమ్మ | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్, తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి, తాటాకు మేకల పాక, తాటాకు పశువుల పాక | జామ, పనస, అరటి-4 |
| 115 | గ్రామ కంఠం | — | 3-20 | కరటం లక్ష్మి భర్త లక్ష్మయ్య | పుంజ | రోడ్డు | తండా బాల కృష్ణ | దారి | రోడ్డు | ఏసి షీట్ హౌస్, వంట పాక, మరుగు దొడ్డి | జామ-2, తాడి -1 |
| 116 | గ్రామ కంఠం | — | 3-18 | తొండ సీతయ్య తండ్రి లక్ష్మయ్య | పుంజ | తండం బాల కృష్ణ | దారి | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, మేకల పాక, మరుగు దొడ్డి | — |
| 117 | గ్రామ కంఠం | — | 3-19 | తొండ బాలకృష్ణ తండ్రి సీతయ్య | పుంజ | కారటం లక్ష్మి | తండా సీతయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, వంట పాక | మామిడి-2, నిమ్మ, బత్తాయి -1 |
| 118 | గ్రామ కంఠం | — | 3-8 | పూనేం శంకురమ్మ తండ్రి వెంకయ్య | పుంజ | దారి | ధరముల వెంకటేష్ | దర్నాల వెంకటేష్ | ధర్మల రాజులు | తాటాకు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు వంట పాక, మరుగు దొడ్డి | సీతా ఫలం -2, అంజీర్ -1 |
| 119 | గ్రామ కంఠం | — | 3-17 | ధర్మల నాగులు తండ్రి జోగయ్య | పుంజ | కారటం ప్రకాష్ | మడివి దుర్గారావు | పొలం | దారి | ఏసి షీట్ హౌస్, వంట పాక, పశువుల పాక మరుగు దొడ్డి | బొప్పాయి -2, మామిడి -1 |
| 120 | గ్రామ కంఠం | — | 3-16 | మడివి దుర్గారావు తండ్రి రాజులు | పుంజ | దరముల నాగు | పొలం | పొలం | దారి | ఏసి షీట్ ఇల్లు, వంట పాక, మరుగు దొడ్డి | సపోటా -2, మామిడి -1, నిమ్మ-1, బొప్పాయి -2, జామ-1 |
| 121 | గ్రామ కంఠం | — | 4-26 | సవలం ముత్యాలు తండ్రి సిరియప్ప | పుంజ | ఖాళీ స్థలం | తండా లక్ష్మయ్య | దారి | పూనేం జోగారావు | ఏసి షీట్ ఇల్లు, మరుగు దొడ్డి, వంట పాక | మామిడి -1 |
| 122 | గ్రామ కంఠం | — | 4-97/1 | సవలం లింగయ్య తండ్రి చిన్నబి | పుంజ | ధరముల రాజులు | ఊకే రాజులు | సవలం చిన్నక్క | ఖాళీ స్థలం | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, వంట పాక, మరుగు దొడ్డి | జామ-1, సీతా ఫలం, మామిడి-3, అరటి -6 |
| 123 | గ్రామ కంఠం | — | 3-15 | తొండ లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య | పుంజ | సవళం ముత్యాలు | సవళం కోటేశ్వర రావు | పొలం | దర్నాల వెంకటేష్ | తాటాకు ఇల్లు, మేక పాక, మరుగు దొడ్డి | సీతా ఫలం -1, మామిడి -1, అరటి-3, తాడి-9 |
| 124 | గ్రామ కంఠం | — | 3-9 | ధర్మల వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్మయ్య | పుంజ | పూనెం సంకురమ్మ | సవళం చిన్నక్క | తొండం లక్ష్మయ్య | దర్నాల రాజులు | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, మరుగు దొడ్డి, తాటాకు మేకల పాక, తాటాకు పైకప్పు వంట పాక, సిసి ఫ్లోరింగ్ తో కూడిన సిటి తొట్టి | మామిడి -2, జామ-2 |
| 125 | గ్రామ కంఠం | — | 4-18 | సవలం చిన్నక్క భర్త బుచ్చయ్య | పుంజ | దరముల వెంకేష్ | పూనెం రామారావు | సవలం సీత | సవలం లింగయ్య | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, సిసి ఫ్లోరింగ్, తాటాకు పైకప్పు పశువులపాక | సీతా ఫలం -4 |
| 126 | గ్రామ కంఠం | — | 4-19 | సవలం సీత గ/ం బుచ్చయ్య | పుంజ | పండా లక్ష్మయ్య | సవళం కోటేశ్వర రావు | ఖాళీ స్థలం | సవలం చిన్నక్క | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | చింత చెట్టు -1, రేగు చెట్టు -1 |
| 127 | గ్రామ కంఠం | — | 4-20 | సవలం కోటేశ్వరరావు తండ్రి బుచ్చయ్య | పుంజ | సవళం సీత | కాలి స్థలం | ఖాళీ స్థలం | దారి | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు మట్టి గోడలు, తాటాకు పైకప్పు వంట పాక | సపోటా -2, కొబ్బరి -2, అరటి -3, గనుగా-1 |
| 128 | గ్రామ కంఠం | — | 3-11 | పూనెం రామారావు తండ్రి వెంకయ్య | పుంజ | స్వల చిన్నక్క | కాలి స్థలం | దారి | ఊకే రాజులు | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు పైకప్పు పశువుల పాక, మరుగు దొడ్డి | మామిడి -1 |
| 129 | గ్రామ కంఠం | — | 3-1 | పూశే రాజులు తండ్రి బోడి | పుంజ | సవళం లింగయ్య | కాలి స్థలం | సవలం బుచ్చమ్మ | ఖాళీ స్థలం | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, తాటాకు పైకప్పు పశువుల పాక, తాటాకు పైకప్పు మేకల పాక, మరుగు దొడ్డి | జామ-1, మామిడి-1, చింత-1 |
| 130 | గ్రామ కంఠం | — | 3-4 | పూశే చిన్నక్క భర్త బోడి | పుంజ | దరువుల భద్రమ్మ | కాలి స్థలం | సవలం లింగయ్య | దారి | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | — |
| 131 | గ్రామ కంఠం | — | 3-5 | ధర్మల జోగయ్య తండ్రి వెంకయ్య | పుంజ | దారి | సవళం శ్రీరాములు | దరువుల రాజులు | దారి | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | జామ-1 |
| 132 | గ్రామ కంఠం | — | 3-3 | ధర్మల రాజులు తండ్రి జోగయ్య | పుంజ | దారి | సవళం లింగయ్య | పూనెం సంకురమ్మ | దర్నాలు భద్రమ్మ | తాటాకు పైకప్పు ఇల్లు, వెదురు గోడలు, మరుగు దొడ్డి | జామ-1, సీతా ఫలం -6, నిమ్మ-1 |
| 133 | గ్రామ కంఠం | — | 3-6 | పండ మల్లయ్య తండ్రి ముక్కయ్య | పుంజ | దారి | ధరముల భద్రమ్మ | ధర్మల రాజులు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | — |
| 135 | కంఠం | — | 3-7 | తండ్రి లక్ష్మయ్య | పుంజ | జోగమ్మ | రాంబాబు | గట్టు | దారి | తాటాకు ఇల్లు | — |
| 136 | గ్రామ కంఠం | — | 3-13 | పూనేం కొల్లయ్య తండ్రి వెంకయ్య | పుంజ | ఖాళీ స్థలం | పండా పంతులు | దారి | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, తాటాకు ఇల్లు | కొబ్బరి -1 |
| 137 | గ్రామ కంఠం | — | 3-88 | కణితి వెంకయ్య తండ్రి నాగులు | పుంజ | కణితి నాగులు | కుంజ ముత్యాలు | దారి | రోడ్డు | ఏసి షీట్ షెడ్, బాత్ రూమ్ | బొప్పాయి -1, మామిడి-2, నిమ్మ-1 |
| 138 | గ్రామ కంఠం | — | 3-108 | పండా సురేష్ తండ్రి మల్లయ్య | పుంజ | కణితి దీపికా | పూనేమ్ పిచ్చమ్మ | దారి | దారి | తాటాకు ఇల్లు, వెదురు మెట్ వాల్స్, బాత్ రూమ్ | వేప, చింత, సీతా ఫలం, ఎర్ర చందనం |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములోగాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# రాష్ట్రంలో జగన్ సర్కార్ నెత్తుటి దాహం

## వైఎస్సార్సీకి రోజులు దగ్గరపడే టిడిపి కార్యకర్తలపై దాడులు, హత్యలు: నారా లోకేష్ విమర్శ

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా నెత్తుటి దాహానికి అడ్డూఅదుపులూకుండా పోతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గం కొత్త అంబా పురంలో టిడిపి నేత పత్తి రామారావును వైకాపా రౌడీమూక దారుణంగా హతమార్చిందని దుయ్యబట్టారు. వివాదరహితుడైన రామారావును హత్యచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. పల్నాడును సస్యశ్యామలం చేయటమంటే రక్తం పారించటామా జగన్‌రెడ్డి? అంటూ ప్రశ్నించారు.. వైకాపాకు రోజులు దగ్గరపడే టిడిపి కార్యకర్తలపై రోజుకో దాడి హత్యలకు పాల్పడుతోందని అన్నారు. రామారావు హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నానని లోకేష్ శనివారం రాత్రి పొద్దుపోయాక ప్రకటనచేశారు.. రామారావు కుటుంబానికి టిడిపి అన్నివిధాలా అండగా ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.



ప్రజా కవిత కొమ్మవరపు విల్సన్‌రావునాగి కుడా ఆయుధమే' ఆవిష్కరిస్తున్న విజయబాబు తదతరులు

# 'నాగి కూడా ఆయుధమే'కవితా సంపుట ఆవిష్కరణ

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** గుండె కింద తడిని స్పృశించే అసలైన కవిత్వం,సమాజాన్ని చదివి నిజాలు పలికించే రచనలు దాదాపుగా మృగ్యమవుతున్నాయని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు స ్పష్టం చేసారు.సాహిత్యంతో అతనకు అత్యం సాన్నిహిత్యం ఉందన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలకన్న మిన్న అన్నారు.అసమాజిక అసమానతపై మనిషి ఎక్కుపెట్టే దిశలో ముందుకు నడిపించాయన్నారు.జాతీయోద్యం పునాదులుగా గ్రంధాలయన్నారు.స్దానిక ఠాగూర్‌లో 56వ జాతీయ గ్రంధాలయోత్స వాల్లో నవమల్లె తీగ సాంస్కృసాహిత్య సాంప్కృతిక వ్యవస్దాపకుడు కలిమిశ్రీ ఆధ్వర్యంలో సుప్రస్ది ప్రజా కవిత కొమ్మవరపు విల్స న్‌రావు రచించినే ం నాగలి కుడా ఆయుధమే" అనే కవిత సంపుటను ఆవిష్కరించారు.విల్స న్ కవిత్వలో నిజాయితీ ఉందన్నారు.అందుకే ఆయన రాసింది మూడు పుస్తకాలైన ప్రపంచ తెలుగు సాహిత్యం ఆణిముత్యాలన్నారు.అరసవిల్లి కృష్ణ తన ఉద్యాక్షోపన్యాసంంలో వాస్తవాన్ని కవితా ్మత వ్యక్తీకరించే విధానం అత్యంత ప్రస్దిద్ధంగా నిలుస్తుందన్నారు.పుస్తక సమీక్షను సమగ్రంగా విశ్లేషిస్తూ వివరించారు.ఏపీ మేధావుల సంఘం అధ్యక్షుడు ఘంటా విజయకుమార్ మాట్లాడుతూ సామాజిక కవిత్వం మరుగుపుడుతందన్నారు.ఇతర భాషాలను అనుసృజన పేరిట తీసుకుని వచ్చి.వాటి సొంత కవిత్వంగా చెలామణి చేసుకునే పెద్దమనుషుల ప్రభావానికంగా దూరంగా ఉండాన్నారు.ఇతిహసాల్లో మట్టికి మనిషికి సంబంధాన్ని వివరించారన్నారు అహల్య కథకు అందుకు నిదర్శనంగా ఉందన్నారు.అనిల్ డేని కొమ్మవరపు కవిత్వం గుండె,అంతరాల నుంచి రావడం గ్రేట్ అన్నారు.నవ్యాంధ్ర రచయిత సంఘంఅధ్యక్షుడు కలిమికొం సాంబశివరావు(కలిమిశ్రీ),ప్రముఖ కవులు శ్రీరాంకవచం సాగర్,చొప్పా రాజశేఖర్,కృష్ణా జిల్లా గ్రంధాలయ చైర్మన్ జమలా పూర్ణమ్మ, గ్రేడ:వన్ గ్రంథాయాదికారిణి కె.రమాదేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రపంచ బ్లాక్ అండ్ వైట్ ఫొటో కేటగిరీలో ప్రథమ బహుమతి సాధించిన రవికాంత్

**మామిడికుదురు, నవంబర్ 18, ప్రభాతవార్త:** దుబాయ్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీల్లో మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన కూర్మా రవికాంత్ ప్రథమ బహుమతి సాధించినట్లు తండ్రి సత్యానందం తెలిపారు. ఈ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది పాల్గొనగా భారతదేశం తరుపున రవికాంత్ విజేతగా నిలిచాడన్నారు. కంప్యూటర్ ఆన్‌లైన్‌లో పోటీలు జరిగాయని, దీనిలో రవికాంత్ మొదటి స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. బహుమతి తీసుకోవడానికి దుబాయ్ రావాలని ఆహ్వానం రావడంతో రవికాంత్ అక్కడికి వెళ్ళి అక్కడ నవంబర్ 16వ తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొని హమదాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ ఆల్ మక్తూమ్ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు రూ.12.50 లక్షల ప్రైజ్ మనీ అందుకున్నాడన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న రవికాంత్‌ను పలువురు స్నేహితులు, బంధువులు, గ్రామస్థులు, ఫోటోగ్రాఫర్లు అభినందించారు.




# దొమ్మేరులో మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్ల్లాడుతూ మహేంద్ర మృతి పట్ల అతని కుటుంబ సభ్యులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైన పోలీసుల పైన ఉందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే నా ఎస్సీలు నా బీసీలు నా మైనార్టీలు అని చెప్పుకునే అతను ఆధ్వర్యంలో ప్రభుత్వం అతను పార్టీకే చెందిన యువకుడు మృతిచెందితే ఈ పాలన ఎలా నడుస్తుందో తెలుసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి నిజా నిజాలను బయటికి తీసి దోషులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ చేయించి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఆమె వెంట రాజమండ్రి పార్లమెంటరీ బిజెపి అధ్యక్షులు పరిమిరాధా, మున్సిపల్ బిజెపి నాయకుడు ప్రముఖ న్యాయవాది పిల్లలమర్రి మురళీకృష్ణ, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను దోచుకుంటున్న సీఎం: పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఉభయ గోదావరి జిల్లాల్లో సహజ సిద్ధంగా లభిస్తున్న ఖనిజ సంపదను సీఎం జగన్మోహనరెడ్డి అక్రమంగా దోచుకుపోతున్నాడని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి దుయ్యబట్టారు.తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ బుర్రిలంక ఇసుక ర్యాంపులో ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ ర్యాంపులో అవినీతి భారీగా జరుగుతున్నట్లు ఆరోపించారు. ఎక్కడా డిజిటల్ పేమెంట్లు లేవని పేర్కొన్నారు. ఇచ్చే బిల్లులో రాష్ట్రప్రభుత్వం పేరు లేదని గుర్తించామన్నారు. స్థానిక రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వారికి దారి లేకుండా చేసున్నారని ఆరోపించారు. ఇసుక ర్యాంపు నిర్వాహకులకు అధికార యంత్రాంగం సహకరిసున్నారని ఆమె అన్నారు.

# ఎన్నికల కోసమే వైఎస్సార్సీ సామాజిక బస్సుయాత్ర

## టిడిపి సీనియర్ నేత తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శ

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** వంద ఎలుకలు తిన్న పిల్లి-కైలాసానికి వెళ్తానన్నట్టుగా, నిత్యం దళితులపై దమన కాండకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి.. అని అతని ప్రభుత్వం సామాజిక సాధికర యాత్ర పేరుతో దళితుల జపం చేయటం సిగ్గుచేటని, నాలుగేళ్ల 8 నెలల జగన్ పాలనలో ఇప్పటి వరకు 6 వేలకు పైగా ఎస్సీలపై దాడులు జరిగాయని టిడిపి సీనియర్ నేత , మాజీఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ తెలిపారు. 70 మందికి పూఆగ బిసిలు హత్యగావించడ్డారని, వేలాది మంది బిసిలపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్య కాండ కొనసాగుతోందని అన్నారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వేలాది మంది బిసిలపై వైకాపా ప్రభుత్వం దౌర్జన్యకాండా కొనసాగిస్తున్నా పోలీసుశాఖ , అధికార పార్టీ నేతలకు వంతపాడుతోందని అన్నారు. హోం మంత్రి తానేటి వనిత నియోజకవర్గంలోని దొమ్మేరు గ్రామంలో బొంత మహేందర్ అనే దళిత యుకువుడు ఆత్మహత్యకు పాల్పడటానికి వైకాపా నేతల అధికార మదమే కారణమన్నారు. మహేందర్ కుటుంబం గతంలో తానేటి వనిత గెలుపుకోసం ఎంతో కష్టపడి పనిచేసిందన్నారు. స్వయంగా ఆమెకు అను చరుడిగా ఉండే మహేందర్ ప్రాణాలకే రక్షణ లేకపోతే, ఇక సామాన్య దళితు9ల పరిస్థితి ఏమిటో చెప్పాల్సిన పనిలేదన్నారు.. గతంలో జరిగిన అనే సంఘటనలే ఇందుకు నిదర్శనమని తెలిపారు.సిఎంది తన కులమని, తమ పార్టీ,, తమప్రాంతమన్న అహంకారమే రాష్ట్రంలో దళితులు, ఇతర వర్గాలను బలితీసుకుంటోం దని అన్నారు. డాక్టర్ సుధాకర్ ఘటన నుంచి కంచికచర్లలో దళిత యువవకుడిపై మూత్రం పోసిన ఘటన వరకు అన్నింటికీ జగన్‌రెడ్డి , వైకాపా నేతలు, మంత్రుల అహంకారపూరిత అధికార దర్పరణమే కారణమన్నారు. ఆ దర్పానికే నెల్లూరులో నారాయణ అనే దళితుడు పోలీసులు చిత్రహింసల వల్ల మృతి చెందాడని పేర్కొన్నారు. కర్నూలులో దళిత అమమానంతో అతను ఆత్మహత్య చేసుకున్నాడని, దళితుల ఆత్మహత్యలు, హత్యలు ముమ్మాటికీ వైకాపా ప్రభుత్వ చర్యలు, అధికార పార్టీ నేతల దౌర్జన్యం, పోలీసు శాఖ వైకాపా నేతలకు వత్తాసు పలకటం వల్ల జరుగుతున్నాయని అన్నారు. సిఎంది తమ కులమని, తమ పార్టీ, తమ ప్రాంతమన్న అహంకారమే రాష్ట్రంలో దళితులు, ఇతర వర్గాలను బలితీసుకుంటోదని అన్నారు.గతంలో మేకతోటి సుచరితకు ఎదరైన పరిస్థితే నేడు మంత్రి తానేటి వనితకు వచ్చిందన్నార. తన అనుచరుడు మహేందర్‌ను కాపాడలేని హోంమంత్రి తోటి దళితుల్ని కాపాడుతుందా;? అని



ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నియమించిన నలుగురు సామంత రెడ్డి రాజుల కింద దళిత, బిసి, మైనార్టీ మంత్రులు డమ్మీలుగా మారింది నిజం కాదా? అని సూటి ప్రశ్నవేశారు. డబ్బులిచ్చి మనుషుల ను తరలించి బస్సు యాత్ర పేరుతో ఉపన్యాసాలిస్తే సామాజిక సాధికారత సాధ్యం కాదని, సామాజిక సాధికార బస్సుయాత్ర జగన్‌రెడ్డి కేవలం ఎన్నికల కోసం పెట్టారనే వాస్తవాన్ని అన్నివర్గాల ప్రజలు గుర్తించాలని తెనాలి శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు.



శనివారం మీడియా సమావేశంలోమాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# మద్యం మాఫియాకు కర్త, కర్మ,క్రియ సిఎం

## అధికారంలోకి వచ్చాక 30శాతం హామీలు కూడా నెరవేర్చని సిఎం

## మద్యనిషేధాన్ని రాయిగా మార్చి మహిళల జీవితాలపై విసిరారు

## టిడిపి అధికారంలోకి రాగానే నాలుగేళ్లలో జగన్‌రెడ్డి మద్యం దోపిడీపై న్యాయవిచారణ: మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి నోరు పెద్ద అబద్ధాల పుట్టని, ఆయన నోటి నుంచి అబద్ధం తప్ప మరోకొటి రాదని, ప్రజల్ని మాయ మాటలతో మోసగించటం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గతంలో ప్రతిపక్షనేతగా టిడిపి ప్రభుత్వంపై చంద్రబాబు పాలనపై విషప్రచారం చేసి, లెక్కలకు మిక్కిలి హామీలిచ్చిన జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కారన్నారు. తన చేతగాని తనం, అసమర్థతను కప్పిపుచ్చుకోవటానికి టిడిపిపై, చంద్రబాబుపై నీతిమాలిన ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాడు ధ్వజమెత్తారు. శనివారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి మద్యాన్ని నిషేధిస్తామని ప్రచారంచేశారని, చంద్రబాబు ప్రభుత్వం మద్యానిన ఏరులై పారిస్తోందని, విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తోందని, దోసిళ్లతో టిడిపి ప్రభుత్వమే మద్యం తాగిస్తోందని ఊరువాడా తిరిగి విషప్రచారం చేశారన్నారు. సిఎంగా బాధ్యతలు స్వీకరించాక కూడ తన మేనిఫెస్టో పత్ర పట్టుకుని అది తనకు బైబిల్, ఖురాన్, అని దాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తానని ప్రగల్భాలుపలికారన్నారు. జగన్ బాటలోనే ఆయన పార్టీ నేతలు, మంత్రుల కూడా వైకాపా మేనిఫోస్టోపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారన్నారు.

**సిఎం అయ్యాక తనవాళ్లతో మద్యాన్ని డోర్‌డెలివరీ చేయించిన సిఎం:** జగన్ తనమేనిఫెస్టోలో చెప్పిన వాటిలో ప్రధానమైందని దశలవారీగా మద్యాన్ని నిషేధిసానతమని చెప్పటం, కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోందని, మానవ సంబంధాలు మద్యం మహమ్మారితో ధ్వంసం అవుతున్నాయని, దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని , కేవలం స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం లేకుండా చేస్తానని గొంతు చించుకుని మరీ ఊదరగొట్టారన్నారు.. తీరా సిఎం అయ్యాక మద్యం ఊసే ఎత్తకుండా నకిలీ మద్యాన్ని అధిక ధరకు అమ్మిస్తూ పేదల జీవితాలు రోడ్డున పడేశారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న నాసిరకం మద్యం వ్యాపారానికి కర్త,కర్మ, క్రియ ..సిఎం జగనే అన్నారు.

**నా ఎస్సీలు, నా బిసీలు, నా ఎస్టీలు అంటూనే.. తన కల్తీ మద్యానికి వారినే బలిచేస్తున్న సిఎం:** ఈ సిఎం నోరుతెరిస్తే నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బిసిలు, నా మైనార్టీలు అంటారని, లోలోపలేమో తన దోపిడీ, దుర్మార్గాలతో అవే వర్గాలను బలితీసుకుంటున్నారని దుయ్యబట్టారు.. జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి ఎక్కువగా బలైపోతున్న వారిలో దళితులే ముందువరుసలోఉన్నారని అన్నారు. తర్వాతి స్థానాల్లో బిసి, మైనారిటీలు ఉన్నారని అచ్చెనాయుడు తెలిపారు. నిత్యం రెక్కల కష్టం చేయటం, వచ్చిన అరకొర సొమ్ములోతమ కష్టం తాలూకు బాధను మర్చిపోవటానికి మద్యం సేవించటం అనేది అందరూ చేసేదే అన్నారు. అలా రెక్కాడితే గానీ,డొక్కాడని 35వేల మందిని తన నాలుగేళ్ల పాలనలోజగన్‌రెడ్డి బలిపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం విషం కంటే ప్రమాదకరమైందని ఇప్పటికే తేలిందని, టిడిపి నతేలు గతంలో పరిశోధనాశాలల్లో పరీక్షించి మరీ జే్‌బ్రాండ్ మద్యంలోని హానికారక రసాయనాల గుట్టుమట్లను ప్రజల ముందు ఉంచారని గుర్తుచేశారు.అలాంటి మద్యం అమ్ముతూ పేదల జీవితాలు తన ధనదాహానికి బలిచేస్తూ జగన్‌రెడ్డితన ఖజనా నింపుకుంటున్నారని ధ్వజమెత్తారు.

టిడిపి ప్రభుత్వంలో మద్యం అమ్మకాలపై రాష్ట్రఖజానాకు ఐదేళ్లలోరూ.50వేలకోట్ల ఆదాయం వస్తే , జగన్‌రెడ్డి నాలుగేళ్లపాలనలో నాసిరకం మద్యం అధికధరు అమ్మి పేదల నుంచి రూ.1,10,000 కోట్లు కొల్లగొట్టారని దుయ్యబట్టారు. మరో లక్ష కోట్లు లెక్కల్లో చూపకుండా ప్రభుత్వంతో సంబంధం లేకుండా తన తాడేపల్లి ఖజానాకు చేరవేశారన్నారు. నాసిరకం మద్యం తయారీ, సరఫరా, అమ్మకాలు, అన్నీ జగన్‌రెడ్డి కనుసన్నల్లో తన పార్టీ వారే చేస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రూ.60 అమ్మిన క్వార్టర్ మద్యాన్ని జగన్‌రెడ్డి రూ.200 నుంచి రూ.250కి విక్రయిస్తున్నారన్నారు. అది కూడా దారుణమైన కల్తీ మద్యం అన్నారు. ధరలు ఎందుకు పెంచారయ్యా అని అడిగితే ప్రజలు మద్యం తాగకూడదనే పెంచానని తన దిక్కుమాలిన చర్యల్ని సిఎం సమర్ధించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సిఎం తన దోపిడీ కోసం ధరలు పెంచారని అన్నారు. రాష్ట్రంలో మద్యాన్ని నిషేధించాకే 2024 ఎన్నికల్లో ప్రజల్ని ఓట్లు అడుగుతానన్న హామీకి జగన్ కట్టుబడి ఉంటారా? అని నిలదీశారు.టిడిపి-జనసేన రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై స్పందించగానే జగన్‌రెడ్డికొత్త రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తు న్నట్టు చెబుతున్నారని, మద్యనిషేధం హామీలాగే రోడ్ల నిర్మాణానిన అమలు చేస్తా రేమో అని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే జగన్‌రెడ్డి నాలుగేళ్లలో సాగించిన మద్యం దోపిడీపై న్యాయవిచారణ జరిపిస్తుందన్నారు.. కల్తీమద్యం అమ్మకాలు నిషేధించి,నాణ్యమైన మద్యం తక్కువ ధరకు లభించేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని రోడ్లదుస్థితిపై టిడిపి-జనసేన చేపట్టిన కార్యక్రమం ముగిశాక భవిష్యత్‌లో నిర్వహించే కార్యక్రమాల వివరాలు త్వరలో ప్రకటిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రజల కోసం పోరాడితే కెసిఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులు

● ఓటుతో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు బుద్ధి చెప్పండి: ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి భూకబ్జాలు తప్ప ఎం తెలుసు? కరీంనగర్ నియోజకవర్గంపైన అవగాహనే లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థితోపాటు బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఏ ఒక్కరోజైనా కరీంనగర్ ప్రజల కోసం పోరాటాలు చేశారా? ఏన్నడైనా జైలుకు పోయారా? అంటూ ప్రశ్నించారు. ఎన్ని కల్లో భాగంగా శనివారం కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో ప్రచారం నిర్వహించారు. తాను నిరంతరం ప్రజల కోసం పోరాడానని, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడి జైలుకు వెళ్లానని సంజయ్ చెప్పారు. తాను ప్రజల కోసం కొట్లాడితే, తనకు కేసీఆర్ ఇచ్చిన గిఫ్ట్ 74 కేసులని వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా 10 ఏళ్లలో ఏం చేసిండో చెప్పిండా? ఏమీ లేదు అని విమర్శించారు. నాకు మతపిచ్చి అన్నాడు అని, ఒకసారేమో నా తల ఆరు ముక్కలు చేస్తనంటడనీ ఇవ్వన్ని ప్రజలు గమనించి బుద్ధి చెప్పాలన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వ నా తల నరుక్కుంటా తెలిపారు. పోనీ పంట నష్ట పరిహారం, కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వ అని కేసీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 10 ఏళ్లలో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇవ్వని కేసీఆర్, తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులిచ్చుకున్నడనీ విమర్శించారు. ప్రజలు కేసీఆర్ పాలనపట్ల విసిగిపోయరాని, డిసెంబర్ 4 నుండి కేసీఆర్ మాజీ సీఎం కాబోతున్నడని తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థికి కరీంనగర్ నియోజకవర్గం గురించి ఏమీ తెల్వదనీ, ఆయనకు పేదలకు ఏం చేయాలో, కరీంనగర్‌ను అభివృద్ధి ఎట్లా చేయాలో తేల్వదన్నారు.

Ref.C1/163/2023, dt. 16-11-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, యడవల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములనుసేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరముల పై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 వ సంవత్సరం 30 వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : **ఏలూరు** మండలం : **వేలేరుపాడు** గ్రామం : **యడవల్లి**

| వరుస సంఖ్య | రి.స ర్వే. నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడము లు | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | — | 2-5 | కొవ్వాసి సోమమ్మ భర్త సంకురు | పుంజ | కొవ్వాసి బుల్లి రాజా | కొవ్వాసి నరసయ్య | పొలం | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు | — |
| 2 | గ్రామ కంఠం | — | 4-78 | పొడియం సిరమయ్య తండ్రి ముత్యాలు | పుంజ | కొవ్వాసి నరసయ్య | కుంజ అర్జున్ | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | ఏసి షీట్ షెడ్, మరుగు దొడ్డి | — |
| 3 | గ్రామ కంఠం | — | 4-80 | కుంజ అర్జున్ తండ్రి శిరమయ్య | పుంజ | పొడియం శిరమయ్య | కొవ్వాసి ఎర్రయ్య | కుంజ బుల్లెమ్మ | సిసి రోడ్డు | ఏసి షీట్ షెడ్, పశువుల పాక, వంట షెడ్ , ఇంటి ఫ్లోర్ , మరుగు దొడ్డి | — |
| 4 | గ్రామ కంఠం | — | 4-79 | కుంజ బుల్లెమ్మ భర్త సిరమయ్య (లేట్) | పుంజ | ఖాళీ స్థలం | కొవ్వాసి రాహుల్ | పొలం | కుంజ అర్జున్ | తాటాకు ఇల్లు , పశువుల పాక | నిమ్మ -1, సీతా ఫలం-1 |
| 5 | గ్రామ కంఠం | — | 4-79 | కుంజ లక్ష్మయ్య తండ్రి సింగయ్య | పుంజ | కుంజ సింగయ్య | కొవ్వాసి ముత్యాలు | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | కొబ్బరి -1, వేప-1 |
| 6 | గ్రామ కంఠం | — | 2-15 | కొవ్వాసి ఎర్రయ్య తండ్రి సంకురు | పుంజ | కుంజ అర్జున్ | గడుపుల మంగమ్మ | పొలం | సిసి రోడ్డు | ఏసి షీట్ షెడ్ , మరుగు దొడ్డి , పశువుల పాక | మామిడి-1, జామ-1 |
| 7 | గ్రామ కంఠం | — | 4-82 | గడుపుల మంగమ్మ D/o మల్లప్ప | పుంజ | కొవ్వాసి ఎర్రయ్య | కొవ్వాసి గంగ రాజా | పొలం | సిసి రోడ్డు | పెంకిటిల్లు , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ | చింత -1, మామిడి -1, కుంకుడు -5 |
| 8 | గ్రామ కంఠం | — | 4-83 | కొవ్వాసి గంగరాజు తండ్రి సంకురు | పుంజ | గడుపుల మంగమ్మ | కొవ్వాసి వెంకయ్య | పొలం | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | జామ-1, నిమ్మ-1 |
| 9 | గ్రామ కంఠం | — | 4-84 | కొవ్వాసి రమేష్ తండ్రి వెంకయ్య | పుంజ | కొవ్వాసి గాంగ రాజా | బంధం రాజమ్మ | కొవ్వాసి వెంకయ్య | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ | — |
| 10 | గ్రామ కంఠం | — | 4-85 | కొవ్వాసి వెంకయ్య తండ్రి ముత్యాలు | పుంజ | ఖాళీ స్థలం | కుంజ కన్నయ్య | పొలం | కొవ్వాసి రమేష్ | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | టేకు -1, బొప్పాయి -1, సీతా ఫలం-2 |
| 11 | గ్రామ కంఠం | — | 4-86 | బంధం రాజమ్మ భర్త ముత్యాలు | పుంజ | కొవ్వాసి రమేష్ | గుండి దుర్గ రావు | కుంజ కన్నయ్య | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు | — |
| 12 | గ్రామ కంఠం | — | 4-87 | కుంజ కన్నయ్య తండ్రి బొళ్ల | పుంజ | కొవ్వాసి వెంకయ్య | గుండి దుర్గ రావు | పొలం | బంధం రాజమ్మ | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | జామ-2, మామిడి-1 |
| 13 | గ్రామ కంఠం | — | 4-89 | కొక్కెర రాములమ్మ భర్త రాజులు | పుంజ | గుండి దుర్గ రావు | కొవ్వాసి ముత్తయ్య | పొలం | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | చింత-1 |
| 14 | గ్రామ కంఠం | — | 4-88 | గుండి దుర్గారావు తండ్రి శిరమయ్య | పుంజ | బంధం రాజమ్మ | కొక్కెర రాములమ్మ | పొలం | సిసి రోడ్డు | తాటాకు ఇల్లు | — |
| 16 | గ్రామ కంఠం | — | 4-91 | గడుపుల లక్ష్మయ్య తండ్రి మల్లప్ప | పుంజ | కొవ్వాసి ముత్తయ్య | కుంజ పెంటప్ప | గడుపుల రమణయ్య | సిసి రోడ్డు | పెంకిటిల్లు , మరుగు దొడ్డి , సిమెంట్ గోడలు | సీతా ఫలం-8 , జామ-2, కుంకుడు-1 |
| 17 | గ్రామ కంఠం | — | 5-1 | కొవ్వాసి ఎర్రయ్య తండ్రి ఎర్ర ముత్యాలు | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పెంకిటిల్లు , మరుగు దొడ్డి | చింత-8, జామ-1, వేప-1, మామిడి-1 |
| 18 | గ్రామ కంఠం | — | 4-125 | కొవాసి మల్లయ్య తండ్రి ముత్యాలు | పుంజ | కొవ్వాసి పందయ్య | దారి | కొవ్వాసి జయ | కొవ్వాసి వెంకటేష్ | ఏసి షీట్ హౌస్ | మామిడి-3, చింత-1 |
| 19 | గ్రామ కంఠం | — | 4-126 | కొవ్వాసి వెంకటేష్ తండ్రి మల్లయ్య | పుంజ | ఖాళీ స్థలం | దారి | కొవ్వాసి మల్లయ్య | ఖాళీ స్థలం | ఏసి షీట్ హౌస్ , మరుగు దొడ్డి | అరటి-4, జామ-1 |
| 20 | గ్రామ కంఠం | — | 4-124 | కొవ్వాసి జయమ్మ భర్త సబీర్ | పుంజ | కొవ్వాసి పండయ్య | దారి | సిసి రోడ్డు | కొవ్వాసి మల్లయ్య | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | బొప్పాయి-4, సీతా ఫలం-1, జామ-1 |
| 21 | గ్రామ కంఠం | — | 2-39 | కొవ్వాసి పండయ్య తండ్రి ముత్యాలు | పుంజ | కుంజ నాగేశ్వర రావు | కొవ్వాసి జయ | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | పెంకిటిల్లు మరుగు దొడ్డి | టేకు-4, సీతా ఫలం-1 |
| 22 | గ్రామ కంఠం | — | 2-38 | కుంజ నాగేశ్వర రావు తండ్రి ఎల్లయ్య | పుంజ | కొవ్వాసి రామ కృష్ణ | కొవ్వాసి పండయ్య | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | పెంకిటిల్లు , మరుగు దొడ్డి , సిమెంట్ గోడలు | సపోటా-1, జామ-1, అరటి-20, రామ ఫలం-1 |
| 23 | గ్రామ కంఠం | — | 4-129 | కొవ్వాసి పుల్లయ్య తండ్రి భోగయ్య | పుంజ | ఊకే సింగయ్య | కొవ్వాసి రామ కృష్ణ | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి , పశువుల పాక | సపోటా-1, సీతా ఫలం-2, నిమ్మ-1 |
| 24 | గ్రామ కంఠం | — | 4-13/ | కొవ్వాసి రామకృష్ణ తండ్రి పుల్లయ్య | పుంజ | కొవ్వాసి పుల్లయ్య | కుంజ నాగేశ్వర రావు | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు | — |
| 25 | గ్రామ కంఠం | — | 2-29 | ఊకే గంగమ్మ భర్త మల్లయ్య | పుంజ | వల్ల ఆనంద్ రావు | ఊకే సింగయ్య | సిసి రోడ్డు | కొవ్వాసి చంద్రమ్మ | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి | — |
| 26 | గ్రామ కంఠం | — | 2\29 | ఊకే సింగయ్య తండ్రి మల్లయ్య | పుంజ | ఊకే గంగమ్మ | కొవ్వాసి పుల్లయ్య | సిసి రోడ్డు | కొవ్వాసి చంద్రమ్మ | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు | — |
| 27 | గ్రామ కంఠం | — | 2-30 | కొవ్వాసి చంద్రమ్మ భర్త మల్లయ్య | పుంజ | కొవ్వాసి శ్రీరాములు | కొవ్వాసి పుల్లయ్య | ఊకే గంగమ్మ | కొవ్వాసి వెంకటేష్ | పెంకిటిల్లు మరియు మట్టి గోడలు | కుంకుడు -1, సీతా ఫలం-3 |
| 28 | గ్రామ కంఠం | — | 4-153 | కొవ్వాసి శ్రీరాములు తండ్రి ముత్యాలు | పుంజ | కుంజ బోళీ | కొవ్వాసి చంద్రమ్మ | వల్ల ఆనంద్ రావు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి , పశువుల పాక | సీతా ఫలం-12 |
| 29 | గ్రామ కంఠం | — | 4-153 | కొవ్వాసి లక్ష్మయ్య తండ్రి పెద్ద రాముడు | పుంజ | కొవ్వాసి శిరమయ్య | ఖాళీ స్థలం | కొవ్వాసి రాజులు | కొవ్వాసి కన్నమ్మ | ఏసి షీట్ షెడ్ | నిమ్మ-1, సీతా ఫలం-1 |
| 30 | గ్రామ కంఠం | — | 4-132 | వల్లి ఆనంద్ రావు తండ్రి రాజా | పుంజ | కొవ్వాసి చిన్న ఎర్రయ్య | ఊకే గంగమ్మ | సిసి రోడ్డు | కొవ్వాసి శ్రీ రాములు | ఏసి షీట్ షెడ్ ఏత్ సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ షెడ్ వంట శెల , తాటాకు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , మరుగు దొడ్డి | — |
| 31 | గ్రామ కంఠం | — | 2-22 | కొవ్వాసి ఎర్రయ్య తండ్రి రాజులు | పుంజ | కొవ్వాసి రాజులు | వల్ల ఆనంద్ రావు | సిసి రోడ్డు | కుంజ ముత్యాల రావు | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు | మామిడి-1, జామ -1 |
| 32 | గ్రామ కంఠం | — | 4-150 | కుంజ ముత్యాలరావు తండ్రి బోళీ | పుంజ | కుంజ లక్ష్మయ్య | కొవ్వాసి శ్రీ రాములు | కొవ్వాసి చిన్న ఎర్రయ్య | కుంజ బోళీ | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి | — |
| 33 | గ్రామ కంఠం | — | 4-151 | కుంజ భోగమ్మ భర్త బోళీ (లేట్) | పుంజ | కొవ్వాసి కన్నమ్మ | కొవ్వాసి శ్రీ రాములు | కుంజ ముత్యాల రావు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు | సీతా ఫలం-10 |
| 34 | గ్రామ కంఠం | — | 2-21 | కొవ్వాసి కన్నమ్మ భర్త పెద్ద రాముడు | పుంజ | కొవ్వాసి చంద్రమ్మ | కుంజ బోళీ | కొవ్వాసి లక్ష్మయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మరియు వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి | — |
| 35 | గ్రామ కంఠం | — | 4-134 | కొవ్వాసి బుల్లి రాజా తండ్రి ఎర్రయ్య | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పొలం | సిసి రోడ్డు | ఏసి షీట్ , మరుగు దొడ్డి | చింత-1, ఆరెంజ్-1, మామిడి-1 |
| 36 | గ్రామ కంఠం | — | 4-135 | కొవ్వాసి రాజులు తండ్రి ఎర్రయ్య | పుంజ | తెల్లం వెంకమ్మ | కొవ్వాసి చిన్న ఎర్రయ్య | సిసి రోడ్డు | కొవ్వాసి లక్ష్మయ్య | పెంకిటిల్లు | — |
| 37 | గ్రామ కంఠం | — | 2-15 | తెల్లం వెంకమ్మ భర్త లక్ష్మయ్య | పుంజ | దారి | కొవ్వాసి రాజులు | సిసి రోడ్డు | కొవ్వాసి శిరమయ్య | తాటాకు ఇల్లు మరియు వెదురు గోడలు | — |
| 38 | గ్రామ కంఠం | — | 4-147 | కొవ్వాసి సిరమమ్మ భర్త వెంకటేష్ | పుంజ | దారి | కొవ్వాసి లక్ష్మయ్య | తెల్లం వెంకమ్మ | కొవ్వాసి చంద్రమ్మ | ఏసి షీట్ షెడ్ | — |
| 39 | గ్రామ కంఠం | — | 4-148 | కొవ్వాసి చంద్రమ్మ భర్త లక్ష్మయ్య | పుంజ | మడకం సరోజిని | కొవ్వాసి కన్నమ్మ | కొవ్వాసి శిరమయ్య | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్ | మామిడి-1, సీతా ఫలం-1, తాడి -2 |
| 40 | గ్రామ కంఠం | — | 4-145 | మడకం సరోజిని భర్త సీతా రామయ్య | పుంజ | కుంజ ఉంగయ్య | దారి | తెల్లం రాజులు | దారి | తాటాకు ఇల్లు , మరియు వెదురు మట్టిగోడలు , మరుగు దొడ్డి | తాడి-1, చింత-1, నిమ్మ-1, సీతా ఫలం-1 |
| 41 | గ్రామ కంఠం | — | 2-15 | తెల్లం రాజులు తండ్రి లక్ష్మయ్య | పుంజ | దారి | దారి | సిసి రోడ్డు | మడకం సరోజిని | ఏసి షీట్ షెడ్ , వెదురు గోడలు , మరుగు దొడ్డి , పశువుల పాక | జామ-1, నిమ్మ-1 |
| 42 | గ్రామ కంఠం | — | 4-138 | కొవ్వాసి దేవమ్మ భర్త కొవ్వాసి సీతయ్య (లేట్) | పుంజ | కొవ్వాసి ముత్యాలు | దారి | సిసి రోడ్డు | కొవ్వాసి బుల్లి రాజా | ఏసి షీట్ షెడ్ , మరుగు దొడ్డి | జామ-1, గంగి రేగి -1 |
| 43 | గ్రామ కంఠం | — | 4-144 | కొవ్వాసి అశోక్ తండ్రి బుల్లి రాజా | పుంజ | కొవ్వాసి సీతయ్య | దారి | సిసి రోడ్డు | కొవ్వాసి బుల్లి రాజా | ఏసి షీట్ షెడ్ | — |
| 44 | గ్రామ కంఠం | — | 2-8 | కొవ్వాసి ముత్యాలు తండ్రి ముత్యాలు | పుంజ | కుంజ లక్ష్మయ్య | కొవ్వాసి సీతయ్య | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు మరియు వెదురు గోడలు , మరుగు దొడ్డి | మునగ-1, వేప-1, సీతా ఫలం-1, జామ-1 |
| 45 | గ్రామ కంఠం | — | 2-3 | కుంజ సింగయ్య తండ్రి ఉంగయ్య | పుంజ | కొవ్వాసి నరసయ్య | కుంజ లక్ష్మయ్య | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్ | — |
| 46 | గ్రామ కంఠం | — | 2-2 | కొవ్వాసి నరసయ్య తండ్రి ముత్యాలు | పుంజ | మెయిన్ రోడ్డు | కుంజ సింగయ్య | సిసి రోడ్డు | గుడి | ఏసి షీట్ షెడ్ , వెదురు గోడలు , ఏసి షీట్ పై కప్పు పశువుల పాక | చిమ చింత-1, చింత-1, టేకు-1, మేడి-1 |
| 47 | గ్రామ కంఠం | — | 4-92 | గడుపుల రమణయ్య తండ్రి లక్ష్మయ్య | పుంజ | కొవ్వాసి ముత్యాలు | ఖాళీ స్థలం | పొలం | గడుపుల లక్ష్మయ్య | తాటాకు ఇల్లు | తాడి -1, సీతా ఫలం-4 |
| 48 | గ్రామ కంఠం | — | 2-83 | కుంజ సీతమ్మ భర్త ఉంగయ్య (లేట్) | పుంజ | గుడి (సమక్క - సారక్క) | ఖాళీ స్థలం | కొవ్వాసి నరసయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | చింత-4 |
| 49 | గ్రామ కంఠం | — | 4\153 | కొవ్వాసి బుల్లి రాజా తండ్రి సీతాయ్య | పుంజ | కొవ్వాసి ముత్యాలు | దారి | కొవ్వాసి సీతాయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | — |
| 50 | గ్రామ కంఠం | — | 4-77 | పొడియం నరసయ్య తండ్రి కన్నయ్య | పుంజ | సిసి రోడ్డు | పొడియం సంకురు | అర్జున్ | బుల్లెమ్మ | తాటాకు ఇల్లు | — |
| 51 | గ్రామ కంఠం | — | — | సమక్క సారక్క గుడి | పుంజ | మెయిన్ రోడ్డు | ఖాళీ స్థలం | కొవ్వాసి నరసయ్య | ఖాళీ స్థలం | ఏసి షీట్ షెడ్ | — |
| 52 | గ్రామ కంఠం | — | — | స్కూల్ | పుంజ | దారి | ఎర్రమెట్ట గ్రామం | కొవ్వాసి ఎర్రయ్య పాప | ఖాళీ స్థలం | ఆర్ సి సి | — |

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూమిలోగాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# జగ్గయ్యపేట మున్సిపాల్టీలో రికార్డు సృష్టిస్తున్న అభివృద్ధి పనులు

## -మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర




పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో అభివృద్ధిని వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 18, ప్రభాతవార్త :** మున్సిపల్ పరిపాలనా పగ్గాలు చేతబట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తమ కౌన్సిల్ సాధించిన అభివృద్ధి పనుల గురించి శ్వేతపత్రం వెలువరించిన రీతిలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పూర్తిచేసిన, పూర్తయిన అభివృద్ధి పనుల గురించి, రాబోవు కాలంలో లక్ష్యంగా నిర్దేశించుకుని చేయబోవు పనుల గురించి వివరించారు. ఇంజనీరింగ్ చదివి అమెరికాలో ఐదేండ్లపాటు ఉన్నత ఉద్యోగం చేసివున్న చైర్మన్ రాఘవేంద్ర తన తండ్రి నరసింహారావు కోరికపై యుఎస్‌లోని ఉద్యోగాన్ని వదులుకుని జగ్గయ్యపేటకు వచ్చి వ్యాపారాలపై దృష్టినిలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ స్థానం బిసిలకు రిజర్వుకాగా ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వైఎస్ఆర్‌సిపి నుండి చైర్మన్ అభ్యర్ధిగా రాఘవేంద్రను అనూహ్యంగా రంగంలోకి దింపి విజేతను చేసి మున్సిపల్ పరిపాలనా పగ్గాలు అప్పగించారు. దీంతో రాజకీయ మెలకువలను అవగాహన చేసుకుంటే అభివృద్ధి పనులు పట్టణంలో నిర్వహించుకోవటంపై దృష్టిసారించారు. ఈసందర్భంగా రెండేండ్ల తమ పరిపాలనలో చేసిన పనుల గురించి ఆయన క్షుణ్ణంగా వివరిం చారు. రూ.27.27 కోట్ల నిధులతో అభివృద్ధి జరిగిందని, ఇది చారిత్రాత్మక అంశమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 111 మున్సిపాల్టీలలో జగ్గయ్యపేటను అగ్రభాగాన నిలిపేందుకు శాయశక్తుల కృషిచేస్తున్నట్లు చెప్పారు. వెంకటకృష్ణప్రసాదు,కౌన్సిల్‌సభ్యులు,పట్టణప్రజల సహకారంతోనే అభివృద్ధి కొనసాగుతోందన్నారు.

# ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ ఎవరికో?

## ఇప్పటి వరకూ 8 మందికి దక్కిన అవార్డు



హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వరల్డ్ కప్ టోర్నీలో ఉత్తమ ఆటగాడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు తో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సత్కరిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ 2023 వరల్డ్ కప్ టోర్నీలో హీరో ఎవరనేది ఆసక్తికరంగా తయారయింది. ఈ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఏ ఆటగాడికి దక్కుతుందో అనేదానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే 711 పరుగులు బాదిటాప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పరుగులు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ 550 పరుగులు చేసి నిలకడగా జట్టుకు అదిరే ఆరంభాలు అందిస్తున్నాడు. వీరితో పాటు, పేస్ బౌలర్ షమీ ఇప్పటికే 23 వికెట్ల తీసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా స్పిన్నర్ 22 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అంతేకాకుండా భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా నిలకడగా రాణిస్తూ 18 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తొలిసారిగా 1975లో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. అయితే తొలి నాలుగు ఎడిషన్లకు భిన్నంగా 1992 ప్రపంచ కప్ స్టార్ట్ అయింది. ఈ ఎడిషన్ నుంచే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన ప్లేయర్‌ను క్రికెట్ కౌన్సిల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో సత్కరిస్తోంది. అప్పటి నుండి వరుసగా 8 ఎడిషన్లలో ఈ అవార్డును ఆయా ఆటగాళ్లకు ప్రదానం చేసింది. అయితే ఎనిమిదిలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల ప్లేయర్లు రెండేసి సార్లు ఈ అవార్డులు పొందగా, శ్రీలంక, దక్షిణాఫ్రికా ఆగటాళ్లు ఒక్కోసారి చొప్పన ఈ అవార్డును దక్కించుకున్నారు. 1992లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ ప్రపంచ కప్ హిస్టరీలో తొలి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఆ టోర్నీలో మార్టిన్ 9 మ్యాచ్‌ల్లో 456 పరుగులు చేశాడు. కానీ ఈ ఎడిషన్‌లో కివీస్ సెమీస్‌లోనే నిష్క్రమించింది. అలాగే 1992 మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఈ ఎడిషన్‌లో అతడు 221 పరుగుతో సహా 7 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో శ్రీలంక విజేతగా కూడా నిలిచింది. ఇక 1999లో జరిగిని వర్ల్ కప్ టోర్నీలో దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ లాన్స్ క్లూస్‌నర్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. బ్యాట్‌తో 281 పరుగులు చేఇన క్లూస్‌నర్ 17 వికెట్లు నేలకూల్చి ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. కాగా 2003 సంవత్సరంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ వరల్డ్ కప్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్న తొలి భారత్ జట్టు ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ ఏకంగా ఈ టోర్నీలో 673 పరుగులు బాది రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డును దాదాపు 20 ఏళ్ల తర్వాత ప్రస్తుత 2023 ప్రపంచ కప్ టోర్నీలో విరాట్ కోహ్లీ బద్దలుగొట్టాడు. 2007లో ఆస్ట్రేలియా బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఇతను టోర్నీలో 26 వికెట్లు పడగొట్టి ఈ అవార్డును అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. అప్పటి వరకూ ఈ అవార్డును బ్యాటర్ లేదా ఆల్ రౌండర్‌లు దక్కించుకున్నారు. అలాగే 2011లో భారత్ రెండో సారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకున్న వేళ భారత్ జట్టు ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. 2011లో భారత్ విశ్వ విజేతగా నిలవడంలో యువరాజ్ పాత్ర కీలకమైంది. ఈ టోర్నీలో యువరజ్ 362 పరుగులు, 15 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. 2015లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆ ఎడిషన్‌లో 22 వికెట్లు తీస ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అయితే వరల్డ్ కప్ హిస్టరీలో ఈ అవార్డును అందుకున్న రెండో బౌలర్ స్టార్క్ అయితే రెండు సార్లు కూడా ఈ అవార్డు ఆసీస్ బౌలర్లకే దక్కింది. అలాగే 2019లో జరిగిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్స్‌ను ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు వరించింది. ఈ టోర్నీలో కేన్ 578 పరుగులు చేశాడు.

# వరల్డ్ కప్ హై ఓల్టేజ్ మ్యాచ్ అంపైర్ల ఎంపిక

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి సమ్మిట్ క్లాస్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్ బరో (ఇంగ్లండ్)లను ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్‌కు ఇద్దరు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఇల్లింగ్ వర్త్ ఒకరు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ ఫైనల్‌లో కెటిల్ బరో అంపైర్గా వ్యవహరించారు. ఫైనల్‌కు జోయెల్ విల్సన్ (వెస్టిండీస్), క్రిస్టోఫర్ గఫానీ (న్యూజిలాండ్) థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా ఉంటారు. విల్సన్, గఫానీలు భారత్ వర్సెస్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా సెమీ ఫైనల్స్‌కు థర్డ్ అంపైర్లుగా ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

## లేజర్ లైట్ షో, బాలీవుడ్ సింగర్స్ పెర్ఫార్మెన్స్

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్య భారత్ ఫైనల్‌ను అట్టహాసంగా, ప్రత్యేక ఆక ర్షణగా నిర్వహించాలని నిర్ణయించింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం, ముగింపు వేడుకలను గ్రాండ్‌గా చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం ఈ టైటిల్ మ్యాచ్‌లో జరగనుంది. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వీటికి సంబంధించిన వివరాలను శనివారం అధికా రికంగా ప్రకటించింది. ఎప్పుడెప్పుడుఏయేకార్యక్రమాలు ఉం టాయో అనేది షెడ్యూల్‌ను విడుదల చేసింది. మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫైనల్ మ్యాచ్ జరగ నున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. వరల్డ్‌కప్‌తుది మ్యాచ్ ప్రారంభమయ్యే 2 గంటలకు ముందు మధ్యాహ్నం 1.35 గంటల నుండి 1.50 గంటల మధ్య వాయుసే విన్యా సాలు జరగనున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏవియేషన్ బృందం ఆధ్వర్యంలో ఈ వాయుసేన విన్యాసాలు నిర్వహిస్తుంది. అలాగే తొలుత డ్రింక్స్ బ్రేక్ ఏర్పాటు చేసింది. గుజరాత్‌కు చెందిన ప్లేబ్యాక్ సింగర్ ఆదిత్య గాధ్వీ పెర్ఫార్మెన్స్ ఉండనుంది. పలు గుజరాతీ సినిమాల్లో పనిచేసిన విశేష అనుభం ఆదిత్య గాధ్వీకి ఉంది. పలు భాషల్లో సైతం అవలీలగా పాటు పాడిన నైపుణ్యం ఉంది. అలాగే ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తొలి ఇన్నింగ్స్ తర్వాత బ్రేక్ సమయంలో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాపులర్ సింగర్స్ ప్రతీమ్ చక్రబొర్తి, జొనితా గాంధీ, నకాశ్ అజీజ్, అమిత్ మిశ్రా, అక్సా సింగ్, తుషార్ జోషి ప్రదర్శన ఏర్పాటు ఉంటుంది. ఇక సెకండ్ డ్రింక్స్ బ్రేక్ టైమ్‌కు సంబంధించి రెండో ఇన్నింగ్స్ విరామ సమయంలో లేజర్ లైట్ షో ఉండనుందని భారత్ క్రికెట్ బోర్డు పేర్కొంది. మరోపక్క ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ ఇప్పటికే భారీసంఖ్యలో అహ్మదాబాద్ చేరుకుంటున్నారు. ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, విఐపీలు వస్తుండటంతో అందుకు తగినట్లుగా రవాణా సౌకర్యాలకు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

# బిగ్ స్క్రీన్లపై టైటిల్ పోరు

## వరల్డ్ కప్‌తో ఓటర్లకు గాలం

హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతలు ఓట ర్లను ఆకర్షించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌తో ఓటర్లకు గాలం వేసేందుకు వివిధ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా యువను ఊపేస్తున్న వరల్డ్ కప్ ఫీవర్‌నుసొమ్ము చేసకునేందుకు అన్నిపార్టీల నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇండియా ఫైనల్స్‌కు చేరడం, దీనికి ప్రత్యర్థి గట్టి పోటీ ఇచ్చే ఆస్ట్రేలియా కావడంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

2003లో భారత్‌ను ఓడంచిన ఆస్ట్రేలియాతో లెక్క సరిచేయడానికి బారత్‌కు 20 ఏళ్ల తర్వా త వచ్చిన అవకాశం కావడంతో ఈమ్యాచ్ ఉత్కంఠ కలిగిస్తోం ది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, తమ తమ నియోజకవర్గాల పరిధిలో క్రికెట్ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించే పనిలో పార్టీల నేతలు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమయ్యే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే పనిలో పడ్డారు. ఇలా బిగ్ స్క్రీన్లను ఏర్పాటు చేసి మ్యాచ్‌ను లైవ్ ఇవ్వడం ద్వారా ముఖ్యంగా యువ ఓటర్లకు గాలం వేయవచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోపక్క మ్యాచ్ మధ్యలో ఓవర్ పూర్తయినప్పుడు సెకన్ల వ్యవధిలో పలు ప్రకటనలు వస్తుంటాయి. ఆ సమయంలో తమ పార్టీ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించే ప్రకటనలను ప్రసారం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేవ్‌లో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. దాదాపు 2 లక్షల మందికి పైగా ఈ మ్యాచ్ చూసేలా పెద్ద పెద్ద స్క్రీన్లను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చును అసోసియేషన్ భరిస్తోంది. దేశంలోనే తొలిసారిగా వరల్డ్ కప్-2003 సెమీ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించే విధంగా విజయవాడ, విశాఖపట్నం, కడపలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో క్రికెట్ ప్రియులు వీక్షించే విధంగా అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

# సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సోహైల్ తన్వీర్

## పాక్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక నియామకాలు

హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త:ప్రపంచ కప్-2023 లో పేలవంగా ప్రదర్శించి ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్ క్రికెట్‌కు సంబంధించి కింది నుండి పై స్థాయి వరకూ ప్రక్షాళన చేస్తోంది. వరల్డ్ కప్‌లో ఆడిన తీరుకు బాధ్యత వహిస్తూ జట్టు కెప్టెన్‌తో సహా, సెలక్షన్ బోర్డ్‌లో పలు కీలక వ్యక్తులు తమ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. మరోపక్క పాకిస్థాన్ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నుండి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాపర్యటనకు ముందే పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు పలునియమాకాలు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం టీ-20, టెస్ట్‌లకు కొత్త కెప్టెన్‌లను ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా మేనేజ్‌మెంట్‌లోని కీలక పదవుల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్ జూనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ క్రికెటర్ సోహైల్ తన్వీర్‌ను నియమించింది. ఈ సెలక్షన్ కమిటీ పాకిస్థాన్ అండర్ 19 జట్టు సభ్యులను ఎంపిక చేస్తుంది. కింది స్థాయి నుండే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేయనుంది. అలాగే చీఫ్ సెలెక్టర్‌కు సంబ్ణంధించి పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజామామ్ ఉల్ హక్ వరల్డ్ కప్ సెమీస్‌లో ఓటమి తర్వాత తాజాగా చీఫ్ సెల్కర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ బౌలర్ వహబ్ రియాజ్‌కు చీఫ్ సెలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. కాగా 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రియాజ్ 27 టెస్టులు, 91 వన్డేలు, 36 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 237 వికెట్లు తీశాడు. అలాగే డైరక్టర్ అండ్ హెడ్ కోచ్‌కు సంబంధించి పాకిస్థాన్ పురుషుల జట్టు డైరక్టర్, జట్టు హెచ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ మహ్మద్ హఫీజ్‌ను నియమించింది. హఫీజ్ ఇది వరకూ బీసీబీ టెక్నికల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. ఇక పాకిస్థాన్ తరపున హఫీజ్ 55 టెస్టులు, 218 వన్డేలు, 119 టీ-20 మ్యాచ్‌లకు ప్రాతనిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్లలలో కలిపి 12,780 పరుగులు చేసి 253 వికెట్లు పడగొట్టాడు. వీటితో పాటు టీ-20 కెప్టెన్‌గా పేస్ బౌలర్ షహీన్ షా ఆఫ్రిదీని, టెస్ట్ కెప్టెన్‌గా బ్యాటర్ షాన్ మసూద్‌ను నియమించింది.

# హిందూజా చేతికి రిలయన్స్ కేపిటల్

న్యూఢిల్లీ, నవంబరు 18: ఒకప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన విషయం విదితమే. అయితే వాక్యపారాలు కుప్ప కూలడం తో ఆయన కంపెనీలు దివాలా తీశాయి. బిలియనీర్ కూడా పేదవాడిగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంకు ఆమోదించింది. రిజర్వ్ బ్యాంకరు తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు మార్గం సుగమ మైంది. మరోవైపు రిలయన్స్ కేపిటల్ స్టాక్ బిఎస్ఇ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన విషయం విదితమే. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ స్టాక్ మార్కెట్‌కు అడ్మినిస్ట్రేటర్ నవంబరు 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసే అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్ కావడంతో పరిపాలనా సమస్యల దృష్ట్యా రిలయన్స్ కేపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నవంబరు 29, 2021న రద్దుచేసిన విషయం విదితమే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ (సిఐఆర్‌పి)కి సంబంధించి రిజర్వ్ బ్యాంకు నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది. ఫిబ్రవరి 2022లో రిలయన్స్ కేపిటల్ విక్రయానికి ఆర్‌బిఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది.


# సిఇఓను తొలగించిన ఓపెన్‌ఏఐ




ముంబై, నవంబరు 18: ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాట్‌జిపిటి పెను సంచనలంగా మారిన విషయం విదితమే. ఇది ప్రపంచ దిగ్గజాలైన గూగుల్-మైక్రోసాఫ్ట్ మధ్య పెద్ద పోటీకి తెరదీసింది. తాజాగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలు వ్యాపార రంగంలోనే పెద్ద షాకింగ్ వార్తగా నిలిచింది. వాస్తవానికి ఓపెన్ ఎఐ సంస్థ చాట్‌జిపిటిని నిర్మించింది. ఈ కంపెనీకి సామ్ ఆల్ట్ మన్ సిఇఒగా ఉండేవారు. అయితే అతని పనితీరుతో తృప్తిచెందని కంపెనీ బోర్డు శామ్‌ను బోర్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిరా మురాటీ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రకటనతో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్మెన్ కంపెనీని వీడుతున్నట్లు కొన్ని గంటల్లో ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫుల్‌టైమ్ సిఇఒ కోసం కంపెనీ అధికారిక శోధనను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. యాప్‌ను విడుదల చేయాలనే ఆల్ట్‌మాన్ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం అతను ఊహించని విధంగా ఫలించింది. నిష్క్రమణపై స్పందిస్తూ, ఓపెన్ ఏఐలో తాను గడపిన సమయాన్ని ప్రేమిస్తున్నట్లు మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టపడ్డారని పేర్కొన్నారు. అయితే రానున్న కాలంలో ఆయన ప్రత్యర్థి కంపెనీల్లో చేరతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే క్రమంలో నిష్క్రమించిన సహవ్యవస్థాపకుడు గ్రిగ్ కంపెనీ ప్రారంభం గురించి గుర్తుచేసుకున్నారు. 8ఏళ్ల కిందట తన అపార్ట్‌మెంట్‌లో కంపెనీని ప్రారంభించినప్పటి నుంచి కలిసి నిర్మించడంపై తాను చాలా గర్వపడుతున్నానని చెప్పారు. బృందంగా కష్టమైన మరియు గొప్ప సమయాలను ఎదుర్కొన్నామని గుర్తుచేసుకున్నారు.

# నయా వ్యాపారంలోకి ముఖేష్ అంబానీ

ముంబై, నవంబరు 18: రిలయన్స్ జియో ఒక క్లౌడ్ ఆధారిత ల్యాప్‌టాప్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. దీనిని 'డంబ్ టెర్మినల్' అని పిలుస్తారు. దీని ధర సుమారు రూ.15వేలు ఉండనుంది. సాదారణంగా ఒక పర్సనల్ కంప్యూటర్ కొనడానికి ప్రస్తుతం రూ.50వేలు ఖర్చవుతుంది. అందుకే హార్డ్‌వేర్ అమ్మ కాలతో పాటుగా దేశంలో వినియోగదారులకు నెలవారీ క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్లను సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన అందించాలని జియో యోచిస్తోంది. క్లౌడ్ ల్యాప్‌టాప్ మెమరీని, ప్రాసెసింగ్‌ను జియో క్లౌడ్‌కి మారుస్తుంది. దీని కారనంగా వినియోగదారులు వేగవంతమైన సేవలను పొందేందుకు వీలు కల్పించబడుతుంది. కొత్త కంప్యూటర్ లేదా ల్యాప్ టాప్ కొనుగోలు చేయకూడదనుకునే వారు కంప్యూటింగ్ ఫీచర్‌లను యాక్సెస్ చేయడానికి క్లౌడ్ పిసి సాఫ్ట్‌వేర్‌ను ఏదైనా డెస్క్‌టాప్ లేదా స్మార్ట్‌టివిలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. కేవలం జియో ఓఎస్ మాత్రమే కాకుండా విండోస్ కూడా సపోర్ట్ చేస్తుందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఈ క్లౌడ్ ల్యాప్‌టాప్‌ను దేశీయ మార్కెట్లలో తీసుకొచ్చేందుకు జియో ఇప్పటికే ప్రముఖ పిసి తయారీ సంస్థలైన హెచ్‌పి, ఏసర్, లెనోవోలతో కలిసి పనిచేస్తోందని తెలిసింది. అలాగే హెచ్‌పి క్రోమోడబుక్స్‌తో ఇప్పటికే ట్రయల్స్ నిర్వహించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న హైబ్రిడ్ వర్క్ ట్రెండ్, రిమోట్ వర్క్ కోసం డేటా సురక్షితంగా నిర్వహించుకునేందుకు జియో తీసుకొస్తున్న కొత్త సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుందని కంపెనీ చెబుతోంది. డిజిటల్ సేవల రంగంలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి జియో విస్తృత లక్ష్యంతో భాగంగా తాజా వ్యూహాన్ని తీసుకొస్తోందని నిపుణులు చెబుతున్నారు.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14